ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 146 పేజీలు: 10+4 వెల: 6.50


మాజీ ఎంపిటిసి మహేష్ దారుణ హత్య 3లో

రాష్ట్రంలోని గనులపై కేంద్రం వేలం వేటు: సిఎం 7లో



# కొలువు దీరిన కొత్తసభ

## ప్రమాణం చేసిన ప్రధాని, మంత్రులు

### ప్రొటెం స్పీకర్ నియామకంపై విపక్ష కూటమి నిరసన

### 26న స్పీకర్ ఎన్నిక, 27న ఉభయసభల నుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఎన్డీయే ప్రభుత్వ పాలన ప్రారంభం అయింది. 18వ లోక్‌సభ తొలిరోజు సమావేశాల్లో ఎంపిలు, కేబినెట్ మంత్రులు ప్రమాణస్వీకారాలుచేసారు. సమావేశాల ప్రారంభానికి ముందు రాష్ట్రపతి భవన్‌లో ప్రొటెమ్‌స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు షురూ అయ్యాయి. కేబినెట్ మంత్రులప్రమాణ స్వీకారాలు మెహతాబ్ ఆధ్వర్యంలో జరిగాయి. ప్రమాణస్వీకారం అనంతరం ప్రధానిమోడీ, లోక్‌సభలో ఇతర నాయకులు మెహతాబ్‌ను అభినందిస్తూ ప్రసంగాలుచేసారు. తర్వాత ప్రధాని నరేంద్రమోడీ ముందుగా ప్రమాణస్వీకారం చేసారు. ఆతర్వాత కేంద్ర మంత్రులు మొత్తంగా తొలిరోజు ప్రమాణాలుచేసారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్, జ్యోతిరాదిత్య సింధియా, కింజరాపు ఎర్రన్నాయుడు, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, విద్యుత్‌మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్, రోడ్లు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజులతోతో ప్రొటెమ్ స్పీకర్‌ప్రమాణ స్వీకారాలుచేయించారు. ఇక వచ్చే రెండురోజులపాటు జరిగే సమావేశంలో ఇతర సభ్యుల ప్రమాణ స్వీకారాలకు సీనియర్ సభ్యులు రాధామోహన్‌సింగ్; ఫగ్గన్‌సింగ్ కులస్తేలు సహకరిస్తారని లోక్‌సభ సెక్రటేరియట్‌ప్రకటించింది. కాగా తొలిరోజు 280 మంది సభ్యులవరకూ ప్రమాణం చేయాల్సి ఉంది. అయితే అందరూ హాజరుకాలేదు. 26వ తేదీ స్పీకర్ ఎన్నికకు నామినేషన్లు వేస్తారు. 27న రాజ్యసభ కూడా ప్రారంభం అవుతుంది. 26నే పూర్తికాలపు స్పీకర్ ఎన్నిక తర్వాత సభా కార్యక్రమాలుయధావిధిగా సాగుతాయి లేదా తదుపరి తేదీకి వాయిదాపడతాయి. కాగా 27వ తేదీనే ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. కాగా సోమవారంనుంచి >>2

### ప్రొటెం స్పీకర్‌గా మెహతాబ్ ప్రమాణం 2లో

లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేస్తున్న ప్రధాని మోడీ

## పార్లమెంటులో తెలుగు పరిమళం

### పంచెకట్టులో వచ్చిన ఎంపిలు కిషన్‌రెడ్డి, అప్పల నాయుడు

### తెలుగులో ప్రమాణం చేసిన బండి సంజయ్, పురందేశ్వరి, అప్పలనాయుడు, బాలశౌరి, శివనాథ్, శ్రీకృష్ణ దేవరాయలు



సోమవారం పార్లమెంటుకు పంచెకట్టుతో వచ్చిన కిషన్‌రెడ్డి, అప్పలనాయుడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్24:** 18వ లోక్‌సభ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. అనంతరం ఇటీవల కొత్తగా ఎన్నికైన ఎంపీల జాబితాను లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్‌కు అందించారు. ముందుగా ప్రధాని మోడీ చేతి ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం >>2



సోమవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో భేటీ అయిన సిఎం రేవంత్

# రక్షణ శాఖ భూములు ఇవ్వండి

### 2,450 ఎకరాలు బదలాయించాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరిన సిఎం రేవంత్

### తెలంగాణకు 2.70లక్షల ఇళ్లను మంజూరు చేయండి

### గృహనిర్మాణ మంత్రి ఖట్టర్‌కు సిఎం వినతి

### ఢిల్లీలో సిఎం బిజీబిజీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్24:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. తెలంగాణ ఎంపీలను వెంట తీసుకుని సోమవారం సాయంత్రం పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. మొదట కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాధ్‌సింగ్ తర్వాత కేంద్ర గృహ నిర్మాణ,పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిశారు. హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ,ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2,500 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాధ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రావిరాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం(ఆర్‌సిఐ) ఉపయోగించుకుంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి.. రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. >>2

# భారీగా ఐఎఎస్‌లు బదలీలు

### మరోసారి 44 మందికి స్థానచలనం

### ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్24:** రాష్ట్రంలో పాలనా పరమైన ప్రక్షాళన కొనసాగుతోంది. ఇందులో భాగంగా మరోసారి భారీగా 44 మందిఐఎస్‌లను బదిలీ చేస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. వీరిలో కీలకమైన శాఖల్లో ఏళ్లతరబడి పనిచేస్తున్న పలువురుకి స్థానచలనం కలిగించింది. ఆర్థిక శాఖ ముఖ్య కార్యాదర్శిగా సందీప్‌కుమార్ సుల్తానియాకు ఇప్పటికే ఉన్న పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల బాధ్యతలతో పాటు అదనంగా ప్రణాళికా శాఖను కట్టబెట్టింది. >>7

# ఆగని 'జూడాల' సమ్మె

### మంత్రి దామోదరతో అర్థాంతరంగా ముగిసిన చర్చలు

### డిమాండ్లపై తగ్గబోమన్న డాక్టర్లు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త :** తమ డిమాండ్లను పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగించేందుకు జూనియర్ డాక్టర్లు నిర్ణయించారు. గ్రీన్ చానెల్ ఏర్పాటు చేసి ప్రతీ నెలా స్టైఫండ్ చెల్లింపు, సూపర్ స్పెషాలిటీ రెసిడెంట్‌లకు రూ.1.25 లక్షల గౌరవ వేతనం, మెడికల్ కాలేజీల్లో పెంచిన 15 శాతం సీట్లలో ఏపీ విద్యార్థులకు అవకాశం ఇవ్వకూడదనీ, డాక్టర్లపై దాడులు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లతో జూడాలు సోమవారం నుంచి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ జూడాల ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించారు. అయితే, జూడాలు ప్రతిపాదించిన డిమాండ్లలో డాక్టర్ల భద్రతకు అవసరమైన చర్యలు చేపడతామనీ, స్టైఫండ్‌కు గ్రీన్ చానెల్ ఏర్పాటుపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి దామోదర జూడాల ప్రతినిధులకు స్పష్టం చేశారు. అలాగే, కాకతీయ వర్సిటీలో హాస్టల్ ఏర్పాట్లపై ఇప్పటికే ఫైనాన్స్ శాఖకు పంపామన్నారు., ఇవి కాకుండా మిగిలిన ప్రతిపాదనలపై మరోసారి చర్చిద్దామని మంత్రి పేర్కొనడంతో చర్చలు అసంపూర్ణంగా ముగిశాయి. దీంతో తాము మంత్రి దామోదరతో చర్చించిన అంశాలపై డీఎంఈ డా.వాణితో జూడాల ప్రతినిధులు చర్చించారు. ఆమె సైతం జూడాల డిమాండ్లను ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తామని చెప్పడంతో సమ్మె కొనసాగించడానికి జూడాలు నిర్ణయించారు. కాగా, తాము మంత్రి ముందుంచిన ప్రతిపాదనల్లో కొన్నింటికి మాత్రమే ఆయన సానుకూలంగా స్పందించారనీ, వైద్యుల భద్రత గురించి ఇప్పటి వరకు ఎలాంటి చర్చ జరగలేదనీ, దానిపై ఆలోచిస్తామన్నారని జూడాల ప్రతినిధులు తెలిపారు. అలాగే, కొత్త మెడికల్ కాలేజీలకు బస్‌ల ఏర్పాట్లపై డీఎంఈ నిర్ణయం తీసుకోవాలని చెప్పారని పేర్కొన్నారు. ఉస్మానియా దవాఖానాకు కొత్త >>2



శ్రీశైలంలో అధికారుల ప్రెజెంటేషన్‌ను వీక్షిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి జూపల్లి

# శ్రీశైలం జలవిద్యుత్ సంపద కీలకం

### 3 నెలల వరదతో రూ.60 కోట్ల విద్యుత్ ఉత్పత్తి

### 4వ యూనిట్ పునరుద్ధరించాలి

### నిధులు ఎన్నైనా ఇస్తాం: డిప్యూటీ సీఎం భట్టి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 24 ప్రభాతవార్త:** దేశంలోనే అత్యంత గొప్పదైన శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు సంపదను కాపాడుకోవడం ప్రజా ప్రభుత్వం బాధ్యత అని, రానున్న 3 నెలల్లో వచ్చే వరదతో 60 కోట్ల విద్యుత్ ఉత్పత్తిని తయారు చేస్తామని, అందుకు వెంటనే పునరద్ధరణ చర్యలు చేపట్టాలని అధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. రాష్ట్రానికి అత్యంత విలువైన సంపద శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం సమకూరుతుందని, కేవలం రూ. 2కోట్లతో 4వ పవర్ యూనిట్ పునరద్ధరణ చేపడితే సుమారు రూ.60కోట్ల ఆదాయం నష్టపోకుండా వస్తుందని, 4వ యూనిట్ పునరద్ధరణకు నిధుల కోరత లేదని, ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా అధికారులు టెండర్ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేసి ఆ యూనిట్‌ను రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సోమవారంఅచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్‌లోని శ్రీశైలం ఎడమ జల విద్యుత్ ప్రాజెక్టును రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, తూడి మేఘారెడ్డిలతో కలిసి శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ సౌరంగంలోని విద్యుత్ ప్రాజెక్టును డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సందర్శించి 4వ విద్యుత్ యూనిట్‌ను సందర్శించారు. ప్రాజెక్టు అంత పర్యవేక్షిస్తూ అధికారులను ప్రాజెక్టులో నెలకొన్న సమస్యలను, లాభాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో 4వ యూనిట్ పునరద్ధరణ రక్షణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీశైలంజెన్‌కో అధికారులుప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన పవర్ ప్రజెంటేషన్‌ను తిలకించారు. రాష్ట్రానికి అత్యంత విలువైన సంపద శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయ వనరు, రూ.60కోట్ల ఆదాయం నష్టపోకుండా కేవలం రూ.2కోట్లతో 4వ పవర్ యూనిట్ పునరద్ధరణకు ఏ మాత్రంనిర్లక్ష్యం చేయకుండా అధికారులు టెండర్ కార్యక్రమాన్ని పూర్తి చేసి ఆ యూనిట్‌తో రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సాంకేతికతను ఉపయోగించి యూనిట్ పునరద్దరణ చేయడంలో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్ట్ సంస్థలను బ్లాక్ జాబితాలో చేర్చి రద్దు చేయడం మంచిదని డిప్యూటీ సిఎం అధికారులను ఆదేశించారు. శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ పవర్ హౌస్‌లో 2020సెప్టెంబర్‌లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాద ఘటన తీవ్ర బాధకరమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆ సమయంలో యూనిట్‌ను కాపాడేందుకు శ్రమించిన జెన్‌కో సిబ్బంది ప్రయత్నంలో కొంత మంది ప్రాణాలు కోల్పోయారని, ఆ కుటుంబాలకు ప్రగాడ సాను భూతిని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నప్రభుత్వ అండదండలు మెండుగా ఉంటాయని ఆయన తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టుల్లో పనిచేసే క్రింది స్థాయి సిబ్బంది నుంచి ఐఎఎస్ వరకు చేసిన కృషి ఎనలేనిదని ఆయన కొనియడారు. ఏ ఒక్క కార్మికుడికి ప్రాణహాని ముప్పు లేకుండా అత్యంత పకడ్భంది వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వ్యవస్థలోని ఆస్తులను సృష్టించడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గతంలో చోటు చేసుకున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఏదేని ప్రమాదాలు చోటు చేసుకుంటే తక్షణం జాగ్రత్త పడే చర్యలు ఏమైన తీసుకున్నారా అని అధికారులను అడిగారు. ఈ సందర్భంగా అధికారులు సమాధానమిస్తూ గత పరిణామాలను దృష్టిలో ఉంచుకొని భద్రత చర్యలు తీసుకున్నామని సమాధానమిచ్చారు.



### నాపై ఉన్న రైల్‌రోకో కేసు

# కొట్టేయండి

### హైకోర్టులో కెసిఆర్ పిటిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్24:** తెలంగాణ హైకోర్టును బిఆర్‌ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సోమవారం ఆశ్రయించారు. రైలు రోకో సందర్భంగా తనపై నమోదైన కేసు విషయంలో హైకోర్టులో కెసిఆర్ పిటీషన్ వేశారు. ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై ఉన్న కేసును కొట్టేయాలంటూ పిటీషన్‌లో కోరారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో రైల్‌రోకోకు కెసిఆర్ పిలుపునిచ్చారని పోలీసులు నివేదిక అందజేశారు. 2011 అక్టోబర్ 15,16,17 తేదీల్లో కెసిఆర్ రైల్‌రోకోకు పిలుపునిచ్చారని పోలీసులు తెలిపారు. రైలు రోకోవల్ల రైలు రాకపోకలు,రైల్వే ఉద్యోగులకు ఆటంకం కలిగించారని పోలీసులు తెలిపారు. ఎవరో ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేసులు నమోదు చేశారని పిటీషన్‌లో తెలిపారు.రైల్‌రోకో ఘటన తర్వాత మూడేళ్లకు తెలంగాణ >>2

### కాంగ్రెస్‌లో 'సంజయ'

# ముసలం!

### రాజీనామా యోచనలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

### ఇంటికి వెళ్లి ఆయనను బుజ్జగించిన మంత్రి శ్రీధర్‌బాబు



సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని బుజ్జగిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జగిత్యాల బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం జగిత్యాల కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తిని రగిల్చింది.ఎమ్మెల్యే చేరిక విషయం కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డికి సిఎం లేదా కాంగ్రెస్‌పార్టీలో ఉన్న ప్రభుత్వ పెద్దలు ఎవరు చెప్పకపోవడంతో జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల జిల్లాలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి.జగిత్యాల బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సంజయ్ పార్టీలో చేరడంపై కాంగ్రెస్ నేతలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.సంజయ్‌పార్టీలో చేరికపై తమకు పూర్తి సమాచారం ఇవ్వకపోవడం,సలహా తీసుకోకపోవడం వల్ల కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి చెందారు.ఈ విషయం తెలుసుకున్న పార్టీ శ్రేణులు జీవన్‌రెడ్డి ఇంటికి చేరుకొని కాంగ్రెస్ అదిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంజయ్ కాంగ్రెస్‌పార్టీలో చేరడం కాంగ్రెస్ నాయకత్వానికి అశాంతిని కలిగించింది తప్పా జగిత్యాల కాంగ్రెస్‌కుబలం చేకూరదని జగిత్యాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అంటున్నారు.సంజయ్ చేరిక గురించి పార్టీ శ్రేణులకు తెలియకపోవడం,మరింత రగడకు దారితీసింది.ఈ అంశం కాంగ్రెస్ నేతల మధ్య విభేధాలకు కారణమైంది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తూ,సీరియస్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.జీవన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసిన దరిమిలా అధిష్టానం నష్ట నివారణ చర్యలు తీసుకునేందుకు జీవన్‌రెడ్డిని బుజ్జగించేందుకు ప్రయత్నాలు చేపట్టింది.జీవన్‌రెడ్డి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలనే యోచనలో ఉన్నారు.ఈ విషయంపై కాంగ్రెస్‌పార్టీకి చెందిన >>2

### సెకండియర్‌లో 43.77%..

# ఫస్ట్ ఇయర్‌లో 63.86%

### ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్రంలో మేనెలలో జరిగిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ-2024 పరీక్షలఫలితాలను సోమవారం విడుదల చేశారు. సోమవారం మధ్యాహ్నం ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలను నేరుగా వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను మే24 నుంచి జూన్ వరకు నిర్వహించగా..ప్రాక్టికల్ పరీక్షలను జూన్ 4 నుంచి 8 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫలితాలను విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా, ఇంటర్ బోర్డు సీవోఈ జయప్రదబాయి, ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రటరీ పరీక్షలు వై శ్రీనివాస్ తదితరులు ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ సెకండియర్ పరీక్షలకు 1,38,477 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరు కాగా వారిలో 60,615(43.77శాతం) మంది పాసయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 15,136 మంది పరీక్షకు హాజరైతేఅందులో 7737(51.12శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 54,007 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 25,673(47.54శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు 84,470 మంది పరీక్షకు హాజరు కాగా అందులో 34,942(41.37శాతం) మంది పాసయ్యారు. 78 మందిపై మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా.. ఇద్దరి ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు. విద్యార్థులకు సంబంధించిన షార్ట్ మెమోలను ఇంటర్‌బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు అధికారులు పేర్కొన్నారు.కలర్ ప్రింట్‌అవుట్‌లను వెబ్‌సైట్ ద్వారా >>2



సోమవారం న్యూఢిల్లీలో మెహతాబ్ చేత ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ప్రొటెం స్పీకర్‌గా మెహతాబ్ ప్రమాణం

**న్యూఢిల్లీ, జూన్ 24:** లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్ ప్రమాణ స్వీకారం చేశారు. 18వ లోక్‌సభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. నూతన లోక్‌సభకు ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్ ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ తదితరులు హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రొటెం స్పీకర్ చేయించనున్నారు. ఈ రోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేయనున్నారు. మిగిలిన వారితో రేపు ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

# ఉపాధి లేక ఉసురు తీసుకుంటున్నా ఆదుకోరా?

## నేతన్నల పరిస్థితులపై సిఎం రేవంత్‌రెడ్డికి కెటిఆర్ లేఖ

**ప్రభువార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్24:** నేతన్నలవి ఆత్మహత్యలు కాదని, అవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు.నేతన్నల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారంనాడు బహిరంగ లేఖ రాశారు. ఉపాధి లేక ఉసురు తీసుకుంటున్నా ఆదుకోరా అని ప్రశ్నించారు. ఇప్పటి దాకా పది మంది నేతన్నలు ఆత్మబలిదానం చేసుకున్నారని లేఖలో పేర్కొన్నారు. గత పదేళ్ల చేతినిండా పనులతో కళకళలాడిన చేనేత రంగం, ఇందిరమ్మ రాజ్యం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షోభంలో కూరుకుపోయిందని ఆక్షేపించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో వస్త్ర పరిశ్రమ ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో మునిగిపోయిందో మళ్లీ ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆర్నెళ్లలోనే అలాంటి విషాదకర పరిస్థితిని ఎదుర్కొంటోందని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం గత ప్రభుత్వం చేపట్టిన నేతన్నల సంక్షేమ కార్యక్రమాలను ఆపివేయాలన్న ప్రభుత్వం కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. నేతన్నలకు ఉపాధి కల్పోవడంతో పాటు,పవర్ లూమ్ పూర్తిగా బంద్ అయ్యాయని తెలిపారు. చేనేత కార్మికులు,పవర్ లూమ్ ఆసాములతో పాటు కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. కేవలం కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామన్న దుర్నీతి పాలనతోనే ఈ పరిస్థితి వచ్చిందని, గత ప్రభుత్వం ప్రారంభించిన మంచి పనులపై అక్కసుతో,వాటిని ఆపివేశారన్నారు.

# గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి సమావేశం

**హైదరాబాద్,జూన్ 24,ప్రభువార్త:** ఆరువరసల రహదారితో విజయవాడ హైదరాబాద్ రోడ్డుపై ప్రమాదాలకు అడ్డకట్టవేయడానిక సాధ్యమవుతుందని దానిని వెంటనే విస్తరించాలని ఈ రహదారిపై రోజుకు 60వేల వాహనాలు ప్రయాణిస్తాయని తెలంగాణ రాష్ట్ర రోడ్లుభవనాలశాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో ఆయన సమావేశమైనారు. జీఎంఆర్ సంస్థ టోల్ రోడ్డు పనులు తీసుకొని 2024నాటికి పూరినత చేయాల్సిన ఉన్నప్పటికి వారు ఇప్పటికి వివిధ కారణాలు చూపుతూ పనులు పూర్తిచేయలేదని అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని కొంత మంది శాశ్వత వికలాంగులుగా మారినారని మంత్రి ఆవేదన చెందారు.



ఎంపీలుగా ప్రమాణం చేస్తున్న కేంద్ర మంత్రులు గడ్కరీ, శివరాజ్‌సింగ్, పియూష్ గోయెల్

# కొలువు దీరిన కొత్తసభ

>> ప్రారంభం అయిన సమావేశాలు వచ్చే జులై 3వరకూ కొనసాగుతాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలు వంటివి కొనసాగుతాయి. కాగా లోక్‌సభలో గంటకు 28 మంది ఎంపీలుప్రమాణం చేసేలా షెడ్యూలు ఖరారుచేసారు. తొలిరోజు 280 మంది తర్వాత రోజు మిగిలిన అందరిచేత ప్రమాణంచేయిస్తారు. ఉదయం 11గంటి సాయంత్రం ఆరువరకూ ప్రమాణస్వీకారాలు జరుగుతాయి. స్పీకర్ ఎన్నిక, రాష్ట్రపతిప్రసంగం తర్వాత సభ వర్షాకాల సమావేశాలనిమ్మిం జులై 22వ తేదీ సమావేశం అవుతుంది. అప్పుడే కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

**ప్యానెల్ ఛైర్‌పర్సన్లుగా హాజరుకాని విపక్ష సభ్యులు**

కాగా విపక్ష పార్టీలకు సంబంధించి కాంగ్రెస్ సీనియర్‌సభ్యుడు కొడికున్నిల్ సురేష్‌ను కాదని మెహతాబ్‌ను ప్రొటెమ్‌స్పీకర్‌గా ప్రకటించడంపై ప్యానెల్ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. అందువల్లనే విపక్షనేతలు సురేష్, టిఆర్‌బాలు, సుదీప్ బంధోపాధ్యాయ్‌లు నేటిప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్యానెల్ ఛైర్‌పర్సన్‌గా పాల్గొనలేదు. అంతేకాకుండా పార్లమెంటు ఆవరణలో ఇండియా కూటమి సభ్యులు పెద్ద ఎత్తునిరసనకు దిగారు. ఎనిమిదిసార్లు ఎన్నికైన సురేష్‌ను కాదని బిజెపి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని, ఎన్డీయే అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తామని, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నదని కూటమి సభ్యులు తీవ్రనిరసన వ్యక్తంచేసారు. విపక్ష ఇండియా కూటమి ఎంపిలు పార్లమెంటు సమావేశాలలోని పాతభవనం వద్ద కలుసుకుని అక్కడినుంచి కొత్తభవనం వరకూ ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకూ మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరుప్రతులు చేతపట్టుకుని కొంతసేపు నిరసన ప్రదర్శించారు. అనంతరం ఒకేసారి విపక్ష సభ్యులు లోక్‌సభలోకి వెళ్లారు. 293 మంది సభ్యులతో ఎన్డీయే పక్షం కొనసాగుతుంటే ప్రతిపక్ష ఇండియా కూటమికి 234 మంది సభ్యుల బలం ఉంది. వీరిలో కాంగ్రెస్‌బలం 99 మందివరకూ ఉన్నారు. అలాగే బిజెపికిసొంత కూటమిలో 240 మందివరకూ మద్దతు ఉంది. దీన్నిబట్టిచూస్తే ప్రతిపక్షాలకు ఉపసభా పతి పదవి ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వస్తోంది. లేనిపక్షంలో స్పీకర్ ఎన్నికకు ఏకాభిప్రాయసాధన వీలుపడదని, పోటీకి ఇండియా కూటమి అభ్యర్థిని దించాల్సిఉంటుందని నేతలు నిర్ణయించారు. దీన్నిబట్టిచూస్తే 26వ తేదీ ప్రమాణస్వీకారాలుపూర్తయిన తర్వాత స్పీకర్ ఎన్నికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.


# 'సంజయ' ముసలం!

>> శ్రేణులు తీవ్రచర్చలు జరుపుతున్నాయి. పార్టీలో కొనసాగుతున్న విభేదాలు,అసంతృప్తి వ్యక్తపరచడానికి జీవన్‌రెడ్డి రాజీనామా నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. జీవన్‌రెడ్డి నివాసానికి కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు.ఇందిరాభవన్ వద్ద వేల సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకొని జీవన్‌రెడ్డి ఔదార్యం అంటూ నినాదాలు చేశారు.మంత్రి శ్రీధర్‌బాబు,ప్రభుత్వ విప్‌లు లక్ష్మణ్‌కుమార్,ఆది శ్రీనివాస్‌లు జీవన్‌రెడ్డి ఇంటికి చేరుకొని ఎమ్మెల్సీని బుజ్జగించారు. ఈ పరిణామాలు చూసి,పార్టీ నేతలు వివిధ విధానాలను పరిశీలిస్తున్నారు.కార్యకర్తలు నేతలు జీవన్‌రెడ్డిని ఒప్పించాలని ప్రయత్నిస్తున్నారు.కానీ ఆయన నిర్ణయంపై వారు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.జీవన్‌రెడ్డి రాజీనామా చేసినట్లయితే జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్‌పార్టీకి పెద్ద నష్టమవుతుంది.ఈ పరిణామాలు పార్టీ భవిష్యత్తు,ప్రత్యేకించి వచ్చే ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉంది.జీవన్‌రెడ్డి నిర్ణయం,పార్టీలో కలిగించే ప్రభావం గురించి నిశితంగా పరిశీలిస్తున్నారు.జగిత్యాల జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.

# రక్షణ శాఖ భూములు ఇవ్వండి

>> హైదరాబాద్ నగరంతో పాటు నగరం చుట్టు పక్కల ప్రాంతంలో రహదారుల విస్తరణ,ఫ్లై ఓవర్లు,ఉత్తర మౌలిక సదుపాయాల కల్పనకు రక్షణ శాఖ భూములు తమకు అవసరమని,ఆరేసిన రాష్ట్ర ప్రభుత్వ భూములు వినియోగించుకునేందుకున్నందున రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు తమకు అప్పగించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం,రక్షణ శాఖ భూముల పరస్పర బదిలీకి అంగీకరించాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. వరంగల్ నగరానికి గతంలోనే సైనిక్ స్కూల్ మంజూరు చేసినా గత రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యపూరితంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ దృష్టికి సిఎం తీసుకెళ్లారు. వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతుల గడువు ముగిసినందున అనుమతులు పునరుద్ధరించాలని లేదా తాజాగా మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ముఖ్యమంత్రి వెంట నాగర్‌కర్నూల్,ఖమ్మం,మహబూబాబాద్, జహీరాబాద్,భువనగిరి,నల్లగొండ,వరంగల్,పెద్దపల్లి ఎంపీలు మల్లు రవి, రామసహాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్,చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కుందూరు రఘువీర్‌రెడ్డి,కడియం కావ్య,గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి ఉన్నారు.

2024–25 ఆర్థిక సంవత్సరంలో బిఎల్‌సి మోడల్‌లో తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహనిర్మాణ,పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. నిరుపేదలకు వారి సొంత స్థలాల్లో 25లక్షల ఇళ్ల నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో తాము నిర్మించదల్చిన 25లక్షల ఇళ్లలో 15లక్షలు ఇళ్లు... పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని,వాటిని లబ్దిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం(బిఎల్‌సి) పద్ధతిలో నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి సిఎం వివరించారు. ప్రధాన మంత్రి ఆవాస యోజనను,(పట్టణ),,పిఎంఏవై(యూ) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకున్నందున 2023–25 సంవత్సరానికి పిఎంఏవై(యు) కింద మంజూరు చేసే ఇంటి నిర్మాణ వ్యయం నిధులు పెంచాలని,రాష్ట్రంలో తాము నిర్మించే ఇళ్లను పిఎంఏవై(యు) మార్గదర్శకాల ప్రకారం నిర్మిస్తామని కేంద్రమంత్రికి తెలియజేశారు. పిఎంఎవై(యు) కింద ఇప్పటి వరకు తెలంగాణకు 1,59,372 ఇళ్లు మంజూరు చేసి రూ.2,390.48 కోట్లు గ్రాంటు కింద ప్రకటించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అయితే ఇందులో ఇప్పటి వరకు కేవలం రూ.1,605.70కోట్లు మాత్రమే విడుదల చేశారని, మిగతా నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రిని కోరారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద చేపట్టే పనులు పూర్తి కానుందున మిషన్ కాల పరిమితిని 2025,జూన్ వరకు పొడిగించాలని కేంద్ర గృహనిర్మాణ,పట్టణ వ్యవహారాల శాఖ మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద తెలంగాణలో వరంగల్,కరీంనగర్ నగరాల్లో పనులు చేపట్టినట్లు ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మిషన్ కింద వరంగల్‌లో 45 పనులు పూర్తయ్యాయని,రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయని,కరీంనగర్‌లో 25 పనులు పూర్తయ్యాయని, రూ.287 కోట్ల వ్యయంతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి ఈ ఏడాది జూన్ 30తో ముగుస్తోందని, ప్రజా ప్రయోజనార్థం పనులు ముగిసే వరకు మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పొడిగించాలని సిఎం విజ్ఞప్తి చేశారు.



సోమవారం రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని లోక్‌సభలో ఎంపీలుగా ప్రమాణం చేసేందుకు వచ్చిన ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ ఇతర ఎంపీలు

# ఫస్ట్ ఇయర్‌లో 63.86%

>> డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఇంటర్ బోర్డు ప్రకటించింది. విద్యార్థులు రీకౌంటింగ్ రీవెరిఫికేషన్‌కు సంబంధించి ఈ నెల 25 నుంచి 29 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు.

**ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలు..**

ఇంటర్ మొదటి సంవత్సరంలో రెగ్యులర్ విద్యార్థులు 2,54,498 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 1,62,520 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో 1,06,484 మంది ఇంప్రూమెంట్ పరీక్షలు రాయగా.. నాన్ ఇంప్రూమెంట్ విద్యార్థులు 56,036 మంది ఉన్నారు. మొత్తంగా 63.86 శాతం మంది పాసయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 18,913 మంది పరీక్షకు హాజరు కాగా.. వారిలో 10,070 మంది(53.24 శాతం) మంది పాసయ్యారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 1,17,249 మంది బాలికలు పరీక్షకు హాజరు కాగా వారిలో 82,374 (70.26 శాతం) మంది పాసయ్యారు. బాలురు 1,37,249 మంది పరీక్షకు హాజరైతే అందులో 80,146 (58.39 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. మాల్‌ప్రాక్టీస్ కేసులు జనరల్ విద్యార్థులపై 67 కేసులు నమోదు కాగా.. ఒకేషనల్ విద్యార్థుల్లో మూడు కేసులు నమోదు చేశారు.

# ఆగని 'జూడాల' సమ్మె

>> భవనం నిర్మించాలనీ, ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలనితాము చేసిన ప్రతిపాదనలపై మరోసారి చర్చించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలపడంతో సమ్మె యథాదథంగా కొనసాతుందని జూడాల ప్రతినిధులు స్పష్టం చేశారు. హాస్టల్ భవనాలు నిర్మించకపోవడంతో పీజీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా జూడాలు ఎమర్జెన్సీ సేవలు మినహా మిగతా అన్ని రకాల విధులను బహిష్కరించి పూర్తి స్థాయిలో సమ్మెకు దిగారు. దీంతో ఓపి సేవలు, ఎలక్టివ్ సర్జరీలు, వార్డ్ డ్యూటీలు నిలిచిపోయాయి. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కాగా, ఈ సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4 వేల మంది జూడాలు పాల్గొన్నారు. ఉస్మానియా, గాంధీ, ఎంజిఎం, నీలోఫర్ వంటి ప్రధాన ఆసుపత్రుల ఎదుట బైఠాయించిన జూడాలు నో సర్వీస్ వితౌట్ సెక్యూరిటీ, సహనం చాలు సమరం మొదలు, స్టైపండ్ చెల్లించడానికి వెంటనే గ్రీన్ చానెల్‌ను ఏర్పాటు చేయాలన్న ప్ల కార్డులు ప్రదర్శించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని అప్పటి వరకు సమ్మె విరమించేది లేదని నినాదాలు చేశారు.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 082921
2nd Prize Rs.7000/- 74643
3rd Prize Rs.3500/-
04579 04755 10415 14651 15208
40946 45408 64990 88290 93941
4th Prize Rs.200/-
0244 0461 0533 0539 3278 3694 3809
6339 6974 7964
5th Prize Rs.100/-
2184 3074 3493 3779 3922 5360 6470
7116 9204 9367
6th Prize Rs.50/-
0054 0995 2409 3685 5343 8050 9363
0128 1047 2424 3878 5413 8061 9422
0133 1087 2478 3897 5730 8076 9452
0138 1161 2510 4194 6197 8390 9565
0156 1188 2587 4215 6293 8405 9588
0222 1195 2709 4351 6330 8477 9641
0232 1213 2969 4628 6658 8494 9655
0239 1287 2991 4754 6791 8520 9668
0272 1518 3143 5000 6911 8552 9716
0294 1536 3220 5085 7007 8601 9983
0311 1539 3332 5088 7105 8787
0451 1556 3510 5161 7248 8901
0542 1656 3556 5181 7360 8978
0727 1988 3558 5279 7384 9067
0883 2225 3601 5301 7408 9289

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 324491
2nd Prize Rs.7000/- 32029
3rd Prize Rs.3500/-
01081 06298 19919 28500 28538
44490 57018 81240 91156 92176
4th Prize Rs.200/-
2032 2785 2931 4494 5216 6623 7605
8173 9217 9444
5th Prize Rs.100/-
0558 0844 2287 3080 3680 4176 4637
7084 7834 9835
6th Prize Rs.50/-
0013 1471 3378 4661 6129 7207 8479
0019 1478 3410 4736 6139 7407 8592
0061 1497 3497 4839 6341 7451 8604
0152 1631 3609 4893 6346 7551 8743
0174 1662 3642 4899 6533 7592 8893
0185 1812 3671 4907 6534 7620 8923
0249 2080 3768 5098 6589 7705 9169
0392 2119 3899 5220 6690 8010 9287
0394 2396 3990 5231 6850 8070 9457
0474 2598 4026 5257 6926 8139 9534
0640 2981 4141 5294 6935 8251
0897 3069 4147 5305 6953 8319
0940 3171 4256 5860 7076 8329
1299 3179 4349 5915 7116 8361
1325 3229 4557 6062 7170 8432

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:24/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 992948
2nd Prize Rs.7000/- 88803
3rd Prize Rs.3500/-
01725 02869 04981 07232 23162
43712 52911 70609 76151 81088
4th Prize Rs.200/-
0154 1327 3119 3502 5280 5665 5763
7244 8700 9564
5th Prize Rs.100/-
0518 3512 3572 3660 3713 4975 6430
7329 7464 7571
6th Prize Rs.50/-
0024 1359 2786 4595 5941 7275 9141
0174 1522 2898 4609 6185 7277 9167
0220 1553 2903 4693 6261 7384 9360
0235 1586 2995 4710 6289 7408 9485
0304 1626 3087 4780 6329 7494 9506
0362 1636 3138 4792 6375 8013 9672
0399 1676 3228 4837 6404 8054 9763
0441 1813 3841 4910 6493 8181 9769
0555 1891 3959 4939 6545 8202 9908
0681 2081 4124 5023 6571 8203 9970
0930 2128 4191 5381 6606 8391
0953 2338 4272 5637 6663 8734
1157 2419 4474 5688 7051 8899
1203 2655 4563 5893 7230 8975
1210 2766 4568 5918 7246 9020

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 131575
2nd Prize Rs.7000/- 03828
3rd Prize Rs.3500/-
17100 20107 37280 39670 45576
75127 82597 83991 92786 95015
4th Prize Rs.200/-
1586 1677 2425 2903 3635 3751 7888
7911 8483 8894
5th Prize Rs.100/-
0133 0910 2249 2771 3313 3379 4749
5082 7503 9037
6th Prize Rs.50/-
0024 1893 2824 4356 6235 7666 9121
0051 1956 3172 4495 6250 7667 9426
0083 2018 3231 4496 6385 7689 9482
0228 2059 3340 4561 6394 7854 9636
0425 2061 3448 4599 6434 8147 9789
0456 2180 3457 4702 6478 8149 9813
0643 2264 3712 4812 6530 8347 9922
0989 2270 3835 4846 6585 8379 9927
1131 2282 3851 4865 6589 8413 9989
1215 2312 3987 4878 6799 8476 9993
1216 2427 4080 4895 6847 8478
1279 2453 4091 5235 7095 8647
1360 2477 4097 5678 7178 8729
1370 2530 4117 5871 7216 8902
1459 2802 4300 5996 7610 8939

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 458284
2nd Prize Rs.7000/- 05690
3rd Prize Rs.3500/-
09545 22995 50610 53867 59875
72160 72896 81682 91608 99655
4th Prize Rs.200/-
0083 0251 0494 0645 1432 2132 3381
3705 4778 5430
5th Prize Rs.100/-
1417 1695 3650 4667 5179 6333 6843
7559 7648 8732
6th Prize Rs.50/-
0021 1818 3247 4406 5666 7503 9306
0193 1878 3290 4456 5681 7752 9416
0364 2035 3404 4494 5774 7768 9425
0655 2068 3411 4613 6284 7884 9538
0811 2076 3414 4882 6290 7950 9541
1004 2237 3541 4991 6305 8075 9603
1015 2295 3567 5225 6552 8271 9784
1098 2354 3772 5226 6592 8655 9799
1176 2470 3913 5244 6623 8663 9967
1211 2603 3957 5258 6716 8694 9983
1254 2654 3958 5267 6718 8734
1345 2661 4076 5289 6789 8778
1367 2671 4165 5296 6825 8916
1504 2706 4214 5495 7426 8933
1751 2888 4260 5610 7431 9005

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 672324
2nd Prize Rs.7000/- 31471
3rd Prize Rs.3500/-
03411 03885 34003 54330 65107
70552 75337 78414 85502 95737
4th Prize Rs.200/-
0284 0652 2954 3275 3529 4600 5261
6673 9109 9305
5th Prize Rs.100/-
1216 2400 2960 4146 4741 6329 8175
9154 9441 9767
6th Prize Rs.50/-
0026 1145 3613 5323 6764 7733 9247
0202 1391 3663 5358 6805 7763 9350
0398 1626 3792 5399 6821 7805 9580
0419 1856 4133 5428 6822 7945 9635
0436 1944 4196 5865 6882 7992 9669
0518 1952 4235 5909 7080 8180 9761
0520 2016 4239 6140 7088 8206 9787
0522 2488 4244 6166 7106 8238 9872
0567 2536 4410 6219 7221 8286 9924
0648 2607 4431 6249 7272 8512 9990
0650 2716 5006 6350 7353 8873
0802 2767 5070 6396 7363 9003
0843 3130 5109 6477 7516 9023
0869 3423 5221 6510 7586 9062
0979 3490 5228 6645 7643 9112

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 967450
2nd Prize Rs.7000/- 59905
3rd Prize Rs.3500/-
06815 11634 14012 14646 20948
23688 69000 76007 95407 98571
4th Prize Rs.200/-
1107 1648 2031 3024 3743 4101 5256
7368 8558 9999
5th Prize Rs.100/-
0041 0346 1930 4598 5063 5340 5922
6519 7874 8585
6th Prize Rs.50/-
0215 1358 2732 4299 5257 6646 8642
0278 1416 2827 4300 5583 6668 8912
0302 1419 2977 4366 5700 7231 8931
0308 1491 3291 4402 5870 7451 8956
0505 1534 3380 4452 5876 7567 9032
0532 1718 3483 4496 5879 7580 9191
0584 1789 3516 4507 5902 7692 9411
0703 2113 3609 4597 5907 7840 9425
0722 2127 3667 4804 6021 7845 9486
0753 2218 3855 4821 6081 8012 9927
0807 2303 3879 4846 6428 8069
0965 2381 3894 4975 6436 8201
1057 2391 3932 4985 6495 8284
1083 2448 4085 5115 6580 8366
1118 2666 4217 5172 6608 8500

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 583638
2nd Prize Rs.7000/- 92518
3rd Prize Rs.3500/-
04145 06611 07998 22033 46399
47121 54234 54930 57029 78475
4th Prize Rs.200/-
0054 0064 2848 3307 4338 5883 6336
7117 7543 9062
5th Prize Rs.100/-
0344 1886 2591 4885 5371 6159 7670
9218 9227 9684
6th Prize Rs.50/-
0031 1322 3060 4140 5952 6921 8585
0034 1373 3182 4538 6027 6992 8601
0075 1385 3187 4598 6157 7262 8821
0147 1488 3203 4751 6353 7555 8851
0156 1953 3357 4830 6392 7713 8878
0223 1964 3575 4879 6449 7732 9185
0577 2110 3596 5165 6529 7955 9743
0587 2433 3677 5407 6634 8005 9819
0671 2549 3806 5601 6701 8114 9861
0833 2691 3822 5709 6724 8129 9884
0855 2722 3845 5746 6733 8160
0940 2730 3922 5819 6760 8266
1034 2859 3927 5875 6767 8374
1107 2936 3961 5903 6814 8387
1261 3055 4123 5913 6868 8393

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 662447
2nd Prize Rs.7000/- 34998
3rd Prize Rs.3500/-
25516 30708 47280 56870 72487
74025 74077 82319 83074 97263
4th Prize Rs.200/-
0549 0995 1561 1579 3985 5277 5343
6403 7791 8908
5th Prize Rs.100/-
0641 1058 1458 1815 2055 4024 6903
7197 7918 8031
6th Prize Rs.50/-
0070 1578 3166 4432 5790 7710 9352
0120 1688 3202 4477 5946 7961 9384
0156 1697 3231 4566 6144 8126 9396
0275 1723 3263 4581 6307 8180 9420
0358 2054 3335 4723 6424 8221 9455
0443 2099 3412 4835 6447 8244 9727
0541 2495 3461 5107 6766 8257 9728
0627 2496 3597 5125 6863 8578 9816
0807 2526 3910 5225 6983 8686 9821
0857 2593 3926 5226 7018 8689 9936
1012 2611 3997 5240 7043 8854
1085 2962 4048 5263 7292 9080
1217 3040 4185 5360 7497 9157
1373 3087 4309 5386 7565 9257
1536 3104 4344 5673 7645 9332

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 237740
2nd Prize Rs.7000/- 56707
3rd Prize Rs.3500/-
09277 39161 41758 41996 49410
53332 63760 71859 83748 96618
4th Prize Rs.200/-
0468 0990 1716 3174 6372 6463 6762
7042 7137 9171
5th Prize Rs.100/-
1681 1945 2053 3586 3636 3865 4457
4786 5478 5561
6th Prize Rs.50/-
0032 1427 3039 5135 6318 7978 8967
0088 1457 3120 5148 6496 8039 9047
0148 1612 3277 5177 6525 8071 9332
0181 1644 3291 5222 6630 8165 9354
0233 1698 3606 5251 6667 8337 9640
0253 1877 3815 5347 6732 8348 9676
0542 2007 3966 5567 6851 8363 9695
0608 2159 4187 5642 6923 8431 9829
1010 2261 4232 5808 7016 8459 9874
1148 2386 4253 5940 7301 8657 9937
1163 2481 4298 5981 7341 8672
1211 2525 4307 6142 7587 8682
1218 2576 4365 6145 7697 8695
1266 2807 4427 6165 7803 8775
1420 2863 4651 6290 7891 8843

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/06/24

DAY - SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 795513
2nd Prize Rs.7000/- 62426
3rd Prize Rs.3500/-
16483 27360 27951 49815 51855
62138 73547 84554 84845 95818
4th Prize Rs.200/-
3713 4359 4535 4949 4985 5505 5666
6129 6973 9404
5th Prize Rs.100/-
0257 0575 1824 2576 3724 5679 5912
6816 7049 9421
6th Prize Rs.50/-
0093 1617 3071 4127 5613 7150 9354
0123 1638 3215 4435 5665 7211 9518
0319 1644 3243 4619 5669 7552 9589
0392 1789 3311 4689 5761 7606 9627
0514 1821 3324 4714 5895 7944 9749
0664 1943 3478 4781 5919 8012 9750
0684 2194 3546 4926 5993 8051 9759
0935 2311 3571 4988 6006 8127 9784
0942 2439 3648 5198 6070 8244 9864
1175 2445 3771 5268 6144 8452 9940
1181 2493 3790 5338 6151 8642
1224 2563 3879 5345 6263 8653
1339 2624 3901 5375 6707 8754
1347 2805 3951 5399 6716 9138
1515 2926 3959 5524 7082 9237

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 859981
2nd Prize Rs.7000/- 48954
3rd Prize Rs.3500/-
15116 26709 37825 48393 59338
61292 61774 72251 83574 94545
4th Prize Rs.200/-
0577 1375 2227 2560 3152 5239 6487
7079 7086 7721
5th Prize Rs.100/-
3805 4556 4704 4709 4726 5040 6313
6334 6707 7200
6th Prize Rs.50/-
0373 1523 3110 4442 5626 7969 9538
0378 1569 3253 4588 5774 7989 9552
0400 1721 3275 4677 5775 8040 9586
0415 1732 3418 4743 6004 8044 9601
0489 1867 3571 4837 6076 8318 9668
0624 1883 3686 4844 6085 8343 9735
0637 1976 3721 4957 6165 8386 9783
0815 2310 3793 5013 6695 8521 9892
1054 2329 3795 5062 6732 8530 9914
1133 2388 3798 5131 6763 8543 9984
1170 2550 3932 5191 7168 8756
1243 2759 4117 5218 7389 9079
1336 2854 4211 5572 7436 9195
1382 2911 4263 5574 7507 9474
1464 2988 4303 5593 7823 9488

# వారం - వర్జ్యం

తేది : 25-06-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
చవితి రా.11.11,
శ్రవణం మ.2.32,
వర్జ్యం సా.6.17-7.47,
దు.ఉ.8.21-9.14, 2) రా.12.09-1.02
శుభసమయం : ఉ.6.20-7.20,
సా.5.30-6.35
రాహుకాలం : సా.3.00-4.30

# వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలు లాభిస్తాయి. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** శ్రమధికం. పనులలో ఎదురైనా ఆటంకాలు తొలగుతాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మిథునం:** అనుకోని అవకాశాలు మీ దగ్గరకు వస్తాయి. ముఖ్యవ్యక్తులను కలిసి సహాయం పొందుతారు.

**కర్కాటకం :** పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి.

**సింహం:** ఇంటర్వ్యూలలో తొందరపాటు వద్దు. వృత్తి వ్యాపారాలలో సమస్యలు ఎదురై చికాకులు పెట్టిన అధిగమిస్తారు.

**కన్య :** జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వివాహ యత్నాలు అనుకూలిస్తాయి.

**వృశ్చికం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** పనులు ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది. ఆరోగ్య సమస్యలు కొంత వరకు తీరుతాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. వృత్తి, వ్యాపారాలలో ఏర్పడిన అవరోధాలు కొంత వరకు తొలగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పార్లమెంటులో తెలుగు పరిమళం

>> చేయించారు. అనంతరం సీనియారిటీ ఆధారంగా వరస క్రమంలో మంత్రులు ప్రమాణ స్వీకారం చేయించారు. అక్షర క్రమంలోనే తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ఎంపీలు ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎంపీగా గంగాపురం కిషన్‌రెడ్డి అనే నేను... అంటూ తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ సైతం తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. మరోవైపు ఏపికి చెందిన కేంద్ర మంత్రులు కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు(టిడిపి), పెమ్మసాని చంద్రశేఖర్ (టిడిపి) తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. ఇక కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు. మంత్రి మండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల క్రమం ప్రకారం ఏపీ నుంచి ఎంపీలు ప్రమాణ స్వీకారం చేశారు. భూపతిరాజు శ్రీనివాసవర్మ(బిజెపి), మతు కుపల్లి శ్రీభరత్(టిడిపి), కలిశెట్టి అప్పలనా యుడు(టిడిపి), రాజమండ్రి ఎంపీ పురందేశ్వ రి(బిజెపి), వల్లభనేని బాలశౌరి,కేశినేని శివనాథ్(చిన్ని),లావు శ్రీకృష్ణ దేవరాయలు కూడా తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. టిడిపి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో సైకిల్ తొక్కుతూ పార్లమెంట్‌కు హాజరు కావడం విశేషం. వైసీపీ అరకు ఎంపీ తనుజారాణి హిందీలో ప్రమాణ స్వీకారం చేశారు. ఇంకా కొంత మంది తెలుగు ఎంపీలు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. అయితే తొలిరోజు మొత్తం 280 మంది చేత ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మొత్తం రెండు రోజుల పాటు నూతన ఎంపీలు ప్రమాణ స్వీకారోత్సవాలు జరగనున్నాయి.

## నాపై ఉన్న రైల్‌రోకో కేసు
# కొట్టేయండి

>> రాష్ట్రం ఏర్పడిందని, ఈకేసుకు ఎలాంటి బలం లేదని పిటీషన్‌లో తెలిపారు. తనను 15వ నిందితుడిగా చేర్చారని, తాను రైలు రోకో పాల్గొనలేదని పిటీషన్‌లో కెసిఆర్ పేర్కొన్నారు. కెసిఆర్ వేసిన పిటీషన్‌పై హైకోర్టు మంగళవారం విచారణ జరపనుంది.

# ముగ్గురు ఐపిఎస్ అధికారుల బదలీ

### బల్దియా విజిలెన్స్ విభాగం అధిపతిగా రంగనాథ్

### టూరిజం శాఖ ఎండిగా ప్రకాశ్‌రెడ్డి



ప్రత్యేక విజిలెన్స్ విభాగం అధిపతిగా రంగనాథ్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముగ్గురు ఐపిఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు సర్కారు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీ జోన్ 1 ఐజిగా వున్న ఏ.వి రంగనాథ్ గ్రేటర్ హైదరాబాద్ విజిలెన్స్ విభాగం అధిపతిగా నియమితులవగా అక్కడ వున్న న్యాలకొండ ప్రకాష్ రెడ్డిని టూరిజం శాఖ ఎండిగా బదలీ చేశారు. కాగా టూరిజం శాఖ ఎండిగా వున్న రమేష్‌నాయుడును డిజిపి కార్యాలయానికి అటాచ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ కట్టడాలను నిర్మూలించేందుకు, హెచ్‌ఎండిఎ పరిధిలో భూకబ్జాలను రూపుమాపేందుకు సర్కారు కొత్తగా ఏర్పాటు చేయనున్న ప్రత్యేక విజిలెన్స్ విభాగం అధిపతిగా రంగనాథ్ కొనసాగుతారు. ఈ విభాగం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంగా నేరుగా సిఎం రేవంత్ రెడ్డి ఆధీనంలో పనిచేస్తుందని సమాచారం. ఇప్పటి వరకు గ్రేటర్ హైదరాబాద్ విజిలెన్స్ విభాగం జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆధ్వర్యంలో పనిచేసేది. ఇప్పుడు దీనిని మరింత విస్తృత పరిచి ప్రత్యేక విభాగంగా మార్చి నేరుగా సిఎం ఆ ధీనంలోకి తెస్తూ సర్కారు నిర్ణయం తీసుకుంది. కాగా రంగనాథ్‌కు ఏడాది వ్యవధిలో ఇది మూడవ బదిలీ కావడం గమనార్హం. ఇంతకు ముందు ఆయన కొంతకాలం హైదరాబాద్ పోలీసు విభాగంలోని క్రైం అండ్ సిట్ విభాగం జాయింట్ కమిషనర్‌గానూ అదనపు కమిషనర్‌గానూ పనిచేయగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక మల్టీ జోన్ 1 ఐజిగా నియమించారు. మల్టీ జోన్ 1 ఐజిగా ఆయన బదిలీ అయి మూడు నెలలే కావస్తుండగా ఇప్పుడు సర్కారు కొత్తగా ఏర్పాటు చేస్తున్న బల్దియా విజిలెన్స్ విభాగం అధిపతిగా నియమితులయ్యారు.

**టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వైవిఎస్ సుధీంద్ర**

ఇదిలావుండగా నగర పోలీసు విభాగంలోని కీలకమైన టాస్క్‌ఫోర్స్ డిసిపిగా ఎసిబిలో జాయింట్ డైరక్టర్‌గా వున్న వైవిఎస్ సుధీంద్ర నియమితులయ్యారు. గ్రూప్ వన్ క్యాడర్ అధికారి అయిన సుధీంద్ర ప్రస్తుతం నాన్ కేడర్ ఎస్పీగా వున్నారు. ఇంతకు ముందు ఇక్కడ వున్న రష్మీ పెరుమాళ్ ఉత్తర మండల డిసిపిగా బదిలీ అవడం తె లిసిందే. గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో నికితా పంత్ అనే మహిళా ఐపిఎస్ అధికారిని టాస్క్‌ఫోర్స్‌కు తొలిసారిగా బాస్‌గా నియమిం చారు. ఆమె రెండు నెలల పాటు కొనసాగకుండానే రష్మీ పెరుమాళ్ అనే మరో మహిళా ఐపిఎస్ అధికారిని నియమించారు. ఈ అధికారి వచ్చి నాలుగు నెలలు తిరగ కుండానే బదిలీ అయ్యారు. ఇప్పుడు నాన్ కేడర్ ఎస్‌పిగా వున్న సుధీంద్రను డిసిపిగా నియమించారు.

**నార్కోటిక్ వింగ్ ఎస్‌పిగా సీతారాం**

నాన్ క్యాడర్ ఎస్‌పి స్థాయిలో వున్న సీతారాంను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్‌పిగా నియమించారు. ఈ మేరకు హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తాం

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ హామీ ఇచ్చారు. ఈమేరకు సోమవారం మంత్రి దామోదర క్యాంపు కార్యాలయంలో ఆరోగ్యశ్రీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వేతనాలు, ఆరోగ్య మిత్ర డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ క్రెంత్ పెంపుదలకై విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య,ప్రధాన కార్యదర్శి కుమార్, ముఖ్య నాయకులు నాగేశ్ గౌడ్, రాజు, వజ్ర, విష్ణు తదితరులు ఉన్నారు.

**గిరిజన మహిళ ఈశ్వరమ్మకు మెరుగైన వైద్యాన్ని అందించాలి**

నాగర్‌కర్నూలు జిల్లా మొలచింతపల్లికి చెందిన గిరిజన మహిళ ఈశ్వరమ్మకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని మంత్రి దామోదర ఆదేశించారు. ఈశ్వరమ్మను మెరుగైన వైద్య చికిత్సల కోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించిన నేపథ్యంలో మెరుగైన వైద్యాన్ని అందించాలని డైరెక్టర్ డా.బీరప్పను ఆదేశించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీయాలనీ, వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందనీ, ఆమె కటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి దామోదర స్పష్టం చేశారు.

## ఎఇ ఇంజినీర్స్ ప్రొవిజనల్ లిస్టు విడుదల

### వెబ్‌సైట్‌లో పొందుపరిచిన టిజిపిఎస్‌సి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్(మెకానికల్) పోస్టులకి సంబంధించిన ప్రొవిజనల్ సెలెక్టెడ్ లిస్టును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ) ప్రకటించింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను 2022లో నోటిఫికేషన్ నంబర్ 12/2022ను జారీ చేసింది టీజీపీఎస్‌సీ. పరీక్షను నిర్వహించి ఫలితాలను వెల్లడించిన అనంతరం మెరిట్ లిస్టును వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ప్రొవిజనల్ సెలెక్టెడ్ లిస్టును చూసుకోవచ్చని తెలిపారు.

# సింగరేణి ఉత్తర తెలంగాణ గుండెకాయ

### బొగ్గు గనుల వేలాన్ని విరమించుకోవాలి.. లేదంటే ఉద్యమిస్తాం

### వైఖరి మార్చుకునేలా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఒప్పించాలి

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం డిమాండ్



**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త :** సింగరేణి బొగ్గు గనుల వేలం ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం డిమాండ్ చేశారు. ఉత్తర తెలంగాణకు గుండెకాయ అయిన సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సోమవారం నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో టీజేఎస్ నేతలు ప్రొ.పీఎల్ విశ్వేశ్వరరావు, బైరి రమేశ్‌తో కలసి ఆయన మాట్లాడుతూ బొగ్గు గనుల మాఫియాను నియంత్రించడానికి 1973లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పార్లమెంటు చట్టం ద్వారా జాతీయం చేశారన్నారు. సింగరేణి గనులతో వేలాది మంది జీవితాలు బాగుపడ్డాయనీ, కోల్‌బెల్ట్ ఏరియాలో వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. సింగరేణి బొగ్గు గనుల ద్వారా అత్యధిక ఆదాయాన్ని ఆర్జించడమే కాకుండా రూ.7000 కోట్లను సెస్సులు, రాయితీల రూపంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్నదని చెప్పారు. సింగరేణి చరిత్రను అర్థం చేసుకుని కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ప్రతి పాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనుల తవ్వకాన్ని సింగరేణి సంస్థ సమర్థవంతంగా నిర్వహిస్తోందనీ, అందువల్ల ఆ సంస్థనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. గనుల్ని కచ్చితంగా సుప్రీం కోర్టు చెప్పలేదనీ, సింగరేణిని ఈ చట్టం నుంచి మినహాయించాలని సింగరేణి గనులను ప్రైవేటీకరణ చేస్తే తీవ్రంగా నష్టపోతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ బిడ్డ అయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి బొగ్గు గనుల వేలం ప్రతిపాదనను విరమించుకునేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో సింగరేణి పరిరక్షణ కోసం ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో ఉద్యమిస్తామని హెచ్చరించారు. సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర వాటా 51 శాతం, కేంద్ర ప్రభుత్వం వాటా 49 శాతం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోవాలని ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం విజ్ఞప్తి చేశారు.

## మూడేళ్ల పసికందుపై అఘాయిత్యం

### లైంగికదాడికి పాల్పడిన దుండగుడు

### నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సారపాక, ప్రభాతవార్త :** అభం శుభం తెలియని పసికందును కామాంధుడు కాటేశాడు. ముక్కుపచ్చలారని పసిబిడ్డపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. సభ్యసమాజం తలవంచుకునేలా ఉన్న ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశం అయింది. లైంగిక దాడికి పాల్పడ్డ దుండగుడుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సారపాక గాంధీనగర్‌లో ఈ విషాధ ఘటన చోటుచేసుకుంది.

ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లా సారపాక గాంధీనగర్‌లో సోమవారం దారుణఘటన చోటుచేసుకుంది. కుండల్ రాము (బీహార్ నివాసి) ఐటీసీలో కాంట్రాక్ట్ లేబర్‌గా పనిచేస్తున్నాడు. మద్యం మత్తులో మూడేళ్ల చిన్నారిపై అతను అత్యాచారానికి పాల్పడడంతో గమనించిన స్థానికులు దేహశుద్ధి చేశారు. పోలీసులకు అప్పగించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై సుమన్ వెల్లడించారు. చిన్నారిని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. మద్యం మత్తులో ఉన్న ఆ వ్యక్తి ఆడుకుంటున్న చిన్నారికి బిస్కెట్‌లు ఇప్పించి ఇంట్లోకి తీసుకెళ్ళి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని తెలుస్తోంది. అత్యంత అమానుషంగా సాగిన ఈ ఘటన పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పసికూనపై కామాంధుడి ప్రవర్తన సభ్య సమాజాన్ని తలవంచుకునేలా చేసిందని ఇటువంటి వ్యక్తికి కఠిన శిక్ష వేయాల్సిందేనని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మద్యం మత్తులో అనేక అరాచకాలు కొనసాగుతున్నాయని, విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు ఉండడం కూడా అనేక అసాంఘిక కార్యకలాపాలకు దారి తీస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్‌గా శ్రీదేవసేన బదలీ

### పాఠశాల విద్య డైరెక్టర్‌గా ఇవి నరసింహారెడ్డి నియామకం

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీ ఎత్తున ఐఏఎస్ అధికారుల బదలీలు జరిగాయి. భారీగా జరిగిన బదలీల్లో పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న శ్రీదేవసేనను బదలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న 2008 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన శ్రీదేవసేనను కళాశాల, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్‌గా బదలీ చేశారు. ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్‌గా కొనసాగుతున్న ఈవీ నరసింహారెడ్డిని పాఠశాల విద్య డైరక్టర్‌గా బదలీ చేశారు.

2017 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి అయిన ఈవీ నరసింహారెడ్డి పాఠశాల విద్య డైరెక్టర్ బాధ్యతలతో పాటు సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్‌గా, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ బాధ్యతలను కొనసాగిస్తారు. ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో ఉన్న మల్లయ్య భట్టును తన పేరెంట్ శాఖ అయిన బీసీ సంక్షేమ శాఖకు బదలీ చేశారు. పాఠశాల విద్య డైరక్టర్‌గా బదలీపై వచ్చిన ఈవీ నరసింహారెడ్డి ఒకప్పుడు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశారు.

1989లో జడ్పీహెచ్‌ఎస్ మునిగడప, జగదేవ్‌పూర్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశారు. అనంతరం 1997లో గ్రూప్-1 అధికారిగా ఎంపికయ్యారు. వివిధ శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన 2017లో కన్ఫర్డ్ ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్‌గా ఉన్న ఆయనను పాఠశాల విద్య డైరక్టర్‌గా బదలీ చేశారు.

## టూరిజం శాఖ భూములను రియల్‌ఎస్టేట్ అక్రమార్కుల నుంచి కాపాడాలి

### సిఎం రేవంత్‌కు సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ లేఖ

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని టూరిజం శాఖకి చెందిన భూములను రియల్ ఎస్టేట్ అక్రమార్కుల నుంచి కాపాడాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. గత అనేకసంవత్సరాల క్రితం హైదరాబాద్ పట్టణంలోని బాబుఘాట్, లంగార్ హౌజ్ వద్ద ఉన్న సర్వే నంబర్ 5/2, 15/2, 13/2లో గల ఒక ఎకరం 8 గుంటల భూమిని టూరిజం అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం టూరిజం శాఖకు కేటాయించారని చాడ తన లేఖలో గుర్తు చేశారు. ఆ భూమిని దేవుని గుడి పేరు చెప్పి కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని .. అట్టి వారిపై టూరిజం అధికారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.టూరిజం శాఖ అధికారులు ఫెన్సింగ్ చేయడానికి ప్రయత్నిం చగా అడ్డుకుం టున్నారని చాడ వెంకట్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. ఆ భూమిని టూరిజం ఆధీనంలో కొనసాగించడానికి తక్షణచర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో చాడ వెంకట్‌రెడ్డి కోరారు.

# బేగంపేట విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

### అప్రమత్తమైన పోలీసులు.. విమానాశ్రయంలో క్షుణ్ణంగా తనిఖీలు

### బాంబు లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు



బేగంపేట విమానాశ్రయంలో తనిఖీలు నిర్వహిస్తున్న బేగంపేట ఎసిపి గోపాలకృష్ణమూర్తి, ఇతర విభాగాల అధికారులు

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 24, ప్రభాతవార్త :**బేగంపేట విమానాశ్రయానికి బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో ఒక్కసారిగా పోలీసులు అప్రమత్తమయ్యారు.ఫలానా విమానాశ్రయం అంటూ ఆగంతకులు పంపిన మెయిల్ లో పేర్కొనక పోవడంతో దేశవ్యాప్తంగా పోలీసు బలగాలు అప్రమత్తమై అన్ని విమానాశ్రయాల్లో తనిఖీలు నిర్వహించారు.అందులో భాగంగా బేగంపేట విమానాశ్రయంలో సైతం రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర బలగాలు రంగంలోకి దిగి అణువణువునా తనిఖీలు నిర్వహించాయి.బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి, ఇన్‌స్పెక్టర్ రామయ్య లతో పాటు ఎస్సైలు, కానిస్టేబుల్స్,బాంబు స్క్వాడ్ డాగ్‌స్వాడ్, ఐబీ, డిజీసీఏ, క్లూస్ టీం తదితరులు విమానాశ్రయంలో ప్రతి ప్రాంతంలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు.అయితే దేశంలోని గుల్బర్గా, అహ్మదాబాద్, నాగపూర్,కోల్‌కతా, మధురై, సఫ్దర్‌జంగ్, చెన్నై, కోయంబత్తూర్, అమృత్‌సర్,త్రివేంద్రం,విజయవాడ,షిమ్లా,హుబ్లీ,విమానాశ్రయాలలో బాత్‌రూం లలో పైప్ బాంబ్స్ ఏర్పాటు చేసినట్లు ఒక మతపరమైన సంస్థ మిమానాశ్రయాలకు మెయిల్స్ ద్వారా సందేశం పంపారు.సోమవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం డైరక్టర్ కార్యాలయానికి ఆగంతకుల నుంచి బాంబు ఉన్నట్లు మెయిల్ వచ్చింది.దీంతో వారు అప్రమత్తమయ్యారు.ఇదే విషయాన్ని తెల్సుకున్న పోలీసులు వెంటనే విమానాశ్రయానికి చేరుకుని ప్రతి ప్రాంతాన్ని తనిఖీలు నిర్వహించారు.విమానాశ్రయంలో బాంబు ఉందంటూ మెయిల్ రావడంతో విమానాశ్రయంలో విధులు నిర్వహించే సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.పోలీసులు తనిఖీలు నిర్వహించి ఎలాంటి బాంబు లేదని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మెయిల్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వంతెనపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

### నిమ్స్‌లో చికిత్స పొందుతున్న నాగమణి

**ఘట్‌కేసర్, జూన్ 24, ప్రభాతవార్త:** అక్కతో గొడవ పడి వంతెన పై నుంచి దూకి ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. జనగాంకు చెందిన నాగమణి హస్టల్‌లో ఉంటూ అవుషాపూర్ విబిఐటీ కళాశాలలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నది. లాప్‌ట్యాప్ విషయంతో తన అక్కతో గొడవ జరిగి మనస్థాపం చెందింది. దీంతో సోమవారం ఘట్‌కేసర్ మాధవరెడ్డి వంతెన పైనుంచి రైల్వేట్రాక్‌మీదకు దూకేందుకు యత్నించగా చెట్లమధ్య పడి గాయాలయ్యాయి. వాహనదారులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని సామాజిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించి హైదరాబాద్ పంజ గుట్టలోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతున్నది. ఈఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేయలేదని తెలిపారు.

## రాజ్యాంగంపై దాడి జరగనీయం

### ఎఐసిసి నాయకుడు, ఎంపి రాహుల్



**న్యూఢిల్లీ, జూన్ 24:** దేశరాజ్యాంగంపై ప్రధాని నరేంద్రమోడీ కేంద్రమంత్రి అమిత్‌షా దాడికి పాల్పడుతున్నారని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ఆరోపించారు. జవాబు ఇవ్వకుండా ప్రధానిమోడీని ప్రతిపక్షాలు తప్పించుకోనీయవని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు ఆవరణలో సోమవారం రాహుల్ మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగంపై దాడిని ఆమోదించబోమన్నారు. రాజ్యాంగం పుస్తక కాపీలను చేతుల్లో పట్టుకున్న ఇండియా కూటమి నేతలు లోక్‌సభకు ర్యాలీగా వచ్చారు. మీరు ఇచ్చే సందేశం ప్రజలకు చేరుతుందా అన్న ప్రశ్నపై బదులిస్తూ తమ సందేశం ప్రజలకు చేరుతోందని, భారత రాజ్యాంగాన్ని ఏ శక్తికూడా తాకలేదని దాన్ని తాము పరిరక్షించనున్నట్లు రాహుల్ తెలిపారు. మానసికంగా బలహీనంగా ఉన్న ప్రధానిమోడీ తన ప్రభుత్వాన్ని రక్షించుకునే పనిలోపడినట్లు ఎకన్స ఖాతాలో రాహుల్ ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం తొలి 15 రోజుల్లో అనేక రకాల దారుణ సంఘటనలు జరిగాయన్నారు. భయానక రైలుప్రమాదం, కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి, రైళ్లలోప్రయాణీకుల ఇబ్బందులు, నీట్ స్కామ్, నీట్ పిజిరద్దు, యుజిసి నెట్‌పేపర్ లీకేజి, పాలు పప్పుదినుసులు, పెట్రోలు డీజిల్, టోల్‌ధరలు పెరగడం, అడవులు అంటుకోవడం నీటి సంక్షోభం లాంటి ఘటనలు జరిగాయని రాహుల్ మోడీకి గుర్తుచేసారు.

# ఘట్‌కేసర్ మాజీ ఎంపిటిసి మహేశ్ దారుణహత్య



డంపింగ్‌యార్డ్‌లో శవాన్ని వెలికితీసుకున్న మున్సిపల్ కార్మికులు

ఇన్‌సెట్- హతుడు మహేశ్

**ఘట్‌కేసర్, జూన్ 24, ప్రభాతవార్త:** రియల్‌ఎస్టేట్ తగాదాలతో ఓమాజీ ఎంపిటిసిని దారుణంగా హత్య చేసి శవాన్ని పూడ్చిపెట్టిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యం వెలుగులోకి వచ్చింది. ఘట్‌కేసర్ పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపల్ అంబేద్కర్‌నగర్‌కు చెందిన మాలమహానాడు మేడ్చల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్-మాజీ ఎంపిటిసి సభ్యులు గడ్డం మహేశ్ (42) ఈనెల 15వ తేదీ నుంచి కనిపించకుండా పోయాడు. దీంతో తన తమ్ముడు విఠల్ అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో ఈనెల 20న ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ టీవీ ఫ్యూటేజ్, మహేశ్ ఫోన్ కాల్ డాటా ఆధారంగా పోలీసులు పలువురిని విచారించి నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో ప్రశించారు. పోలీసుల విచారణలో అంబేద్కర్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్ అనియాస్ చిన్నా (36), కడుపొల్ల ప్రవీణ్ పాటు మరో నలుగురు మహేశ్‌ను హత్య చేసినట్లు వెల్లడైంది. ఈనెల 15న మహేశ్ ఉదయం 9 గంటలకు తన సి ఫ్ట్ కారులో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. మహేశ్ తన రియల్‌ఎస్టేట్ కార్యాలయంలో ఉండగా మాట్లాడటం కోసం వచ్చిన చిన్నా, ప్రవీణ్‌లు పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న కారంపొడిని మహేశ్ కంట్లో చల్లిగా మహేశ్ తప్పించుకునే ప్రయత్నం చేయగా కర్రలతో తలపై దాడి చేసి హత్య చేసి షెటర్ మూసి వెళ్లిపోయారు. అదే రోజు రాత్రి వచ్చి మహేశ్ కారులోనే శవాన్ని తీసుకొని డంపింగ్‌యార్డ్‌కు తరలించి పాతిపెట్టారు. ఈనెల 20న మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు మహేశ్ కోసం తీవ్రంగా గాలించి అనుమానితుల కాల్ డాటా సేకరించడంతో నిందితులు భయపడి ఆదివారం రాత్రి మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజారెడ్డి వద్ద లొంగిపోయారు. నిందితులు నేరాన్ని అంగీకరించి మహేశ్‌ను ఏవిధంగా హత్య చేసిందని శవాన్ని పూడ్చివేసిన విషయాలను పోలీసులకు తెలియజేశారు. భూవివాదంలో జోక్యం చేసుకొని తమ ఆస్తిని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నాడని కక్ష పెంచుకొని మహేశ్‌ను అంతం చేసినట్లు ఒప్పుకున్నారు. తాము కబ్జాలో ఉన్న ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయించుకొని కోర్టు ద్వారా స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తుండటంతో మహేశ్‌ను హత్య చేసినట్లు నిందితులు తెలియజేశారు. సోమవారం పోలీసులు తహశీల్దార్‌కు సమాచారం ఇవ్వగా నాయబ్ తహశీల్దార్ సందీప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో శవపంచనామా చేసి డంపింగ్‌యార్డులో తవ్వకాలు చేసి మహేశ్ శవాన్ని వెలికితీశారు. మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి, ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. డాగ్‌స్కాడ్, క్లూస్ టీమ్‌లను రప్పించి ఆధారాల కోసం గాలింపు జరిపారు. శవం పాతిపెట్టి వారం రోజులు కావడంతో కుళ్లి పోగా దుర్వాసన వస్తుండటంతో ఫోరెన్సిక్ బృందంతో డంపింగ్‌యార్డు వద్దనే పోస్టుమార్టమ్ నిర్వహించిన అనంతరం శవాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. మహేశ్ హత్య విషయం సోషల్ మీడియాలో దావానంలా వ్యాపించడంతో డంపింగ్‌యార్డు వద్దకు జనాలు పెద్దసంఖ్యలో వచ్చారు. కాగా పోలీసులు హత్యకు కు ట్రపన్నిన ప్రధాన నిందితులను అరెస్ట్ చేయడంలో ఆలస్యం చేస్తున్నారంటూ ఎదులాబాద్ రోడ్డుపై హతుడి కుటుంబసభ్యులు బైఠాయించి ఆందోళన చేశారు. పోలీసులు చేరుకొని ఆందోళన కారులతో చర్చించి సముదాయించగా సాయంత్రం మాలల స్మశానవాటికలో మహేశ్ అంత్యక్రియలు పూర్తి చేశారు. అయితే మహేశ్ హత్యకు వివాహేతర సంబంధం కూడా కారణమనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈహత్యపై అక్రమ సంబంధమా, రియల్‌ఎస్టేట్ గొడవలా అనే రెండు కోణాల్లో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్లాట్ విషయంలో గొడవ జరిగి మహేశ్‌ను నిందితులు హత్య చేశారని మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి విలేకరులకు తెలియజేశారు. గతంలో టిఆర్‌ఎస్‌పార్టీ నుంచి ఎంపిటిసిగా పనిచేసిన గడ్డం మహేశ్ తరా్వత కాంగ్రెస్‌పార్టీలో చేరి, మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. మహేశ్‌కు భార్యతో గొడవలు జరుగడంతో ఆమె తన పుట్టింటికి వెళ్లి పోగా ఇంట్లో ఒంటిరిగానే ఉంటున్నాడు. ఈకేసులో చిన్నా, ప్రవీణ్‌లను అరెస్ట్ చేశామని వీరికి సహకరించిన మరి కొందరిని విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

**డంపింగ్‌యార్డులో శవం వెలికితీత**

**స్థలం కేసు వివాదమే కారణం: ఎసిపి**

hmda హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్సు, అమీర్‌పేట, హైదరాబాద్-500038.
బహిరంగ ప్రకటన
ప్రణాళికా విభాగం
నం.062305/GHT/LT/U6/HMDA/19012024
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర (మం.), యాదార్‌పల్లి (వెస్ట్) గ్రామం వద్ద ఉన్న 25578.57 చ.మీటర్లు విస్తీర్ణం ఫైల్ నం.062305/GHT/LT/U6/HMDA/19012024 ప్రకారం దేనికైతే డ్రాఫ్ట్ లేఅవుట్ అనుమతి, అంగీకరింపబడిందో దాని సర్వే నం.లు 101/C/1A, 101/C/2, 101/C/1AA, 101/C/3లో దాని ఆమోదింపబడిన డ్రాఫ్ట్ లేఅవుట్ యొక్క చేర్పు/మార్పు కొరకు శ్రీ మర్రి వెంకటరెడ్డి మరియు ఇతరులు దరఖాస్తు దాఖలు చేసారని ఇందుమూలముగా తెలియ జేయడమైనది. అందువలన, యాదార్‌పల్లి (వెస్ట్) గ్రామం, కీసర (మం) మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వద్ద ఉన్న సర్వే నం.లు 101/C/1A, 101/C/2, 101/C/1AA, 101/C/3లో డ్రాఫ్ట్ లేఅవుట్ అనుమతి ఆమోదం పొందిన 25578.57 చ.మీటర్ల విస్తీర్ణం భూమికి సంబంధించి ప్లాట్ యజమానులు/కొనుగోలుదారులు/ఒప్పందపు హోల్డర్లు అంతకుముందే ఆమోదింపబడిన డ్రాఫ్ట్ లేఅవుట్ అనుమతి భూమికి మార్పులు చేయడం గురించి ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి (15) రోజులలోపుగా ఏవైనా వారి అభ్యంతరాలు/సూచనలను రాతపూర్వకంగా ఈ కార్యాలయానికి దాఖలు చేయవచ్చును. నిర్దేశిత వ్యవధిలో ఎటువంటి అభ్యంతరాలు/సూచనలు అందక పోయినట్లయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర (మం), యాదార్‌పల్లి (వెస్ట్) గ్రామం వద్ద సర్వే నం.లు 101/C/1A, 101/C/2, 101/C/1AA, 101/C/3లోని 25578.57 చ.మీటర్ల విస్తీర్ణం ఆమోదింపబడిన డ్రాఫ్ట్ లేఅవుట్ యొక్క రివిజన్ యొక్క అనుమతి కొరకు అభ్యర్థన దరఖాస్తు ఈ కార్యాలయంలో అందుబాటులో ఉన్న మెటీరియల్ పత్రాల ప్రకారం పరిగణింపబడుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
DIPR.No.1051-PP/CL/Advt/1/2024-25, తేది: 24.06.2024 సం/- మెట్రోపాలిటన్ కమిషనర్ తరఫున, డైరెక్టర్ ప్లానింగ్-I, HMDA

వార్త

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్లు లెక్క.

-జాన్సన్

# ప్రకృతితో పరాచకాలొద్దు!


విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ఆస్తి, ప్రాణ నష్టాలకు కారణాలవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తున్నాయి. ఇందుకు తప్పు పట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణాలవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణ వినాశనం వల్ల వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటుతెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెడితే కొండలు తొలచి రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో చేసే నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారత్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి విపరీతంగా పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద అత్యంత వేగంగా కనుమరుగైపోతున్నదని స్పష్టంచేసింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీ లోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. మరొకపక్క అడవుల నరికివేత కార్యక్రమం విపరీతంగా పెరిగిపోయింది. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీకగా ప్రకృతి కూడా తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకేసారి, ఒకే ప్రాంతంలో కుంభవృష్టిగా కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్లతోపాటు భూకంపాలు కూడా తరచుగా చోటు చేసుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టం గురించి చెప్పాల్సిన పనిలేదు. పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలతో ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. మొన్న ఆ మధ్య చైనాలో ప్రకృతి సృష్టించిన విలయం ఇందుకు సజీవ సాక్ష్యంగా చెప్పొచ్చు. ఆర్థికంగానో, సాంకేతికపరంగానో ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ ప్రావిన్స్‌లో 2021లో ఒక్కరోజే ఏకంగా457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లో నది ఉగ్రరూపు దాల్చి ముంచెత్తివేసింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్న, చితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముంబాయి నగరానికి ప్రతి వర్షాకాలంలోనూ వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జనజీవనం స్తంభించిపోతున్నది. అలాగే తుఫాన్ల బారి నుంచి తీర ప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివి సీమలో గతంలో సంభవించిన తుఫాను సిరిధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతం శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. 1993లో మహారాష్ట్రలోని లాథూర్ భూకంపం ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. 2004లో సునామీ, ఇలా ఎన్నో వైపరీత్యాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉత్తరా ఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు ఏ రూపంలో వస్తాయో, భూకంపాలు ఎప్పుడు ముంచు కొస్తాయో చెప్పలేని పరిస్థితి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే వాతావరణంలో అంచనా వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈసారి ఖరీఫ్ ఆశాజనకంగా ఉంటుందని, సకాలంలో వర్షాలు కురుస్తాయని అటు పంచాంగ శాస్త్ర కర్తలు, ఇటు వాతావరణ శాస్త్రజ్ఞులు అందరూ అంచనా లు వేసారు. అందుకు తగ్గట్టుగానే రోహిణికార్తెలో వర్షాలు కురియడంతో చాలా ప్రాంతాల్లో జొన్న, మొక్కజొన్న, వేరుశనగ లాంటి మెట్టపంటలతో పాటు వరి వేసుకునేందుకు నారుమళ్లు కూడా తయారు చేసుకున్నారు. నైరుతి రుతుపవనాలు అదిగో వస్తున్నాయి, ఇదిగో వస్తున్నాయని, కేరళకు వచ్చేశాయంటూ పదేపదే చెప్పారు. అయితే ఏమైందోఏమోకానీ ఆ వర్షాలు అడ్రసు లేకుండాపోయాయి. వానల సంగతి అటుంచి ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. రోహిణికార్తెలో ఉండాల్సిన ఎండలు మృగశిర కార్తెలో విజృంభించాయి. వడగాల్పులతో మరణాలు చోటుచేసుకుంటున్నాయంటే ఉష్ణోగ్రత ఏస్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఏదిఏమైనా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిన తరుణమిది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మానవ జీవనమే ప్రశ్నార్థకంగా మారుతుంది.

వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.



డబ్ల్యు.ఎమర్సన్

ఇరవైయేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే వారే యువకులు.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు



### అవును అది గౌరవ సభ

ఇది గౌరవ సభ అని నూతన శాసనసభ నిరూపించింది. ఆంధ్రప్రదేశ్ కొత్త శాసనసభ కొలువు తీరిన వాతావరణం పరిశీలిస్తే ప్రజాస్వామ్య దేవాలయం ఇంకా పవిత్రంగా నూతన సభలోఉండటం చాలాసంతోషం. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత శాసనసభ్యుడు జగన్మోహన్ రెడ్డిపై సభ చూపిన గౌరవం, మర్యాద గతశాసనసభకు పూర్తి భిన్నంగా ఉంది. గతసభలో ప్రతిపక్ష సభ్యులను వేధించిన విధానం, చంద్రబాబు, సతీమణిని, కుటుంబ సభ్యులను అవమానపరిచిన తీరు మనసులో పెట్టుకొని ప్రస్తుత ప్రతిపక్ష సభ్యులను, జగన్‌ని అవమానపరచడం కానీ, మాటలు, నినాదాలతో ఎటువంటి గలాభా చేయవద్దని చంద్రబాబు తమ సభ్యులకు సూచించడం వారి హుందాతాన్ని ప్రజాస్వామ్యదేశాలయాన్ని గౌరవించడం ఎంతో గొప్ప చర్య.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండ

### రైళ్ల రద్దుతో అవస్థలు

ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలోని వాల్తేరు రైల్వే డివిజన్‌లో వేలాది మంది నిత్యం ప్రయాణించే పేరొందిన రైళ్లను రద్దు చేస్తున్నారు. రైల్వేశాఖ ఆదాయమే ప్రధానమన్నట్టుగా వ్యవహరిస్తోంది. అధిక ఆదాయంవచ్చే వందే భారత్‌రైళ్ల నడపడం పైనే శ్రద్ధ చూపిస్తోంది. దక్షిణ మధ్య రైల్వేకు చెందిన విజయవాడ డివిజన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, భద్రతాపరమైన తనిఖీలు నిర్వహిస్తున్నారంటూ యేడాది కాలంగా సామాన్యులు ప్రయాణించే ప్రసిద్ధ రైళ్లను రద్దు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వపెద్దలు సాధారణ ప్రయాణీకుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పూర్తిస్థాయిలో రైళ్ల నడిచేలా చర్యలు తీసుకోవాలి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

### ఆటోలలో భద్రత ప్రశ్నార్థకం

విద్యార్థులను బడికి చేర్చే ఆటోలలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటోడ్రైవర్ల అత్యాశతల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. ఒక్కొక్క ఆటోలో కనీసం పది నుంచి పన్నెండుమంది విద్యార్థులరు కుక్కేస్తున్నారు. ఆటో సమాచారాన్ని సంబంధిత పాఠశాలలకు తల్లిదండ్రులే అందించాలి. స్కూల్ యజమాన్యాలు, సిబ్బంది కూడా వారి స్కూళ్లకు ఎక్కువ మంది పిల్లలను తీసుకువచ్చే ఆటోలను అనుమతించకూడదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పన్నుల మోత

గత కొంతకాలంగా కేంద్రప్రభుత్వం వారు దాదాపు ప్రతి వస్తువుపై పన్నుల మోత మోగిస్తుండటంతో సామాన్య ప్రజలు బేజారెత్తిపోతున్నారు. ముఖ్యంగా ప్యాక్ చేయని వస్తువులను మినహాయిస్తే ప్యాకింగ్ అయిన ప్రతివస్తువుపై కేంద్రప్రభుత్వం ఎడాపెడా జిఎస్టీ విధిస్తూ సామాన్య ప్రజల అరకొర ఆదాయంపై చాలా తీవ్రస్థాయిలో కొరడా ఝుళిపిస్తుండటంతో వారు దిక్కుతోచనిపరిస్థితులలోకి నెట్టివేయబడుతున్నారు. ఒక విడ్డూరమైన, విచిత్రమైన విషయం ఏమంటే విదేశాలలో సంపన్నులు, ధనవంతులు చెల్లించే పన్నులతో సామాన్యులు అభివృద్ధి సాధిస్తుంటే, మనదేశంలోనేమో సామాన్యుల నుంచి వసూలు అయిన పన్నులతో ధనికులు మరింత సంపన్నులుగా అభివద్ధి చెందుతుండటం కడుశోచనీయం. అంటే మనదేశంలోని సామాన్యుల స్థితిగతులు ఇతరదేశాలతో పోలిస్తే చాలా అధ్వాన్నంగా, కడు దయనీయంగా ఉంటున్నాయి. మన దేశంలో బ్యాంక్‌పాస్ బుక్ తీసుకోవాలన్నా 18శాతం జిఎస్టీ వడ్డన తప్పదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### మాతృభాషపై మక్కువ

నిజాయితీగా మాట్లాడితే మాతృభాష వద్దు అన్నా అందరికీ వస్తుంది. పూర్వంరోజుల్లో బ్రాహ్మణులు పంతుళ్లు, కర్ణాలు ఇళ్లకి వెళ్లి ఎక్కాలు, శతకాలు, వారు సంస్కృతంలో మాట్లాడితే చాలా బాగుంటుందనే భావనతో వారి భాష నేర్చుకోవాల్సిన అవసరం సామాన్య ప్రజలకు పల్లె ప్రజలకు ఉండేది. ఇప్పుడు వాటి అవసరంలేదు. ప్రతిఇంట్లో చదువుకునే వాళ్లు పెరిగినారు. మాతృభాష మాట్లాడగలరు. అనుమానం ఏమీలేదు. లగ్జరీస్ లైఫ్ గడపడానికి ఎదుటి వాళ్లను మోసం చేయడానికి మాత్రమే ఇంగ్లీష్ భాష మాట్లాడడం అవసరం. నిజానికి ఇప్పుడు అవసరమైనది అందరూ మాట్లాడవలసిన భాష హిందీ.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### పెరిగిపోతున్న నేరాలు

ఇటీవల కాలంలో కొన్ని చోట్ల మనదేశంలో నేర ప్రవృత్తి ప్రజలలో పెరగడం ఆందోళనకరం. చిన్నచిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకోవడం లేకపోతే హత్యలు చేయడం, అమ్మాయిలను వేధించడం చూస్తుంటే మనదేశ పరిస్థితి ఇలా కావడం బాధాకరం. రాజకీయ నాయకులు డబ్బులు ఖర్చుపెట్టి, ఎలక్షన్లలో గెలిచి పదవులు పొంది, తిరిగిడబ్బు సంపాదన కొరకే ఆలోచిస్తున్నారు. ఇటువంటి నేరాల మీద ఫోకస్ పెట్టడం లేదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

# పోలీసులకు ప్రాథమిక సూత్రాలు

**చట్టానికి మాత్రమే జవాబు దారులం అన్న ప్రాథమిక సూత్రాన్ని ఎట్టి పరిస్థితులలో విస్మరించకూడదు. అక్రమ అరెస్టులు, మితిమీరిన జోక్యం, చట్టాన్ని దాటి ప్రవర్తించటం లేనప్పుడు పోలీసుల మంచితనాన్ని సమాజం గుర్తిస్తుంది. ప్రభుత్వం చట్టప్రకారం చెప్పే విధులను నిర్వర్తించాలేకానీ చట్టాలను ఉల్లంఘించే విధులు నిర్వర్తించే బాధ్యతను కాదని చెప్పే నైతికత, ధైర్యం ఉన్నప్పుడే రాజకీయ నాయకులు, పాలకులు పోలీసుల పారదర్శకతకు గౌరవం ఇవ్వడమే కాకుండా చట్టాలను వారు కూడా పాటించడం, చట్ట ప్రకారం ప్రభుత్వం నడపడం బాధ్యతగా నిర్వహిస్తారు.**



రావులపాటి సీతారాంరావు

ఎన్నికలు ముగిసిన వేళ పోలీసులు ఒకే ఒక మౌలికసూత్రాన్ని ఆలంబనగా చేసుకొని రాజ్యాంగబద్ధంగా విధులను నిర్వహించడం ఇక నుంచైనా మొదలు పెట్టే ప్రజలు సంతోషిస్తారు. పోలీసుల విధులను గౌరవిస్తూ సహకారం అందించడానికి ప్రయత్నిస్తారు. ఆ ఒక్క మౌలిక సూత్రం ఏమిటంటే పోలీసులు చట్టానికి మాత్రమే జవాబుదారీగా ఉండటమే. అయితే కొందరు మేధావులు 'మరి ప్రభుత్వానికి పోలీసుల జవాబుదారీతనం ఉండదా? అని తెలివిగా అడగవచ్చు. పోలీసులు చెప్పాల్సిన జవాబు 'తప్పకుండా' అని మాత్రమే! ఎందుకంటే ప్రభుత్వాలు చట్టబద్ధంగా ప్రజాస్వామ్యం పరధులలో ప్రజల అభీష్టం మేరకు అంటే ఓటు ద్వారా వచ్చినవే! ప్రభుత్వాలూ చట్టానికి జవాబుదారీగా ఉండక తప్పదు. మరి పోలీసులు చట్టాలను కాదని అక్రమ అరెస్టులు ఎందుకు చేస్తున్నారు? పోలీసులు (కొంతమంది) జవాబుగా ప్రభుత్వం శాసిస్తున్నది. అందుకే సక్రమం అనుకొని ఆ అరెస్టుల్లాంటివి చేస్తున్నాం అని చెబుతున్నారు. ప్రభుత్వం చట్టప్రకారం పోలీసులను శాసిస్తే విధి నిర్వహణలో భాగంగా పోలీసులు చేయక తప్పదు. అలా కాకుండా చట్టపరిధిని అతిక్రమించి శాసనాలను ఉల్లంఘించే చర్యలను వారి స్వలాభం కోసం చేయమంటే చేయడం కుదరదు అని విధుల నిర్వహణలో భాగంగా చెప్పక తప్పదు. పోలీసులు చట్టాలను అమలు చేయడానికి నియమించబడ్డవారు. ఉల్లంఘించడానికి కాదు. ఈ ప్రస్తావనా, విశ్లేషణా ప్రస్తుత పరిస్థితులలో పోలీసులు తమ పరధులు దాటి, చట్ట ఉల్లంఘనకు తలపడ్తుండటం వల్ల చేయక తప్పడం లేదు. వాస్తవాలు, చట్టాలూ, విధులూ అన్నీ ఒక పేజీలో భాగమే! ఆ పేజీనే పోలీసులు పదేపదే గుర్తు చేసుకోవాలి. సుప్రీంకోర్టు 2024 ( మే నెలలో ప్రజల 'స్వేచ్ఛకు సంబంధించి కీలకమైన తీర్పులు ఇచ్చింది. మొదటగా ఒక తీర్పును పరిగణనలోకి తీసుకున్నప్పుడు ముద్దాయిని కస్టడీలోకి, చార్జిషీటు వేయకమునుపు కొన్ని క్రిమినల్ కేసులలో తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్ట పరిచింది. కింది కోర్టులు ఈ జడ్జిమెంటులోని డైరెక్టివ్‌ను ఆచరిస్తే, నిజంగా కేసులు దర్యాప్తు చేసే పోలీసులకు పెద్ద ఊరట లభిస్తుంది. అరెస్టు రాద్ధాంతాన్ని సృష్టించే రాజకీయ నాయకుల నోళ్లకు తాళాలు వేసినట్లు అవుతుంది. ప్రతి ముద్దాయినీ అరెస్టు చేసే అవసరం లేదన్న ప్రాథమిక సూత్రం నిజాయితీగా పోలీసులు ఆచరిస్తే సగం బెడద తగ్గుతుంది. ప్రజలు పోలీసులతో సన్నిహితంగా మెలిగే అవకాశాలు మెండవుతాయి. పోలీసులు చట్టాన్ని అమలుపరుస్తుండటం కేవలం ప్రజల రక్షణ కోసమే. ముద్దాయి శిక్షించబడేంతవరకూ, అమాయకుడిగానే పరిగణించక తప్పదని చట్టం చెబుతున్నది. రెండవ తీర్పు అరెస్టు ముందుకు రాతపూర్వకంగా ఎందుకు అరెస్టు చేయవలసి వస్తున్నదో కారణాలు అరెస్టు చేయబడు





తున్న వ్యక్తికి తెలపాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 22ను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించడం జరిగింది. పిఎంఎల్ఎ (ప్రివెంషన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్)కు సంబంధించిన ఈ తీర్పులో ఈ నిబంధన స్పష్టపరచబడి ఉంది. ఆర్టికల్ 22(1) ప్రకారం అరెస్టు చేయబడ్డ వ్యక్తి అరెస్టుకు కారణాలు కస్టడీ ముందుకానీ తర్వాత కానీ తెలపక తప్పదు. చార్జిషీట్ వేసేటప్పుడు ముద్దాయిని కోర్టులో హాజరు పర్చాల్సిన అవసరం లేదని కూడా చట్టాలు చెబుతున్నాయి. పోలీసులతో ప్రజలకు కానీ, పోలీసులకు ప్రభుత్వాలతో కానీ పేచీ వచ్చేది ఈ అరెస్టుల మూలంగానే అని చెప్పక తప్పదు. అక్రమ అరెస్టులు ఎవరో చెప్పారని, ఎవరినో సంతోషపర్చడానికో పోలీసులు తలపెట్టే పోలీసుల వృత్తి ధర్మాన్ని అతిక్రమించినట్లే. కేవలం ప్రజలను ఇబ్బంది పెట్టడానికి పోలీసులు అన్న భావనను తొలగించాల్సిన అవసరం పోలీసు శాఖకుఉంది. పోలీసులు 'రక్షకులు' మానత్రమే అన్నఆలోచనను వారి నడవడిక ద్వారా, చేతల ద్వారా చట్టప్రకారం విధులు నిర్వర్తించడం ద్వారా, ప్రజలకు బలం కలిగించే అవకాశాన్ని, వారికి దగ్గరయ్యే అవకాశాన్ని పోలీసులు వృత్తి ధర్మాన్ని చట్టాలనూ మర్చిపోవడం వల్ల కోల్పోతున్నారు. సంఘంలో చట్టాలను కఠినంగా పోలీసులు కేవలం 10శాతం మంది వ్యక్తుల మీద మాత్రమే అమలు పర్చాల్సిన అవశ్యకత ఉంది. మిగతా 90 శాతం ప్రజలకు పోలీసులతో సంబంధాలు కేవలం నామమాత్రంగానే ఉంటాయి. చిన్న చిన్న పెట్టీ కేసులలో మరీ కఠినంగా వ్యవహరించడం ఈనాటి సమాజం హర్షించదు. వారిలో చాలా మందికి చట్టాలు ఏమిటో, ఏవిధంగా వాటిని పోలీసులు అమలు పర్చాలనో, విద్యాబుద్ధులు నేర్చుకోవడం వల్ల తెలుసుకోగలుగుతున్నారు. అందుకే పోలీసుల ప్రవర్తనను నిశితంగా పరిశీలించడమేగాకుండా విచక్షణారహితంగా పోలీసులు ప్రవర్తిస్తే గర్హిస్తున్నారు. పోలీసులు ఆ విషయాన్ని గమనంలోకి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు మేలు చేసేపోలీసు వ్యవస్థగా మారాలంటే పోలీసులు విధాయకంగా కొన్నినిబంధనలను పాటించక తప్పదు. స్నేహపూర్వకంగా పోలీసు స్టేషన్‌కు వచ్చేవారితో మెలగడం చాలా అవసరం. ఫ్రెండ్లీ పోలీసు అనిమాటల్లో చెప్పడంకాదు చేతల్లోచూపాలి. సివిల్ తగాదాల్లో, ఆస్తుల తగాదాల్లో తలదూర్చటం కూడదని చట్టాలు చెబుతున్నాయి. అలాంటి తగాదాలు శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రమాదం ఉన్నప్పుడే జోక్యం చేసుకోవాలి. ప్రస్తుతం పోలీసుల అనవసర జోక్యం (అనేక కారణాల వల్ల) వారికి చెడ్డపేరు తెస్తుంది. చట్టానికి మాత్రమే జవాబు దారులం అన్న ప్రాథమిక సూత్రాన్ని ఎట్టి పరిస్థితులలో విస్మరించకూడదు. అక్రమ అరెస్టులు, మితిమీరిన జోక్యం, చట్టాన్ని దాటి ప్రవర్తించటం లేనప్పుడు పోలీసుల మంచితనాన్ని సమాజం గుర్తిస్తుంది. ప్రభుత్వం చట్టప్రకారం చెప్పే విధులను నిర్వర్తించాలేకానీ చట్టాలను ఉల్లంఘించే విధులు నిర్వర్తించే బాధ్యతను కాదని చెప్పే నైతికత, ధైర్యం ఉన్నప్పుడే రాజకీయ నాయకులు, పాలకులు పోలీసుల పారదర్శకతకు గౌరవం ఇవ్వడమే కాకుండా చట్టాలను వారు కూడా పాటించడం, చట్ట ప్రకారం ప్రభుత్వం నడపడం బాధ్యతగా నిర్వహిస్తారు. •

# రుణమాఫీతో రైతులంతా సాఫీ



సాదం వెంకట్

ఎవరన్నా మంచి పని చేస్తే ఆ రుణం తీర్చలేంది అంటాం. అర చేతిలోకూర పెడితే ఆరునెలలు గుర్తు ఉంటది అంటారు. కూరకే ఆరు నెలలు గుర్తు పెట్టుకుంటే అధికారం అనే మహా అవకాశం ఇచ్చిన రైతుల రుణమాఫి 66 లక్షలనుంచి 26 లక్షలకు కుదించాలనుకోవటం, అసమంజస అడ్డంకులు రేషన్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు పెట్టాలనుకుంటేఎలా? వ్యతిరేకతను అనుకూలం చేసుకోవడమే జీవితం. పాలన వ్యవస్థ కూడా అంతే. అలా చేస్తే మీ పురోగమనాన్ని చేతులారా తిరోగమానపర్చన్నట్లే వ్యతిరేకతకు స్వాగతం పలికినట్లే. హామీలు వాగ్దానాల వల్ల అందనత అధికారాన్ని ఇస్తే ఎక్కినా తొక్కుతాము అంటే చరిత్ర క్షమించని దాఖలాలే ఎక్కువ. కొంత వెనుకా ముందుఅంతే. పెడతానంటే ఆశ కొడతానంటే భయం అనే చందంగా రుణమాఫీ చేస్తారనే ఆశతో సగానికి సగం తగ్గిస్తారనే భయంతో రుణమాఫీ కోసం అన్నదాతలు కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ తీరు గందరగోళ అగమ్యగోచరంగా ఉంది. ప్రభుత్వం రుణమాఫీ కోసం అధికారులతో రివ్యూ మీటింగుల కన్నా నేరుగా ప్రజల నుంచే తెలుసుకోవడం మంచిది. ఎన్నికల ప్రచారంలో అధికారానికి వచ్చే నెల రోజులు ముందు వరకు కాంగ్రెస్ ఈ రోజే రుణం తీసుకోండి అధికారానికి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ ఆరు గ్యారంటీలు కాకుండా 130కిపైగా ప్రజలకు హామీలిచ్చారు. వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంది. ప్రజల్లోకి ఆశలు రేకెత్తించింది. ఆరు నెలలు అయినా మోక్షం లేకపోవడంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు. దానికి ప్రభుత్వం ఎన్నికలు రావడం తదితర కారణాలు చెబుతుంది. ఈ ఆరు గ్యారంటీలు కాకనే 130 హామీలు ఇచ్చారు. నేడు ప్రధానంగా రైతుల్లో వ్యవసాయ రుణమాఫీ గురించి విపరీతంగా చర్చ జరుగుతుంది. ఎప్పుడెప్పుడా అని రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫి చేసేందుకు ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నట్లు కనిపిస్తుంది. వాస్తవానికి ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్న





మాట కూడా వాస్తవమే. రైతు రుణమాఫీలో కొన్ని లోటు పాట్లు ఉన్నది వాస్తవమే. ఉద్యోగులకు, టాక్స్ పేయర్స్‌కి భూస్వాములకు, ఎమ్మెల్యే, ఎంపిల తదితరులకు రద్దు చేయడం సమంసజమే. ప్రభుత్వ ఖజానాలో డబ్బులేదు కనుక ఐదు ఎకరాల నిబంధన పెడితే కూడా పెట్టండి. కానీ పనిలో పనిగా రేషన్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం ఉండాలని సవాలక్ష సాంకేతిక కారణాలు చూపడం సమంజసం కాదు. పేదరికమే ప్రధాన నిబంధనగా ఐదు ఎకరాల భూమి క్రైటీరియగా తీసుకుని రుణమాఫీ చేయాలి. రుణమాఫీ చేస్తేనే రైతులు ఆర్థికంగా సాఫీ అవుతారు. ప్రభుత్వానికి సహకరిస్తారు. ఎన్నికల ముందు నోటికొచ్చిన హామీలు ఇచ్చి అమలు చేయకపోతే సమంజసంగా ఉండదు. కానీ రేషన్‌కార్డు పట్టాదారు పాసుపుస్తకం ఉన్నోళ్లకే ఇస్తాం అనడం వ్యతిరేక చర్య అవుతుంది. పెడితే ఐదు ఎకరాలు నిబంధన పెట్టండి. దానితో పేదరికమే గీటురాయిగా ఉంటుంది. ఇంకా ఏ నిబంధనలు అవసరం లేదు. రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకొని ఆరు నెలలు అవుతుంది. అవి ఇవ్వకుండా ఆ కార్డు కావాలని నిబంధన ఎలా పెడతారు. ఇది ఎలా ఉంది అంటే వ్యాపారాల్లో ప్రకటనలో పెద్ద ఆడ్ ఇచ్చి చిన్నగా టర్మ్స్ అండ్ కండిషన్స్ ఆప్లై అన్నట్టుగా ఉంది. ఈ నిబంధనల తీరు పేదరికం ఆధారంగా ఐదు, ఆరు ఎకరాలు నిబంధన పెట్టొచ్చు. మొన్నటిదాకా కెసిఆర్ 66 లక్షలాది మందికి ఏ నిబంధనలేకుండా ఇచ్చారు. దాన్ని సగానికిపైగా కుదించుతానంటే ప్రతిపక్షాలు దుమ్ము ఎత్తిపోస్తాయి. రైతుల్లో కాంగ్రెస్ వ్యతిరేకత మూట కట్టుకుంటుంది. ఈ నిబంధనలు పెట్టి సగానికిపైగా రుణమాఫీ ఇవ్వమని ఓటు అడగలేదుగా అని పౌరసమాజం నుండి ప్రశ్నలు ఎదుర్కోవాల్సివస్తోంది. 1980 తర్వాత ప్రాంతీయ పార్టీల హవా పెరిగింది. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీల స్థాయికి కుదించబడ్డాయి. దాంతో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాల శకం ఏర్పడింది. అక్కడ స్థానం సంపాదించుకోవడం కోసం ప్రాంతీయ పార్టీలు ఒకరికిమించి ఒకరు ప్రజలను ఆకర్షించడం కోసం వాగ్దానాలు చేస్తుంటారు. సహజంగా ప్రజలు హామీలకు ఆకర్షితులై ఓట్లువేస్తుంటారు. కాంగ్రెస్ రుణమాఫీ అందులో భాగమే. ఇంతకుముందు కాంగ్రెస్‌కి కమ్యూనిస్టులు ఇతర చిన్నచితక పార్టీలు నామమాత్రపు పోటీ ఉండేది. అందుకే కాంగ్రెస్ సుదీర్ఘకాలం అధికారంలో ఉంది. వాగ్దానాలు హద్దుమీరి అమలు చేయలేనిస్థితికి పార్టీలు దిగజారుతున్నాయి. అందువల్ల చెప్పింది ఒకటి చేసేది మరొకటి అనే స్థితికి నెట్టబడుతున్నాయి. •

# ఆ సమస్యల చీకటి జీవోకు మూడేళ్లు!

దాసరి శంకర్

రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసమని ఉద్యోగులు ఉపాధ్యాయుల కేటాయింపులో భాగంగా గత ప్రభుత్వం ఆగమేఘాల మీద డిసెంబరు 6-2021 సంవత్సరంలో రాష్ట్రపతి ఉత్తర్వులు 317వ జీవోను తేవడం జరిగింది. నూతన జోన్ల విభజనలో భాగంగా స్థానికత అనే అంశాన్ని మర్చిపోయి కేవలం సీనియార్టీకి పెద్దపీట వేసి అనేక సమస్యలను కేంద్ర బిందువుగా తయారు చేసుకుంది అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం. ఏ స్థానికత కోసమైతే ఏ ఉద్యోగాల కోసమైతే నీళ్లు, నిధులు నియామకాల కోసం 60 యేళ్ల సుదీర్ఘపోరాటంతో అలసిపోయిన తెలంగాణ ప్రజానీకానికి అప్పటి కాంగ్రెస్ కేంద్రప్రభుత్వం నుంచి శుభవార్తఅందించి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది. ఇకనైనా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగుల జీవితాలు మారుతాయి అనే ఆశతో తెలంగాణ ఉద్యమ సమయంలో భాగంగా తెలంగాణ సకలజనుల సమ్మె సైరన్, పెన్‌డౌన్, అనేక కార్యక్రమాలు చేసిన ఉద్యోగులకు బిఆర్ఎస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది. 317వ జీవోతో ఉద్యోగులను నమ్మించి వెనక నుండి జీవితంలో ఊహించని వెన్నుపోటు పొడిచింది. ఎవరి స్థానంలో వారు ఉండి సాఫీగా ఉద్యోగం చేసుకుంటున్న క్రమంలో ఆ రోజు రాత్రికిరాత్రే నూతనజోన్ల విభజనుల పేరుతో ఉద్యోగుల మొబైల్ నెంబర్‌కి ఆర్డర్ కాపీలను రాత్రికిరాత్రే సిద్ధం చేసి బదలీల ఆర్డర్ కాపీలను పంపివ్వడం తెలంగాణలోని ఉద్యోగ లోకమంతా ఒకేసారిగా ఉలికిపడింది. 317 చీకటి జీవోను గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకురావడంతో అన్యాయంగా మా స్థానికతను మేము జీవితాంతం కోల్పోవాల్సిందేమోనని కొంత మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మనస్థాపంతో అకాల మరణం చెందారు. గత ప్రభుత్వ పాలకుల వల్ల 317 జీవోతో అనేక మంది ఉద్యోగులు వందల కిలోమీటర్ల దూరప్రాంతాలకు వెళ్లవలసి వచ్చింది. ఈ జీవోవల్ల బాధిత ఉద్యోగుల బతుకులు చీకటిగా మారాయి. అందుకే ఇప్పటికీ ఈ 317 జీవోను చీకటి జీవోగానే పిలుస్తున్నారు. ఆనాడు ఈ 317 జీవో రావడం వలన ఉద్యోగులు ఒక చోట, కుటుంబ సభ్యులు మరొక్క చోట, గుట్టకొక్కరు, పుట్టకొక్కరైనారు. అయినప్పటికీ బాధిత ఉద్యోగులం ప్రభుత్వ పేరును నిలబెట్టడం కోసం అనేక పథకాలు అమలుపరచడంలో భాగంగా కృషి చేశారు. 317 జీవో రావడంతో మేము మనోధైర్యానికి గురికాకుండా కుటుంబాలను విడిచిపెట్టి మరీ, ఉద్యోగ నిమిత్తం ప్రతిరోజు వందల కిలోమీటర్ల మేరకు సుదీర్ఘప్రాంతాలకు నిత్యం ప్రయాణం చేసి ఉద్యోగాన్ని కాపాడుకుంటున్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఇప్పటివరకు నిత్యం ప్రయాణం చేయడం ద్వారా శారీరక, మానసిక, సమస్యలతో బాధపడుతూ బలవంతంగా విధులను నిర్వహిస్తున్నారు. ఈ 317 జీవో వలన వేలాది ప్రభుత్వ ఉద్యోగులు స్థానికతను కోల్పోవడాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ 317 జీవో సమస్యను పరిష్కరిస్తామని 2023 సంవత్సరంలో జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికల సమయంలో వారి ఎన్నికల





మేనిఫెస్టోలో పొందుపర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి మీ స్థానికతను మీకు కల్పిస్తామని హామీ ఇవ్వడం వల్ల 317 జీవో బాధిత ఉద్యోగులు వారి వంతుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మద్దతు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం 317 జీవో సవరించడానికి ముగ్గురు రాష్ట్ర మంత్రులతో కూడిన ఒక సబ్ కమిటీని నియమించి నూతన వెబ్‌పోర్టల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా వెబ్‌పోర్టల్‌ను క్రియేట్ చేయడం వలన బాధిత ఉద్యోగులలో ఆశలు చిగురించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక 317 జీవోను ఉద్యోగులను ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని ఉద్యోగుల్లో ఆనందం స్పష్టంగా కనబడుతుంది. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బాధిత ఉద్యోగులకు స్థానికతను కల్పించాలని సబ్ కమిటీ పలుమార్లు సమావేశమై తీర్మానం చేసుకొని ఒక నూతన వెబ్‌పోర్టల్ ఏర్పాటు చేసి బాధిత ఉద్యోగుల నుండి ఈ నెల 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించుకోవాలని కోరడం జరిగింది. ఆ వెబ్‌పోర్టల్ ద్వారా ఉద్యోగుల నుండి అప్లికేషన్లను తీసుకోవడం కోసం ఆ వెబ్ పోర్టల్‌లో గ్రౌండ్‌లో మెడికల్, స్పౌజ్, మ్యూచువల్, అదర్స్ అనే ఆప్షన్‌తోపాటు స్థానికత అనే ఆప్షన్ పొందుపరిచారు. స్థానికత అనేఆప్షన్‌లో ఉద్యోగి ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు ఎక్కడ చదువుకొని ఉంటే ఆ జిల్లా, ఆజోన్, ఆ మల్టీజోన్, కిందికి వస్తారని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒకపక్క ఈ ప్రక్రియ అంత జరుగుతున్నప్పటికీ మరోపక్క అన్ని శాఖలలో సాధారణ బదలీలు చేపట్టాలనే కొత్త అంశం తెరమీదికి కొన్ని ఉద్యోగసంఘాల నాయకులు, కొన్ని శాఖల లీడర్‌లుతీసుకురావడం వలన 317జీవో బాధిత ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. 317వ జీవోను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్న క్రమంలో 317జీవో బాధిత ఉద్యోగుల మీద విషంచిమ్మడానికి కొంతమంది ఉద్యోగ సంఘాల లీడర్లు కొన్నిశాఖల యూనియన్ నాయకులు, సాధారణ బదలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు. ఇలా ప్రభుత్వాన్ని ఒత్తిడిచేయడం వలన విద్యాశాఖలో, మొదటిసారిగా ఉపాధ్యాయుల్లో ఇప్పటికే సాధారణ బదలీలు చేపట్టారు. ఉపాధ్యాయుల్లో కూడా 317వ జీవో స్థానికత సమస్య ఇప్పటికీ అలాగే ఉన్నప్పటికీ కూడా కొంత మందిగుర్తింపు కలిగిన ఉద్యోగసంఘాల లీడర్లవల్లప్రభుత్వం విద్యాశాఖలో సాధారణ బదలీలు చేపట్టడం బాధాకరం, కొంతమంది ఉద్యోగ సంఘాల లీడర్లు సాధారణ బదలీలు వెంటనే చేపట్టాలని ప్రతిరోజూ రాష్ట్ర సచివాలయానికి పరుగులు పెడుతున్నారు. ప్రభుత్వం అన్ని శాఖలలో సాధారణ బదలీలు కొంత సమయం వరకు వేచి ఉండి, ముందుగా 317వ జీవోను పరిష్కరించి బాధిత ఉద్యోగులందరికి తిరిగి స్థానికతను కల్పించినట్లయితే ప్రస్తుతంరాష్ట్రంలో ఉన్న ఖాళీలను 317వ జీవో బాధిత ఉద్యోగులతో భర్తీ చేసినట్లయితే బాధిత ఉద్యోగులందరికీ తగిన న్యాయం జరుగుతుందని బాధిత ఉద్యోగులందరూ కోరుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం 317వ జీవో బాధిత ఉద్యోగుల సమస్యను గుర్తించి త్వరలోనే బాధిత ఉద్యోగులకూ సొంత జిల్లాలకు, సొంత జోన్లకు సొంత మల్టీజోన్లకు బదలీ చేసిన తర్వాతే అన్ని శాఖలలో సాధారణ బదలీలు చేపట్టాలి. ఒకవేళ ప్రభుత్వం సాధారణ బదలీలు చేపట్టినట్లయితే 317వ జీవోతో బదలీపై వెళ్లిన ప్రస్తుతం ఉన్న ఆఖాళీలు దక్కకుండాపోతాయని జీవో బాధిత ఉద్యోగలందరూ భయాందోళన చెందుతున్నారు. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# శక్తిమంతమైన పార్టీగా బిజెడి



## రాజ్యసభ సభ్యులతో ఒడిశా మాజీ సిఎం

**భువనేశ్వర్,జూన్ 24:** రాజ్యసభలో పటిష్టమైన శక్తివంతమైన పార్టీగా కొనసాగాలని మనం ఎవ్వరికీ మద్దతు ఇవ్వవద్దని ఒడిశా మాజీ సిఎం నవీన్ పట్నాయక్ తన ఎంపిలకు ఉద్బోధించారు. పార్టీనుంచి కొనసాగుతున్న తొమ్మిది మంది రాజ్యసభ ఎంపిలతో ఆయన సోమవారం సమావేశం అయ్యారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో మనం శక్తివంతమైన బిజెడి ఎంపిలుగా కొనసాగాలని ఆయన సూచించారు. సమావేశాలు ఈనెల 27వ తేదీనుంచి ప్రారంభం కానున్నాయి. సమావేశంలో పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్రప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చే అంశాలను ఎక్కువ ప్రస్తావించాలని సూచించారు. సమావేశం తర్వాత ఎంపి సస్మిత్‌పాత్రా మాట్లాడుతూ బిజెడి ఎంపిలు ఈసారి కేవలం అంశాలపై మాట్లాడటమే కాకుండా అవసరమైతే బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై ఒడిశా ప్రయోజనాలు నిర్లక్ష్యంచేస్తే పోరాటంచేస్తామని చెప్పారు. ఒడిశాకు ప్రత్యేక హోదా ఇవ్వాలన్న డిమాండ్‌తోపాటు మొబైల్ కనెక్టివిటీ సామర్థ్యం పెంచడం, బ్యాంకు శాఖలు ఎక్కువగా లేకపోవడం వంటి వాటిని లేవనెత్తాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే బొగ్గుపై ఇచ్చే రాయల్టీని సమీక్షించాలని, గత పదేళ్లుగా ఒకే రాయల్టీ కొనసాగుతోందని, దీనివల్ల రాష్ట్రానికి భారీ నష్టం కలుగుతోందని చట్టపరంగా వచ్చే వాటాను సాధించుకోలేకపోతున్నామని చెప్పారు.

పార్లమెంటులో ఒడిశా ప్రజల హక్కుల పరిరక్షణకు పోరాటంచేసే శక్తివంతమైన పార్టీగా బిజెడి సభ్యులు కొనసాగాలని నవీన్ పట్నాయక్ సూచించారని సస్మిత్ పాత్రా చెప్పారు. బిజెడి గతంలో కొనసాగించిన వైఖరినే ఇపుడు కూడా కొనసాగిస్తుందని, బిజెపిఆధ్వర్యంలోని ప్రభుత్వానికి ఇకపై ఎలాంటి మద్దతు ఉండదని కేవలం ప్రతిపక్షంగా మాత్రమే కొనసాగుతామని చెప్పారు. ఒడిశా ప్రయోజనాలకోసం ఏస్థాయికయినా వెళతామన్నారు. బిజెపికి మద్దతిచ్చే ప్రశ్నేలేదని బిజెడి అధ్యక్షుడు పటిష్టమైన శక్తివంతమైన ప్రతిపక్షంగా కొనసాగాలనే సూచించారన్నారు. ఒడిశా డిమాండ్లను నిర్లక్ష్యంచేస్తే ఖచ్చితంగా పోరాడతామని చెప్పారు. రాజ్యసభలో బిజెడికి తొమ్మిది మంది ఎంపిలున్నారు. అయితే ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కస్థానం కూడా సాధించలేకపోయింది. 1997లో పార్టీ ఆవిర్భవించిన తర్వాత మొట్టమొదటిసారి పార్టీ భారీ నష్టం చవిచూసింది.

రాష్ట్రంలో కూడా బిజెడి అధికారం కోల్పోయింది. 24ఏళ్ల బిజెడి పాలనను ఈసారి బిజెపి చేజిక్కించుకుంది. గడచిన కొన్నేళ్లుగా బిజెడి పార్లమెంటులో కొన్ని అంశాలపై బిజెపికి మద్దతివ్వలేదు. అయితే 2019, 2024లో అశ్వినివైష్ణవ్ రాజ్యసభకు ఎన్నికయ్యేందుకు మాత్రం సహకరించింది. మెజార్టీ మార్కుకు అదనంగా నాలుగు సీట్లు గెలుచుకున్నదని అసెంబ్లీలోప్రభుత్వం ఏర్పాటుచేసిన బిజెపి కేంద్రంలోకూడా సొంతంగా మెజార్టీలేదని అందువల్ల మనం మరింత సమైక్యంగా కష్టపడి పనిచేయాలని పార్టీని మరింతశక్తివంతంచేయాలని కోరారు.

## 10 రోజులు నీళ్లతో ప్రాణాలు కాపాడుకొని..!

### శాంతాక్రజ్ పర్వతాల్లో నడవడానికి వెళ్లి దారితప్పాడు

**న్యూయార్క్, జూన్ 24:** సరదాగా మూడు గంటలపాటు హైకింగ్‌కు (కొండల్లో నడవటం) వెళదామనుకొని బయల్దేరాడు ఆ వ్యక్తి. కానీ, అతడి టైమ్ బాగోలేదు.. మార్గం తప్పాడు. తిరిగి అతడు ఆ పర్వతాల నుంచి బయటకు రావడానికి 10 రోజులు పట్టింది. రోజుకు కొంత నీరు, అక్కడక్కడా దొరికే వైల్డ్ బెర్రీలతో మాత్రమే ప్రాణాలు నిలుపుకొన్నాడు. అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన లూకాస్ మెక్లిష్ అనే వ్యక్తి ఈ నెల 11న సరదాగా ది శాంటక్రజ్ పర్వతాలపైకి ఓ మూడుగంటలపాటు హైకింగ్‌కు వెళదామనుకొన్నాడు. అతడు కొద్దిసేపు నడిచాక దారి తప్పాడు. ముఖ్యంగా ఆ మార్గంలో ఉండాల్సిన గుర్తులు కార్చిచ్చు కారణంగా ధ్వంసమయ్యాయి. దీంతో అతడు తీవ్ర గందరగోళానికి గురయ్యాడు. అతడి కుటుంబసభ్యులు ఈ నెల 16 వరకు ఎదురుచూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన మెక్లిష్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కొన్ని రోజులపాటు గాలించినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో గత వారం పలు డ్రోన్ల సాయంతో గాలింపు చేపట్టారు. అతడు పురాతన బిగ్ బేసిన్ రెడ్‌ఉడ్ స్టేట్ పార్క్‌లో చిక్కుకుపోయినట్లు గుర్తించారు. అత్యంత నీరసంగా ఉన్న పరిస్థితుల్లో అతడిని రక్షించారు. అమెరికాలోని ఇలాంటి చిక్కడి అడవుల్లో తప్పిపోతే ప్రాణాలతో బయటపడటం చాలా కష్టం.

## ఫుట్ పాత్ ఆక్రమణలను అధికారులు ఎందుకు పట్టించుకోరు?



### ముంబయి అధికార యంత్రాంగంపై హైకోర్టు చురకలు

**ముంబయి, జూన్ 24:** ప్రధానమంత్రి ఇతర ప్రముఖులు వచ్చే సమయంలో ఆ ఒక్కరోజు పర్యటనకోసం ఫుట్‌పాత్‌లు, మార్కెట్‌వీధులు అన్నీ ఖాళీచేయించే అధికారులు ప్రతినిత్యం అలా ఎందుకు చేయరని బాంబే హైకోర్టు చురకలువేసింది. స్పష్టంగా నిర్జనంగా ఉన్న ఫుట్‌పాత్‌పై సురక్షితంగా నడిచేవిధంగా చేయడం ప్రజలకున్న ప్రాథమిక హక్కు అని రాష్ట్ర అధికారులు విధిగా ఈ ఏర్పాట్లుచేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్‌జస్టిస్‌లు ఎంఎస్ సోనక్, కమల్‌ఖాతాలు పేర్కొన్నారు. అలాగే అనధికారిక హాకర్లు ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తున్నారని, నగరంలో ఈ విధానంపై అధికారులు ఎందుకు స్పందించరని న్యాయమూర్తులుప్రశ్నించారు. గత ఏడాది హైకోర్టు సువోమోటోగా దాఖలయిన పిటిషన్‌ను స్వీకరించింది. అక్రమంగా, అనధికారికంగా ఫుట్‌పాత్‌లను హాకర్లు, వెండార్లు నగరంలో ఆక్రమిస్తుండటంపై పిటిషన్ దాఖలయినసంగతి తెలిసిందే. సోమవారం బెంచ్ పిటిషన్ విచారణలోన్యాయమూర్తులు స్పందిస్తూ ఈ సమస్య తీవ్రమైనదని తెలుసునని, రాష్ట్ర ఇతర ఉన్నతాధికారులు స్థానిక మునిసిపల్ అధికారులు అలా వదిలివేస్తే సమస్య మరింత తీవ్రం అవుతుందని, అందువల్లనే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి లేదా మరికొందరు వివిఐపిలు వస్తున్న సమయంలో వీధులు, ఫుట్‌పాత్‌లను వెంటనే ఖాళీచేయిస్తారని, వారున్నంతంసేపు రోడ్లపై ఈగలు కూడా తిరగనీయనంతగా బందోబస్తు ఉంటుందని, అప్పుడు చేయగలిగిన అధికారులు ప్రతినిత్యం ఎందుకు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రజలు పన్నులు చెల్లించేవారని వారికి నడిచేందుకు సరైన ఫుట్‌పాత్, నడిచేందుకు రక్షణపూర్వక వాతావరణం ఉండాలని సూచించారు. బృహన్‌ముంబయి మున్సిపల్‌కార్పొరేషన్ తరపున సీనియర్ కౌన్సెల్‌ఎస్‌యు కాందార్ వాదనలు వినిపించారు.

ఒక నిర్దిష్ట ప్రణాళికప్రకారం చర్యలు తీసుకుంటున్నారరని, వెండార్లు, హాకర్లను ఖాళీచేయించినా మళ్లీ అక్కడికే వస్తున్నారన్నారు. అందుకోసమే ఇపుడు బిఎంసి అండర్‌గ్రౌండ్ మార్కెట్లు ఏర్పాటుకు యోచిస్తోందన్నారు. బెంచ్ ఈవివరణపై స్పందిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ ఈసమస్యను అండర్‌గ్రౌండ్‌లో సమాధి చేస్తున్నదన్నారు. అలాగే వెండార్లు, హాకర్లపై విధిస్తున్న జరిమానా సహేతుకంగా లేదని, రోజువారి వారి విక్రయాలు ఎక్కువే ఉంటాయని, అందుకు తగినట్లుగా జరిమానా వేయాలని సూచించారు.

చిన్న మొత్తాలు వారికిలెక్కలేదని, జరిమానా చెల్లించి మళ్లీ వ్యాపారాలు చేస్తారన్నారు. ఇలాంటి హాకర్లు, వెండార్ల డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని ఒకసారి ఖాళీచేసిన తర్వాత మళ్లీ ఆప్రాంతానికి రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలనిసూచించారు. తదుపరి విచారణను జులై నెల 22వ తేదీ కొనసాగిస్తామని బెంచ్ వాయిదా వేసింది.

## పన్నారైతుకు దొరికిన రూ.25 లక్షల వజ్రం!

**భోపాల్, జూన్ 24 :** వజ్రాలకు ప్రఖ్యాతి గాంచిన మధ్యప్రదేశ్‌లోని పన్నాలో ఓ రైతుకు తాను లీజు తీసుకున్న గనిలో విలువైన వజ్రం దొరికింది. రాత్రికి రాత్రి రూ.25 లక్షలు కలిసిరావడంతో ఆ రైతు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పట్టి బజారియా గ్రామానికి చెందిన దేశ్‌రాజ్ అనే రైతుకు లీజుకు తీసుకున్న గనిలో 6.65 క్యారెట్ల ఈ డైమండ్ దొరికింది. వెంటనే ఆ వజ్రాన్ని పన్నా డైమండ్ ఆఫీసులో దేశరాజ్ డిపాజిట్ చేశాడు.

త్వరలో జరగనున్న వజ్రాల వేలంలో దీనిని ఉంచుతామని పన్నా డైమండ్ ఆఫీసుల అధికారులు తెలిపారు. వేలంలో ఈ వజ్రం సుమారు రూ.25 లక్షల వరకు పలుకుతుందని అంచనా వేశారు.

## బెండ రూ.650, కాకర రూ.1000




### బ్రిటన్‌లో కూరగాయల ధరలు

**లండన్, జూన్ 24:** కాకరకాయలు కేజీ రూ.1000, బెండకాయలు కేజీ రూ.650, ఆరు ఆల్ఫోన్సో మామిడికాయలు రూ.2,400.. ఈ ధరలు వింటుంటే గుండె హడలిపోతుందా? రేట్లు ఇలా మండిపోతుంటే తినేది ఎలా అని భయమేస్తుంది కదా? ప్రస్తుతం భారత్‌లోనూ నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నా ఈ పరిస్థితి ఉన్నది మాత్రం బ్రిటన్‌లోని భారతీయ స్టోర్స్‌లో. ఢిల్లీకి చెందిన చావి అగర్వాల్ ప్రస్తుతం లండన్‌లో నివసిస్తున్నారు. ఇండియన్ స్టోర్స్‌లో ఉన్న ధరలు చూసి, ఆమె ఆశ్చర్యపోయారు. ఒక స్టోర్‌లో సరుకుల రేట్లు చూపిస్తూ ఇన్‌స్టాగ్రాంలో ఒక వీడియో పోస్టు చేశారు. లేస్ మాజిక్ మసాలా ప్యాక్ భారత్‌లో రూ.20 ఉంటుందని, కానీ లండన్‌లో మాత్రం దాని ఖరీదు రూ.95గా ఉందని చెప్పారు. పన్నీర్ రూ.700 ఉందన్న ఆమె కూరగాయల ధరలను వెల్లడించారు.

ఈ వీడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. ఆ ధరలకు నెటిజన్ల మైండ్ బ్లాంక్ అయింది. అక్కడి కరెన్సీని మన రూపాయల్లో పోల్చి చూస్తే ధరలు ఎక్కువగానే ఉంటాయని, అయితే రేట్లు మాత్రం కాస్త ఎక్కువేననే అభిప్రాయం వ్యక్తమైంది. బ్రిటన్ ప్రజలు ద్రవ్యోల్బణంతో ఇబ్బందిపడుతున్న మాట వాస్తవమే కానీ, ఈ వీడియో కాస్త అతిగా ఉందని ఓ నెటిజన్ స్పందించారు. అక్కడ వ్యాపారం ప్రారంభిస్తే బెటరేమో అని మరికొందరు ఫన్నీగా బదులిచ్చారు.

వచ్చే నెలలో బ్రిటన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. జీవన వ్యయ సంక్షోభం అక్కడి ప్రజలను ఇబ్బందిపెడుతోంది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను గాడిన పెడతామన్న హామీతో గద్దెనెక్కిన రిషి సునాక్‌కు మాంద్యం పరిస్థితులు ఎన్నికల వేళ తలనొప్పిగా మారాయి.

# ప్రశ్నపత్రం ప్రెస్ నుంచే లీక్



## యుపిలో మరో ఘటనలో విస్తుగొలిపే వాస్తవాలు

**న్యూఢిల్లీ, జూన్ 24:** కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు నిరాశే మిగులుతోంది. వివిధ పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకై, పరీక్షలు రద్దవుతుండటంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఓ వైపు నీట్ యుజి 2024 ప్రవేశపరీక్షపై గందరగోళం నెలకొన్న వేళ ఉత్తరప్రదేశ్‌లో ఫిబ్రవరి 11న జరిగిన రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ ప్రశ్న పత్రం లీకేజీలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం నలుగురు ఇంజనీరింగ్ గ్రాడ్యు యేట్లు లీక్ చేసినట్లు విచారణలో తేలింది. పేపర్ లీకవ్వలేదని తొలుత అధికారులు చెప్పినప్పటికీ టాస్క్‌ఫోర్స్ ముమ్మర దర్యాప్తులో నాలుగు నెలల తర్వాత అసలు నిజాలు బయటపడ్డాయి. మొత్తం రెండు చోట్ల పేపర్ లీకైనట్లు విచారణలో తేలింది. ప్రయాగ్‌రాజ్‌లోని బిషప్ జాన్సన్ గర్ల్స్ హైస్కూల్ కేంద్రంలో పరీక్ష ప్రారంభానికి 4 గంటల ముందే ప్రశ్నపత్రం బయటికొచ్చినట్లు అధికారులు తేల్చారు. అర్పిత్ వినీత్, యశ్వంత్ అనే ఇద్దరు వ్యక్తులు ఫొటోలు తీసి కొందరు అభ్యర్థులకు చేరవేసినట్లు విచారణలో రుజువైంది. దీంతో అర్పిత్‌తోపాటు మరో అయిదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మరింత లోతుగా దర్యాప్తు చేపట్టిన అధికారులు విస్తుపోయే నిజాలను వెల్లడించారు.

ప్రశ్నపత్రం ప్రింటింగ్ కేంద్రంలోనే లీకేజీ జరిగినట్లు గుర్తించారు. దీనికి నలుగురు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు రాజీవ్ నారాయణ్ మిశ్రా, సునీల్ రఘువంశీ, విశాల్ దుబే, సుభాష్ ప్రకాశ్‌లను కారకులుగా తేల్చారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌కు 950కి.మీలదూరంలోని ఓ ప్రింటింగ్ కేంద్రంలో ప్రశ్నపత్రాలను ముద్రిస్తున్నట్లు ప్రధాని నిందితుడు రాజీవ్ నారాయణ్‌కు సమాచారం అందింది. ఎలాగైనా లీక్ చేయాలనుకున్నాడు. దీని కోసం తన స్నేహితుడు విశాల్ దుబే సాయం తీసుకున్నాడు. అదే ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్న సునీల్ రఘువంశీ, విశాల్ స్నేహితులు కావడం రాజీవ్‌కు కలిసొచ్చింది. ఇద్దరూ కలిసి సునీల్‌ను ప్రలోభపెట్టారు. గతంలో విశాల్ దుబే, సునీల్ ఒకే కాలేజీలో చదువుకోవడం వల్ల అతడిని ఒప్పించడం చాలా సులువైంది. వృత్తిరీత్యా ఓ కన్సల్టేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న విశాల్, సుభాష్ ప్రకాశ్‌తో కలిసి వివిధ ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థులను చేరుస్తుండేవారు. ఈ నలుగురు పేపర్ లీక్ చేసేందుకు పన్నాగం పన్నారు.

ఆర్‌వో, ఏఆర్‌వో ప్రశ్నాపత్రం ప్రింటింగ్‌కు రాగానే సునీల్ మిగతా ముగ్గురికి సమాచారం అందించాడు. కాపీలు కావాలంటే రూ.10 లక్షలు డిమాండ్ చేశాడు. క్వశ్చన్ పేపర్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యే అవకాశం ఉన్నందున అభ్యర్థులు వాటి ఫొటోలు తీసుకోరాదని షరతు విధించాడు. ప్రింటింగ్ మధ్యలో ఏదైనా సమస్య వస్తే ఆ పేపర్‌ను చించేస్తారు. పక్కా ప్రణాళిక ప్రకారం మెషీన్‌లో సునీల్ సమస్య సృష్టించి పేపర్‌ను చించేసినట్లు నటించి అధికారుల కళ్లుగప్పి రహస్యంగా ఇంటికి తీసుకొచ్చేశాడు. మిగతా ముగ్గురికి సమాచారం అందించాడు. ఈ లోగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన వివేక్ ఉపాధ్యాయ, బీహార్‌కు చెందిన అమర్జీత్ అనే ఇద్దరు ఏజెంట్లు అభ్యర్థులను గుర్తించి వారి ఉద్యోగ హామీ ఇచ్చి ఒక్కొక్కరి నుంచి రూ.12 లక్షలు వసూలుచేశారు. ఫిబ్రవరి 8న ఓ హోటల్‌కు వారిని పిలిపించి కొంత సమయం తరువాత కీ తయారుచేయించాడు. కీ ఫొటోలను మాత్రమే అభ్యర్థులకు ఇచ్చి వారందరినీ హోటల్‌లో ఉండమన్నాడు. పరీక్ష రాసిన వారిలో సుభాష్ ప్రకాశ్ కూడా ఉన్నాడు. రాజీవ్ నారాయణ్ మిశ్రా.. ప్రశ్నపత్రం ఫొటోలను రవి అత్రి మరో వ్యక్తికి ఫార్వర్డ్ చేశాడు. అతడు మరికొందరికి పంపడంతో సామాజిక మాధ్యమాల్లో ఈ ఫొటోలు వైరల్ అయ్యాయి. ఈ కేసులో ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేశామని, దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని యుపి పోలీసులు తెలిపారు.

యుపి పోలీస్ కానిస్టేబుల్ ప్రశ్నప త్రాన్ని కూడా రాజవ్ నారాయణ్‌మిశ్రా, రవి అత్రిలే లీక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ పరీ క్షకు 10 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 60 వేల యుపి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకోసం 47లక్షలమంది దరఖాస్తు చేసు కున్నారు. ఈ రెండు పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనట్లు రుజువు కావడంతో ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. మళ్లీ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో ఉద్యోగం కోసం ఎన్నో ఏళ్లుగా చదివిన విద్యార్థుల భవితవ్యం ఆగమ్యగోచరంగా మారింది.



సోమవారం న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనంవద్ద ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, మరికొందరు మంత్రులు

## క్షీణిస్తోన్న అతిశీ ఆరోగ్యం!



**న్యూఢిల్లీ, జూన్ 24:** హరియాణా ఢిల్లీకి నీటిని విడుదల చేయాలని ఒత్తిడి చేస్తూ నిరాహార దీక్ష చేస్తున్న ఆప్ నేత అతిశీ ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని వైద్యులు పేర్కొన్నారు. ఢిల్లీ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో హరియాణా ప్రభుత్వం దేశ రాజధానికి నీటిని విడుదల చేయాలన్న డిమాండ్‌పై ఒత్తిడి తెస్తూ ఢిల్లీ మంత్రి అతిశీ చేపట్టిన దీక్ష నాలుగోరోజుకు చేరుకుంది. సోమవారం ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు దీక్ష వల్ల ఆమె ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని పేర్కొన్నారు. వెంటనే ఆసుపత్రిలో చేరాలని కోరారు. అతిశీ మీడియాతో మాట్లాడుతూ 'నా రక్తపోటు, చక్కెరస్థాయిలు పడిపోతున్నాయి. బరువు తగ్గాను. దీని వల్ల భవిష్యత్తులో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. అయినా నేను ఢిల్లీ ప్రజల తరఫున పోరాడతాను. హరియాణా నీటిని విడుదల చేసే వరకు నిరాహార దీక్షను కొనసాగిస్తాను' అని పేర్కొన్నారు. ఎంత వేడుకున్నా హరియాణా ప్రభుత్వం రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల నీటిని కూడా విడుదల చేయట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దీనివల్ల దేశ రాజధానిలో 28 లక్షల మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అతిశీ దీక్షను మద్దతుగా క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహిస్తామని ఆప్ పేర్కొంది. హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీని కలిసి తమ సమస్యను పరిష్కరించాలని కోరామని, ఆయన సానుకూలంగా స్పందించారని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా తెలిపారు.

## హజ్‌యాత్రలో 1,301 మంది మృతి..

### అధికారికంగా ప్రకటించిన సౌదీ



**కైరో, జూన్ 24:** ముస్లింల పవిత్ర హజ్‌యాత్ర సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు మృతి చెందారు. ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు వేల సంఖ్యలో యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో యాత్రకు వచ్చిన వారిలో 1,301 మంది చనిపోయారని సౌదీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. వారిలో 83 శాతం మంది అనధికారికంగా హజ్ చేయడానికి వచ్చారని తెలిపింది. కాగా, అస్వస్థతకు గురైన 95 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని వెల్లడించింది. చనిపోయిన వారిలో 98 మంది భారతీయులు ఉన్నారు.

ఈ యేడాది హజ్ యాత్రకు దాదాపు 22 దేశాల నుంచి పది లక్షల మంది యాత్రికులు రాగా.. సౌదీ అరేబియా పౌరులు 2 లక్షల మందికిపైగా హాజరయ్యారు. ఈజిప్టునుంచి మరో 10 లక్షలకు పైగా ముస్లింలు తరలివచ్చారని ప్రభుత్వం తెలిపింది. అయితే అధిక ఎండలు, వేడి గాలుల వల్ల యాత్రికులు ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారని పేర్కొంది. ఉక్కపోతతో ఊపిరాడక వారంతా చనిపోయారని వెల్లడించింది. మరణాలు సంభవించిన రోజున రికార్డు స్థాయిలో 125 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు చెప్పారు.

హజ్ యాత్రలో 98 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్లు విదేశీ మంత్రిత్వ శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తంగా ఈ యేడాది 1,75,000 మంది భారతీయులు హజ్ యాత్రకు వెళ్లినట్లు తెలిపింది. అనారోగ్యం, వృద్ధాప్యం వంటి సహజ కారణాల వల్లే వీరంతా మరణించారని వెల్లడించింది. అయితే గతంలో కన్నా ఈ యేడాది మృతుల సంఖ్య తగ్గిందని, గత యేడా 187 మంది మరణించినట్లు పేర్కొంది.

## బిజెపిరాజ్యసభా పక్షనేతగా జెపి నడ్డా



**న్యూఢిల్లీ,జూన్ 24:** రాజ్యసభలో అధికారపక్ష నాయకుడిగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపినడ్డా నియమితులయ్యారు. అలాగే వైద్యఆరోగ్య శాఖతోపాటు జెపినడ్డా కేంద్ర కేబినెట్‌లోని రసాయనాలు ఎరువుల శాఖను కూడా చేపట్టారు. పియూష్‌గోయల్ స్థానాన్ని ఇపుడు జెపినడ్డాతో కేంద్రం భర్తీచేసింది. ప్రధాని మోడీ రెండో హయాంలో గోయల్ రాజ్యసభా పక్ష నేతగా కొనసాగిన సంగతి తెలిసిందే. కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారంచేసిన వెంటనే జెపినడ్డా బిజెపి జాతీయ అధ్యక్షపదవినుంచి తప్పుకుంటారని జోరుగా ప్రచారం జరిగింది. ప్రస్తుత హోంమంత్రి అమిత్‌షానుంచి 2020లో ఆయన జాతీయ అధ్యక్షపదవిని చేపట్టారు. అయితేప్రస్తుతానికి నడ్డా బిజెపి అధ్యక్షపదవిలో కొనసాగుతారని చెపుతున్నారు. సంస్థాగత ఎన్నికలు 50శాతానికిపైగా అన్ని రాష్ట్రాల్లోను పూర్తయిన తర్వాత మాత్రమే జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది. ఈ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ మరో ఆరునెలల్లో పూర్తవుతుందని అంచనా. కొత్త అధ్యక్షుడి ఎన్నిక వచ్చే డిసెంబరు జనవరి నెలల్లో ఉండవచ్చని అంచనా. నడ్డా న్యాయవిద్యలో పట్టభద్రుడయ్యారు కూడా. ఆయన రాజ్యసభకు 2012లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి ఎన్నికయ్యారు. బిజెపి పార్లమెంటరీ బోర్డు 2014లో ఎన్నికయ్యారు. అమిత్‌షా పార్టీ అధ్యక్షుడుగా ఉన్న కాలంలోనే ఆయన బిజెపి పార్లమెంటరీబోర్డు సభ్యునిగా ఎంపికయ్యారు. అంతకుముందు నడ్డా హిమాచల్‌ప్రదేశ్‌లో ఎమ్మెల్యేగాకూడా కొనసాగారు. బిలాస్‌పూర్ స్థానంనుంచి మూడుసార్లు అంటే 1993, 1998, 2007 ఎన్నికల్లో గెలిచారు. 1998 నుంచి 2003 మధ్యకాలంలో ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగాకూడా పనిచేసారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఆయన గుజరాత్‌నుంచి రాజ్యసభకు ఎంపిగా ఎన్నికయ్యారు.

## కేరళ పేరును మార్చేందుకు అసెంబ్లీ తీర్మానం



**తిరువనంతపురం, జూన్ 24:** కేరళ పేరును కేరళంగా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ కేరళ అసెంబ్లీలో సోమవారం ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇకపై కేరళను కేరళంగా మార్చాలని ఏడాదికాలంగా కేరళ ప్రభుత్వం కృషిచేస్తోంది. స్వల్ప దిద్దుబాట్లతో కేరళ అసెంబ్లీ మళ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. అంతకు ముందు చేసిన తీర్మానాన్ని కేంద్రం వెనక్కి తిప్పి పంపించింది. కొన్ని సవరణలు తప్పులు ఉన్నాయంటూ కేంద్రం కేరళకు స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాజ్యాంగంలోని 3వఅధికరణం ప్రకారం కేరళ పేరును అధికారికంగా కేరళంగా మార్చాలని, రాజ్యాంగంలోని మొదటి అధికరణలో చేర్చాలని కోరుతూ తీర్మానం సభలో చదివారు. ఐయుఎంఎల్ ఎమ్మెల్యే ఎన్ షంశుద్దీన్ మాట్లాడుతూ మరింత స్పష్టత ఇచ్చేందుకు కేరళంలోని పదాలపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అయితే సభ ఆయన ప్రతిపాదనలను తిరస్కరించింది. తొలుత గత ఏడాది ఆగస్టులో ప్రవేశపెట్టిన తీర్మానం అసెంబ్లీలో ఆమోదం పొందిన తర్వాత కేంద్రం తప్పులు లోపాలను చూపిస్తూ సరిచేసి మళ్లీ పంపించాలని తిప్పి పంపించింది. తాజాగా మళ్లీ సవరణలుచేసిన కేరళ ప్రభుత్వం మరోసారి ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. మళయాళంలో కేరళ పదాన్ని కేరళం అని పిలుస్తారని అందువల్లనే కేరళ సామాజిక స్వభావాలకు అనుగుణంగా కేరళం అని మార్చాలని ప్రతిపాదించినట్లు సీఎం పినరయి విజయన్ తెలిపారు.



మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం ఇస్తున్న గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

# మార్కెట్ కమిటీల పదవులు ప్రకటించలేదు

## పుకార్లు నమ్మకండి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**గజ్వేల్, జూన్ 24, ప్రభాతవార్త:** గజ్వేల్ నియోజకవర్గంలోని నాలుగు మార్కెట్ కమిటీలకు సంబంధించి పదవులు ఇంకా ఎవరికి ఇవ్వలేదని, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరిని సంప్రదించిన తర్వాతనే మార్కెట్ కమిటీ చైర్మన్‌లను, డైరెక్టర్లను అధికారికంగా ప్రకటిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నట్లు టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు తెలిపారు.

ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్‌రావు ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు గజ్వేల్ నియోజకవర్గానికి సంబంధించి నామినేటెడ్ పోస్టుల గురించి ప్రతిపాదించిన పేర్లను అందించారు. అనంతరం బండారు శ్రీకాంత్‌రావు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలుపుకుపోయి నామినేటెడ్ పోస్టుల గురించి చర్చించాలన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి తన అనుచర వర్గానికే నామినేటెడ్ పోస్టులను కట్టబెడుతున్నారని, అందుకే మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, దామోదర్ రాజనర్సింహలకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

ఆయన వెంట టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, కప్పర భానుప్రకాష్‌రావు, బయ్యారం మల్లారెడ్డి, కొమ్ము విజయ్, వెంకట్రాంరెడ్డి, రాచకొండ ప్రశాంత్, శ్రీనివాస్‌గుప్త, వడ్లకొండ రవీందర్‌గౌడ్, అనిల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# అన్యాయమెక్కడ జరిగితే అక్కడ నేనుంటా

## మాజీ పిసిసి చీఫ్ విహెచ్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో చెంచుల గూడెం రేపు వెళ్ళుతున్నా అక్కడ చెంచులకు జరిగిన అన్యాయం పై వాస్తవాలు తెలుసుకుంటా ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ నేనుంటా అని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నా రు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ త్వరలో దేశవ్యాప్తంగా తిరుగుతా తెలంగాణ,ఆంధ్రాలో ముందుగాల పర్యటిస్తా రాహుల్‌గాంధీ భారత్‌జోడో భారత్‌న్యాయ్‌యాత్రసందేశాన్ని అందరికిచేరవేస్తా అని హనుమంతరావు తెలిపారు. కొద్దితేడాతోనే ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి రాలేకపోయిందని అయినా బడుగుబలహీన వర్గాల కోసం రాహుల్‌గాంధీ ఆలోచన విధానం మరింతపెదను పెడుతున్నదని ఆయన వ్యాఖ్యానించారు. అధికారంలోకి వస్తే కులగణ మొదటచేపట్టేవారని ఇప్పటికైనా కులగణ చేపట్టాలని రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో నిలదీయాలని నేను ఆయనకు లేఖరాస్తున్నానని హనుమంతరావు తెలిపారు. రాహుల్‌గాంధీ తప్పకుండా కులగణ బిల్లుకోసం పోరాడుతాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగాలంటే అది కేవలం రాహుల్ గాంధీతోనే సాధ్యమని ఆయన అన్నారు.

# ఘాన్సీమియాగూడలో చిరుత?

## హైనాగా కొందరి అనుమానం

## ఆందోళనలో గ్రామస్తులు

**హైదరాబాద్ (శంషాబాద్), జూన్ 24, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివరులోని శంషాబాద్ మండల పరిధిలోని ఘాన్సీ మియా గూడలో సంచరి స్తున్న వింత జంతువు చిరుతపులి అని గ్రామస్తులు అనుమానిసస్తుండగా అయినా అధి చిరుతపులి కాదు హైనా అని అటవీశాఖ అధికారులు పేర్కొం టున్నారు. ఆదివారం ఘాన్సీ మియా గూడలో గ్రామ శివారులోని ఓ లేగ దూడపై, మరో కుక్కపై వింత జంతువు దాడిచేసి హతమార్చింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఇది చిరుత పులి అని పేర్కొంటూ అటవీ శాఖ అదికారులకు ఫిర్యాదు చేశారు. లేగదూడ కుక్కపిల్ల మరణించిన పరిసర ప్రాంతాలను సిసి కెమెరాలు పరిశీలించగా అక్కడికి వచ్చిన జంతువు అసంపూర్తిగా కనిసిస్తున్నది. జంతువు రూపం పూర్తిగా కనిపించకపోవడంతో అది చిరుతపులా? లేక హైనా నా అని అయోమయానికి గురవుతున్నారు. ఇటీవల రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో చిరుత పులి సంచరించడంతో ఐదు రోజులపాటు వల పన్నీ అటవీశాఖ అధికారులు దానిని బంధించారు. కాగా ఆ సమ యంలో చిరుత పులితో పాటు మరో రెండు కూనలు కూడ ఉన్నట్లు ప్రచారం జరిగింది. అటవీ శాఖ అధికారులు మాత్రం ఆ సమయంలో చిరుత పులిని మాత్రమే బంధిం చారు. అప్పట్లో తప్పిం చున్న చిరుత కూనలు అటవీ ప్రాంతంలో సంచ రిస్తూ ఘాన్సీ మియా గూడ గ్రామానికి చేరుకున్నాయని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇది హైనా అయి ఉండవచ్చునని వారు అనుమానిస్తున్నారు.



పులి ఆనవాళ్లను పరిశీలిస్తున్న అటవీ అధికారులు

# సైదాబాద్‌లో గాల్లోకి పోలీసు కాల్పులు

**హైదరాబాద్ (సైదాబాద్), జూన్ 24, ప్రభాతవార్త:** పాత నేరస్తుడైన చైన్ స్నాచర్ తిరుగుతున్నాడన్న సమాచారం మేరకు పోలీసులు అక్కడకు వెళ్లి నేరస్తుడిని పట్టుకోవడానికి ప్రయత్నించగా పోలీసులను నెట్టివేసి పారిపోవడానికి ప్రయత్నిం చాడు. దీంతో పారిపోతున్న నేరస్తుడిని పట్టుకోవడానికి పోలీసులు వెంటపడ్డారు. ఈ క్రమంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం సృష్టించిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఆదివారంరాత్రి 11 గంటల ప్రాంతంలో శంకేశ్వర్ బజార్‌లో పాత చైన్ స్నాచర్ అమీర్ అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్నాడన్న సమాచారం సైదాబాద్ పోలీసులకు అందింది. దీంతో ఇద్దరు కానిస్టేబుళ్లు వెంటనే అక్కడకు చేరుకున్నారు.

అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్న అమీర్‌ను గుర్తించి తనిఖీ చేయడానికి ప్రయత్నించగా పోలీసులను నెట్టి వేసి అక్కడ నుంచి పరుగెత్తాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు అతడిని వెంబడించి పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలోనే హెచ్చరికగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. కాగా సంఘటన అనంతరం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం.

# రైతుల రుణమాఫీ ఇష్టపడని కెసిఆర్, కెటిఆర్

- సన్న,చిన్నకారు రైతులకు రైతుబంధు ఇవ్వని గత పాలకులు
- ధరణి పోర్టల్‌తో లక్షల మందిని రోడ్డున పడేసిన కెటిఆర్
- జగదీశ్‌రెడ్డి వందల ఎకరాలు కబ్జా చేశాడు
- కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం కెసిఆర్, కెటిఆర్‌లకు ఇష్టం లేనట్లు ఉంది మంచి విషయాన్ని కూడా జీర్ణించుకోలేక పోతున్నారని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కేటిఆర్ ఒక కోతల మాస్టర్ కోతిలాగ మాట్లాడుతుండు అని ఎద్దేవాచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫి చేసిండు అని ఆయన అన్నారు. ఇది నిజానికి చారిత్రాత్మక నిర్ణయం అధికారం కోల్పోయినా కెటిఆర్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మీ నిర్వాకం వల్ల 18లక్షల ఎకరాల భూమిని పార్ట్ బిలో పెట్టిండ్రు అనిఆయన గుర్తుచేశారు. కెటిఆర్ మంత్రిగా ధరణిపోర్టల్ రూపొందించి ఆయన చేసిన నిర్వాకం వల్లే లక్షల కుటుంబాలు బజారులో పడ్డాయని అన్నారు. కెసిఆర్ నిమజమై సన్నాచిన్నకారురైతులకు రైతుబంధు ఇవ్వలేదు ఆ నిర్వాకానికి కెటిఆర్ కూడా బాధ్యుడే అని ఆయన ఆపాదించారు. రైతుభరోసా లబ్ది కలిగించేందుకు వాస్తవాలనుతెలుసుకోవడానికి కమిటీ వేస్తే కెసిఆర్ కెటిఆర్‌లకు ఏం ఇబ్బంది అని ఆయన ప్రశ్నించారు. వేల కోట్ల ప్రజాసొమ్మును దుర్వినియోగం చేసిండ్రు అని ఆయన ఆరోపించారు. నల్లగొండ మాజీమంత్రిజగదీష్ రెడ్డి ధరణిలో పెట్టి నల్లగొండ జిల్లాలో వందల ఎకరాలను కబ్జాపెట్టిండు త్వరలో జగదీష్ రెడ్డి బండాం బయటపెడుతాం అనిఆయన హెచ్చరించారు. ధరణిలో జరిగిన అక్రమాలను బయటకు తీస్తాం అని ఆయన తెలిపారు.

# విద్యార్థులు బిజెపిని బొందపెట్టుడు ఖాయం

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు



**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి అక్రమాలను సహించని నిరుద్యోగులు బిఆర్‌ఎస్‌ను మొన్నటి ఎన్నికల్లో బొందపెట్టారని ఇక నీట్ అక్రమాలకు విద్యార్థుల సమాధానం చెప్పడమే కాదు బిజెపిని దేశంలో బొంద పెడుతారని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత అన్నా రు.

తెలంగాణ మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం సోమవారం ఇందిరాభవన్‌లో మొగిలి సునీతరావు అధ్యక్షత జరిగింది. నీట్ పరీక్ష అక్రమాలను అరికట్టడానికి ఈ నెల 27న ఢిల్లీలో జరిగే పార్లమెంట్ ముట్టడిలో తెలంగాణ మహిళలు పోరాటం చేసి విద్యార్థులకు న్యాయం చేస్తారని ఆమె తెలిపారు.

**బిజెపి కార్యాలయం ముట్టడికి ప్రయత్నం.. తీవ్రఉద్రికత్త**

నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలను నిలదీసి విద్యార్థులకు న్యాయం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు నాయక త్వంలో కొంగునడుము చుట్టుకొని బిజెపి కార్యాయలం ముట్ట డికి మధ్యాహ్నం బయలు దేరారు. అంతకు ముందు ఇందిరా భవన్‌లో మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది.

33 జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, సెక్రటరీలు, మండల, బ్లాక్ స్థాయి నాయకులు పెద్ద ఎత్తున ఇందిరా భవన్ నుంచి బిజెపి ఆఫీసుకు బయలుదేరారు. పోలీసులు పెద్ద ఎత్తున ఇందిరాభవన్ వద్దకుచేరుకొని మహిళా కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రికత్తత నెలకొంది.

# నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సురభిద్వివేది

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** నీట్ పరీక్షను రద్దుచేసి ఎన్‌టిఏను రద్దుచేసి మళ్ళీ ఏదైనా ప్రఖ్యాత యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరీక్షను మళ్ళీ నిర్వహించాలని అఖిల భారత యూత్ కాంగ్రెస్ నాయకురాలు తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి ద్వివేది డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ నీట్ మెడకల్ విద్యను అభ్యసించాలనుకొనే విద్యార్థులకు అతి ముఖ్యమైన ప్రవేశ పరీక్ష ఆ పేపర్ లీకేజి అయినట్లు తెలిసి కూడా ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడం బాధకరం అని ఆమె అన్నారు. విద్యార్థులు తమకు న్యాయం చేయాలని నేడు నిరసనచేస్తుంటే పోలీసులు లాఠీలు ప్రయోగించి వారిని అణిచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాని చదువుకోలేదు అందుకే విద్య ప్రాధాన్యత విద్యార్థుల ఆవేదన పట్టించుకోవడం లేదని సురభిద్వివేది ఆరోపించారు.

చలో ఢిల్లీతో దేశంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులను దేశరాజధానికి తరలించి నీట్ అక్రమాలపై నిగ్గుతేల్చడానికి పోరాటం చేస్తామని ఆమె తెలిపారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి మాట్లాడుతూ ఈనెల 27న ఢిల్లీలో పార్లమెంట్‌ను ముట్టడించి నీట్ విద్యార్థులకు న్యాయం జరిగేలా పోరాటం చేశారు.తెలంగాణ నుంచి భారీగా ఢిల్లీకి తరలి పోతున్నామని ఆయన తెలిపారు.

విద్యార్థులను అనేక ఇబ్బందులు పెడుతూ విద్యావ్యవస్థను నాశనం చేసిన బిజెపిని గద్దెదించాలని 24లక్షల మంది విద్యార్థులు తిరుగబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మతాలను రెచ్చగొట్టిఅధికారంలోకి వచ్చిన బిజెపి అన్ని వ్యవస్థలను దెబ్బతీస్తూ కార్పొరేటు శక్తులకు ధనవంతులకు అన్ని అవకాశాల వచ్చేలా కుట్రలు చేస్తున్నదని శివసేనా రెడ్డి ఆరోపించారు.

# సరకుల వ్యాపారం పేరిట రూ.4.09 కోట్ల టోకరా

## సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** నిత్యావసర వస్తువుల వ్యాపారం నిర్వహిస్తున్న తమ కంపెనీల్లో పెట్టుబడులు పెడితే దండిగా లాభాలు వచ్చేలా చూస్తామని పలువురిని నమ్మించి నాలుగు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు మోసం చేసిన ఓ కేడీని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి శ్వేత సోమవారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన సింధూజతో పాటు మరికొందరిని కర్నాటకలోని ఉడిపి ప్రాంతానికి చెందిన మడివాల రాజేష్ అనే వ్యక్తి నిత్యావసర సరుకుల వ్యాపారంలో వున్న తమ కంపెనీలు దీక్షా ట్రేడర్స్, ప్రహనేషా ట్రేడర్స్‌లో పెట్టుబడులు పెట్టాలని నమ్మించాడు. తమ కంపెనీలు మంచి లాభాలు గడిస్తున్నాయని, అతి తక్కువ వ్యవధిలోనే 50 శాతం లాభాలు వచ్చేలా చూస్తామని నమ్మించాడు. ఈ లాభాలను ఐదు నెలల వ్యవధిలో 20 విడత లుగా ఇస్తామని నమ్మించాడు. కాగా ఇతని మాటలను నమ్మిన సింధూజ సహా ఇతరులు నాలుగు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలను గత ఏడాది డిసెంబర్ నెల నుం చి ఈ ఏడాది ఏప్రిల్ వరకు పలు దఫాలుగా పెట్టుబడులుగా పెట్టారు. అయితే దీని తరువాత రాజేష్ పత్తా లేకుండా పోయాడు. దీంతో బాధితులు ఏప్రిల్ నెల ఒకటవ తేదీన సిసిఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేబట్టిన సిసిఎస్ వైట్ కాలర్ ఎసిపి కిరణ్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం సదరు నేరగాడు రాజేష్‌ను ఆదివారం నాడు హైదరాబాద్‌లోని హబ్సిగూడలో అరెస్టు చేసింది. నిందితుడిపై తెలంగాణ డిపాజిటర్ల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఇతగాడు బాధితుల డబ్బులను ఏం చేశాడనే కోణంలో విచారిస్తున్నారు.



సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు

# ఈశ్వరమ్మ కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారించాలి

## మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** నాగంకర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలానికి చెందిన చెంచుమహిళ ఈశ్వరమ్మను చిత్రహింసలుపెట్టి అత్యాచారం, హత్యాయత్నం చేసిన నిందితుల కేసును పాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారించి కఠినంగా శిక్షించాలని ,భవిష్యత్‌లో ఆదివాసీ, దళితులు, మహిళలపై దాడులు జరగకుండా చూడాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమ వారం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శిచి కుటుంబసభ్యులతో మాట్లాడారు. నిందితులు వారి భూమి కాజేడానికి ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు తెలిసిందని నిందితులు ఆక్రమించిన చెంచుల భూములతో పాటు నిందితుల భూములు స్వాధీనం చేసుకుని బాధిత కుటుంబానికి ఇవ్వాలని చెన్నయ్య డిమాండ్ చేశారు.

# రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలంటూ టిజిపిఎస్సీ ముట్టడి

**రాజారాంయాదవ్, ఎల్చాల దత్తాత్రేయను అరెస్టు చేసిన ఒయు పోలీసులు**

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 24, ప్రభాతవార్త :** కాంగ్రెస్ హామి ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఓ.యూ నిరుద్యోగ సమాఖ్య ఆధ్వర్యంలో ఓ.యూ విద్యార్థి నాయకులు, సంఘాల ఆద్వర్యంలో టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఓ.యూ నుంచి ర్యాలీగా వెళుతుండగా వారిని ఓ.యూ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాజారాంయాదవ్, ఓ.యూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఎల్చాల దత్తాత్రేయ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్లకోసమే కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని సీఎం రేవంత్ ఇచ్చిన హామి ఏమైందని ప్రశ్నించారు.ప్రజా ప్రతినిధులను కొనుగోలు చేసే కార్యక్రమంలో బిజీగా ఉన్న రేవంత్ నిరుద్యోగులను పట్టించుకోవడంలేని పరిస్థితిలో ఉన్నారని ఆరోపించారు. మెగా డీఎస్సీ, గ్రూప్..2, డీఎల్ ఉద్యోగాల భర్తీ ఏమైందని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి రాజు, విద్యార్థి జేఏసీ నాయకులు మన అశోక్ యాదవ్, లింగం, శాలివాహన, జక్కుల మధుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్‌కు ఇచ్చిన 11 ఎకరాలు స్వాధీనం చేసుకోవాలి

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకొని భట్టి విక్రమార్కకు ప్రతిపక్షహోదా కూడా లేకుండా కుట్ర చేసిందని ఇప్పుడు కాంగ్రెస్‌లో ఆపార్టీ ఎమ్మెల్యేలు చేరడాన్ని తప్పుపట్టడం ఏంటని తెలంగాణ ప్రభుత్వసలహాదారు మహ్మద్‌షబ్బీర్ అని ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ శాసనమండలిలో కూడా నా ప్రతిపక్షహోదాను తగ్గించారని గతంను గుర్తుచేసుకున్నారు. మాపార్టీ ఎంఎల్ఏలను ఎమ్మెల్సీలను చేర్చుకొని ఇప్పుడు అనర్హత వేటు గురించి మాట్లాడుతున్నారని షబ్బీర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఎనిమిది లోక్‌సభ నియోజకవర్గాల్లో డిపా జిట్లు కోల్పోయిందని బిఆర్‌ఎస్ ఖతమైందని కోకాపేటలో ఆ పార్టీకి ఇచ్చిని 11 ఎకరాల భూమిని వెనక్కితీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ భూమిని వెనక్కితీసుకొని జర్నలిస్టులకు పంపిణీ చేయాలని లేదా ఆ భూమిని వేలంపాటలో విక్రయించి రుణమాఫి చేయాలని ఆయన సూచించారు. బిఆర్‌ఎస్‌కు ఇప్పుడు ఉన్న ఆఫీసు ఎక్కువ కాంగ్రెస్‌పార్టీకి ఇప్పటికి ఆఫీసులేదని ఆయన అన్నారు. తెలంగాణని అంగరి బజారులో అమ్మకానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పెట్టారని షబ్బీర్ దుయ్యబట్టారు.

# మల్లన్న ఆలయంలో ఉద్యోగుల ఘర్షణ

## ఇఒ ఎదుటే కొట్టుకున్న వైనం

## మెమో జారీ చేసిన ఇఒ

**కొమురవెల్లి, జూన్ 24, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న అలయం వివాదాలకు నిలయంగా మారింది. భక్తుల సౌకర్యాలు కల్పించడంలో అలయ అధికారులు, సిబ్బంది విలఫమవుతున్నారు. అక్రమార్జననే లక్ష్యంగా కొంత మంది అధికారులు అందిన కాడికి దోచుకుంటున్నారన్న అరోపణలు సైతం ఘాటుగానే వినిపిస్తున్నాయి. తాజాగా ద్వితీయ శ్రేణి ఉద్యోగులు సకాలంలో హాజరు కాకపోవడం నెలలో పది. పదిహేను రోజులకు మించి హాజరు కావడం లేదని తెలుస్తుంది. ఈ విషయంలో ఇద్దరు ఉద్యోగుల మధ్య ఘర్షణ జరిగింది.ఇదంతా అలయ ఈవో ఎదుటే జరిగిన అయన ప్రేక్షక పాత్ర వహించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. తాజాగా అదివారం మల్లికార్జున స్వామి వారి అలయంలో పని చేస్తున్న అలయ ఉద్యోగి ఏఈ బ్రహ్మాండ్లపల్లి అ ంజన్నపై ఏఈవో గంగ శ్రీనివాస్ ప్లంబర్ సార్ల విజయ్‌కుమార్ దాడి చేశారు. అని అంజయ్య అన్నారు. తెలిపిన వివరాల ప్రకారం మల్లన్న అలయంలో ఏఈవోగా పని చేస్తున్న తనను ఏఓ గంగ శ్రీనివాస్, ప్లంబర్ సార్ల విజయ్‌కుమార్‌లు కలిసి కొట్టారను. అలయ అధికారి అలూరి బాలాజీ శర్మ ముందే నాపై దాడి చేశారన్నారు.30 యేండ్లుగా దేవాదాయశాఖలో పని చేస్తున్నానన్నారు. తనపై ఇప్పటి వరకు ఎలాంటి అరోపణలు లేవన్నారు. ఇప్పుడు అలయంలో జరుగుతున్న విషయాలన్ని పత్రిక ప్రతినిధులకు నా ద్వారా తెలుస్తుందని అనుమానంతో నాపై దాడి చేశారన్నారు.ఇద్దరు వ్యక్తులు ఇదంతా అలయ అధికారి బాలాజీశర్మ ముందే అయన కార్యాలయంలో జరిగిన సంఘటన అని ఇదంతా జరుగుతున్నప్పటికీ కూడా చూస్తూ కూర్చున్నారు తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అవేదన వక్తం చేశారు. అలయంలో పని చేస్తున్న తనకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందని వాపో యారు. వారిపై చర్యలు తీసుకోవా లన్నారు.



మల్లన్న ఆలయం

**మెమో జారీ చేసిన అలయ ఇఒ**

ఏఈఒ గంగ శ్రీనివాస్, ఏఈ అంజయ్య, ప్లంబర్ సార్ల విజయ్‌కుమార్‌కు దుర్భాషలాడుతూ దాడి చేసుకున్న విషయంలో సంజాయిషీలు కోరుతూ మెమోలు జారీ చేశామని

# ఆదివాసీ మహిళ కుటుంబానికి ప్రభుత్వం అండ

- నిందితులపై కఠినచర్యలు తీసుకుంటాం..
- మంత్రి జూపల్లితో కలసి బాధిత మహిళను పరామర్శించిన డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్ (పంజగుట్ట), ప్రభాతవార్త:** ఆదివాసీ బాధిత మహిళను, ఆమె కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందించి ఆదుకు టుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంత్రి జూపల్లితో కలిసి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఆదివాసీ బాధితురాలిని, ఆమె కుటుంబ సభ్యులను ఇరువురు మంత్రులు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొల చింతలపల్లికి చెందిన చెంచు ఆదివాసీ మహిళపై జరిగిన అత్యాచార ఘటన అమానవీయమని యావత్ సమాజం దీనిని ఖండించాలన్నారు. బాధితురాలిన పరామర్శించిన అనం తరం మంత్రి జూపల్లితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఘటన సమచారం తెలిసిన వెంటనే మంత్రిజూపల్లి కృష్ణారావు బాధితురాలిని నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారని మెరుగైన చికిత్సకోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించారని వివరించారు. ఘటన విషయాన్ని మంత్రి జూపల్లి ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకు వెళ్ళారని వివరించారు. ఎంత ఖర్చు అయినా సరే బాధితురాలు పూర్తిగా కోలుకునే వరకుఉచితంగా ప్రభుత్వం వైద్య సహాయం అందిస్తుందని డిప్యూటీ సీయం తెలిపారు.ఇల్లు లేని పక్షంలో ఇందిరమ్మ ఇల్లు, ఇద్దరు పిల్లలను ఆశ్రమ పాఠశాలలో వారు ఎంతవరకు చదువుకుంటు అంతవరకు చదివిస్తామన్నారు. సాగుకు వ్యవసాయ భూమి కేటాయించడం వంటి అన్నిచర్యలు చేపడతామన్నారు. ఈ ఘటనలో సమీపబంధువులైన బావ, అక్కతో పాటు బయట ఒకరి ద్దరు ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. నిందితులను ఇప్పటికే రిమాండ్‌కు తరలించారని, ఈ ఘటనలోపూర్తి సమాచారం సేకరించి బాధ్యు లైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశిం చినట్లు తెలిపారు. మీడియా సమావేశానికి ముందు ఆసుపత్రిలో బాధితురాలితో పాటు ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రస్తుతం అందుతున్న వైద్య సహాయం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని, పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేయాలని వైద్యులకు సూచించారు.

# ఎమ్మెల్యే నాగేందర్ అనర్హత వేటుపై ఉత్కంఠ

## 27న హైకోర్టులో విచారణ

## న్యాయం జరగకపోతే సుప్రీంకు..

## బిఆర్ఎస్ కీలక నిర్ణయం

**హైదరాబాద్ (పంజగుట్ట), ప్రభాతవార్త:** ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నఎమ్మెల్యేల అనర్హత విషయంలో బీఆర్ఎస్ సీరియస్‌గా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ విషయంలో బీఆర్ఎస్ అధిష్టానం ప్రత్యేక దృష్టిపెట్టి ఆయనను అనర్హుడుగా చేయడానికి న్యాయ పరంగా ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించడానికి ప్రత్యేక సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలోచేరి మూడు నెలలు పూర్తికానున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు గడప తొక్కేందుకు ఆ పార్టీ న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లు సమా చారం. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్‌పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవలసిన నిబంధన ఉంది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో పేరా నంబర్ 30,33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవలసి ఉంది. ఈ నెల 27న హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపై విచారణ ఉంది. హైకోర్టు వెంటనే నింబంధనల ప్రకారం నిర్ణయం తీసకోనిపక్షంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలని ఇప్పటికే బిఆర్ఎస్ న్యాయబృందం తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

24-6P7fHMNWJQE_24-6P7fHMNWJQE.qxd 6/25/2024 12:06 AM Page 1



# రాష్ట్రంలోని గనులపై కేంద్రం వేలం వేటు

ఎనిమిదేళ్ల క్రితమే సున్నపు గనుల వేలానికి నిర్ణయం

పాత ప్రభుత్వం పచ్చాజెండాతోనే సమస్య

30 వరకూ గడువిస్తూ కేంద్రం అల్టిమేటం

ప్రభుత్వ సంస్థలకే ఇవ్వాలని కేంద్రాన్ని కోరనున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 24:** ఇటీవల గనులు,ఖనిజాల వేలం ప్రక్రియ ఏయే దశలో ఉందో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల నుంచి ఆరా తీస్తుందని, తెలంగాణలో నోటిఫై చేసిన 11 గనుల వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని ఈ ఏడాది మే 20న రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర గనుల శాఖ లేఖ రాసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలతో రాష్ట్రంలోని గనులపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చెలాయిస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులతో విలువైన ఖనిజ సంపదపై ఉన్న హక్కులను మనం కోల్పోయే ప్రమాదం ఉందని, తమ ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందని పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రేవేటు కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వ సంస్థలకే వీటిని కేటాయించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని ప్రభుత్వం యోచన చేస్తున్నట్లు తెలిపారు. అప్పుడే గనుల వేలానికి ఒప్పుకోకుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని, గనులు,ఖనిజ సంపదను కాపాడుకోవాలనే సోయిని చూపలేదన్నారు. తెలంగాణ ప్రాంత ప్రయోజనాలను గత ప్రభుత్వం విస్మరించడంతోనే ఈ దుస్థితి తలెత్తిందని పేర్కొన్నారు. కేంద్రం నోటిఫై చేసిన 11 గనుల్లోనే సూర్యాపేట జిల్లాలోని సైదులునామా, సుల్తాన్‌పూర్, పసుపులబోడు, ఖమ్మం జిల్లాలోని చింతలతాండ,ఆదిలాబాద్ జిల్లాల్లోని కంప జునపాని సున్నపురాయి గనులున్నాయి. నోటిఫై చేసిన 11 గనులను వేలం వేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్రం కోరుతుందని, జూన్ 30లోగా కనీసం 6 గనులను వేలం వేయాలని గడువు ఇస్తూ కేంద్రం అల్టిమేటం జారీ చేసింది. లేనిపక్షంలో ఎంఎండిఆర్ చట్టంలోని సెక్షన్ 10బి, 11 ప్రకారం కేంద్రమే ఈ గనులను వేలం వేస్తోందని కేంద్రం ఆ లేఖలో పేర్కొందని తెలుస్తోంది. 2015 కొత్త చట్టం ద్వారా చేపట్టిన వేలం విధానంలో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో 354 మేజర్ మినరల్ బ్లాక్లను వేలం వేశారు. వీటిలో 48 బ్లాక్లలో ఉత్పత్తి కూడా ప్రారంభమైంది. ఆయా రాష్ట్రాలకు ఆదాయం తెచ్చిపెండుతోందని కేంద్ర గనుల శాఖ ఈ లేఖలో పేర్కొంది. బొగ్గ గనులతో పాటు తెలంగాణలోని ఖనిజ సంపదను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిందని ఆరోపించారు. గనులు,ఖనిజ సంపదను మొత్తం ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టేందుకు అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందునే సింగరేణికి దక్కాల్సిన సత్తుపల్లి, కోయగూడెం కళ్యాణిఖని గనులను 2023లోనే వేలంలో ప్రైవేటు కంపెనీలు దక్కించుకున్నాయని పేర్కొన్నారు. భూపాలపల్లి ఏరియాలోని తాడిచెర్ల బొగ్గగనిని అప్పటి కెసిఆర్ ప్రభుత్వమే ఒక ప్రైవేటు కంపెనీకి 30 ఏళ్ల పాటు లీజుకిచ్చిందన్నారు. అదే తరహాలో రాష్ట్రంలో ఉన్న సున్నపురాయి,ఐరన్ ఓర్ గనులను కూడా ప్రైవేటు కంపెనీలకు అప్పగించేందుకు 8ఏండ్ల కిందటే ఫైళ్ల కదిపిందని ఆరోపిస్తున్నారు. రానస్టంలోని మూడు సున్నపురాయి గనులను వేలం వేయాలని 2018లోనే అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే సూర్యపేట జిల్లాలోని సూర్యాపేట జిల్లాలోని పసుపులబోడు,సైదులనామా, సుల్తాన్‌పూర్ సున్నపురాయి గనులను వేలం వేసేందుకు సన్నాహాలు చేసిందని, అందుకు అనుమతించాలని 2020 సెప్టెంబర్ 16న అప్పటి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేంద్ర,గనుల ఖనిజాలా శాఖకు లేఖ రాశారని పేర్కొన్నారు. స్పందించిన కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 12న సున్నపురాయి గనులను వేలం వేసి లీజ్‌కు ఇచ్చేందుకు అనుమతి ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించినందున కేంద్రం ముందస్తు అనుమతి అవసరం లేదని, వేలం ప్రక్రియను కొనసాగించాలని అందులో స్పష్టం చేసిందన్నారు.

# శ్రీశైలమల్లన్నను దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రి జూపల్లి



సోమవారం శ్రీశైలమల్లన్న దర్శనానికి వచ్చిన డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి జూపల్లి కృష్ణారావు, పలువురు ఎమ్మెల్యేలు తదితరులు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్ 24, ప్రభాతవార్త:** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు తెలంగాణా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దంపతులు, మంత్రి జూపల్లి కృష్ణరావు శాసన సభ్యులు వంశీకృష్ణ, రాజేష్‌రెడ్డి, మేఘారెడ్డి,కసిరెడ్డి నారాయణ రెడ్డిలు శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఈఓ డి.పెద్దిరాజు,ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో ఈఓ డి.పెద్దిరాజు శ్రీస్వామివారి శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.అనంతరం విలేఖర్లతో ఉపముఖ్యమంత్రి మాట్లడుతూ రెండు తెలుగు రా ష్ట్రల ప్రజలు సుఖశాంతులుతో ఉండాలని సమృద్ధిగా పాడిపంటలు పండాలని ఆ దేవుని ప్రార్ధించడం జరిగిందన్నారు.తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వ్యాక్యనించారు. ఋతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విధ్యుత్ ఉత్పతి కి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్ధేశం అన్నారు.నాటి కాంగ్రేస్ పెద్దల ముందుచూపుతో నిర్మించిన బహుళార్ధక సాదక ప్రాజెక్టుతో మన జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు.శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యదిక స్థాయిలో విధ్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకుంటునా మన్నారు.తెలంగాణా రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవని పేర్కన్నారు.తెలుగు రా ష్ట్రల అబివృద్ధికి అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

# హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు

## సేవలను ప్రారంభించిన డిజిపి రవిగుప్తా



ట్రాఫిక్ విభాగంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిజిపి రవిగుప్తా, చిత్రంలో సిటీ కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో సేవలందించేందుకు ఎన్ఎస్ఎస్ వాలింటర్లు చేరారు. మొదటి విడతగా 300 మంది విద్యార్థులు చేరగా దీనికి సంబం ధించిన కార్యక్రమాన్ని డిజిపి రవి గుప్తా బషీర్‌బాగ్‌లోని పోలీసు కమిషనర్ కార్యాల యంలో సోమవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి రవి గుప్తా మాట్లాడుతూ ప్రజల్లో ట్రాఫిక్ గురించి మరింత అవగాహన కలిగించేందుకు ఎన్ఎస్ఎస్ వాలింటర్ల సేవలు ఉపయోగపడతాయని అన్నారు.

ట్రాఫిక్ విభాగంలో ఇప్పటికే పోలీసులతో పాటు స్వచ్ఛంద సంస్థలు సేవలందిస్తుండగా వీరికి తోడుగా ఎన్ఎస్ఎస్ వాలింటర్లు కూడా చేరడం శుభ పరి ణామనని ఆయన తెలిపారు. రహదారి భద్రత గురించి ప్రజల్లో మరింత అవగాహన కలగాలని ఆయన చెప్పారు. రహదారి భద్రతను కచ్చితంగా పాటించడంతో పాటు ట్రాఫిక్ నియమావళిని అమలు చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వలంటర్ల సేవలు ట్రాఫిక్ నిర్వహణతో పాటు బాలికల సంరక్షణ, వ్యాపార సంస్థలు, బడా మాల్స్‌ల్లో వుండే స్పై కెమెరాల విషయంలో జాగ్రత్తగా వుండాలనే దానిపై వుందని అన్నారు. సిటీ ట్రాఫిక్ విభాగంలో సేవలందించేందుకు వచ్చిన ఎన్ఎస్ఎస్ వాలింటర్లకు వంద మంది బ్యాచ్ చొప్పున గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణా సంస్థలో అనేక అంశా పై శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలింటర్లను ట్రాఫిక్ కూడళ్లతోపాటు పెలికాన్ సిగ్నళ్ల వద్ద పాదచారులకు సహాయంగా వుండేందుకు బస్ స్టేషన్లు, బస్‌బేల వద్ద ప్రయాణీకులు ఎలా వుండాలనే దానిపై వివరిస్తారని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తారని ఆయన తెలిపారు. సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరిగే రోడ్డు ప్రమాదాలలో ఒక శాతం వాహనాల వాటా వున్న భారత్ లో 11 శాతం జరుగుతున్నాయని ఇది తీవ్రంగా ఆందోళన కలిగించేదని తెలిపారు.

హైదరాబాద్‌లో ప్రతీరోజు ట్రాఫిక్ ఉల్లంఘనులకు 15 వేల చలాన్లు జారీ అవుతున్నా వాహనదారుల్లో రహదారి భద్రత గురించి ఇంకా మార్పు రాకపోవ డం బాధాకరమని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖతో పాటు సర్కారీ విభాగాలు ఎన్ని చర్యలు తీసుకున్నా వాహనదారులు రహదారి భద్రతను కచ్చితంగా పాటించడం వల్లే మెరుగైన ఫలితాలను సాధించే వీలుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం సహా ట్రాఫిక్ డిసిపిలు వెంకటేశ్వర్లు, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శం కోసమే రైతు భరోసాకు మంత్రివర్గ ఉపసంఘం

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** ఆలస్యం చేయడానికి కాదని, రైతు భరోసా పథకం అమలులో ఆదర్శంగా ఉండేందుకే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు అని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. ప్రజాధనాన్ని కేవలం అర్హులకు మాత్రమే అందే విధంగా రైతుల అభిప్రాయలు, సూచనలను ఈ సంఘం స్వీకరించనుందన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో కష్టాల్లో ఉన్న రైతాంగానికి భరోసా ఇచ్చి వారి పురగతికి తోడ్పడటమే తమ ప్రభుత్వం బాధ్యత అని వ్యాఖ్యానించారు. సిఎం అంటే కటింగ్ మాస్టర్ కాదని, కరెక్టింగ్ మాస్టర్ అని చెప్పారు. ఈ నెల 25 రైతు నేస్తం వీడియా కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లని తెలిపారు. వివిధ పథకాల అమలులో దుబారా అరికట్టేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# నైనీ గనిలో త్వరలో బొగ్గు ఉత్పత్తి

## ఒడిశా ప్రధాన కార్యదర్శితో సింగరేణి సిఎండి భేటీ

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** ఒడిశా లోని నైనీ గని నుండి మూడు నెలల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం అవుతుందని సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ తెలిపారు. అంతేకాకుండా నైనీ సమీపంలో నిర్మించ తలపెట్టిన థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థల సేకరణపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు వీటికి సంబంధించి ఒడిశా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జైన్‌తో సోమవారం బలరామ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైనీ బ్లాక్ సంబంధించి అనుమతులు, రెండో దశ అటవీ అనుమతుల విషయంలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒడిశా ప్రభుత్వం కోరినట్లుగా వన్యప్రాణి నిర్వహణ ప్రణాళిక కింద 39 కోట్ల రూపాయలను డిపాజిట్ చేశామన్నారు. దీంతో ఇప్పటివరకూ 180 కోట్ల రూపాయలను చెల్లించినట్లయిందని వివరించారు.

# సెయింట్ మాథ్యూస్ ఓల్డ్ స్టూడెంట్స్ అధ్యక్షునిగా జగదీష్



**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** ఎన్ సెయింట్ మాథ్యూస్ పబ్లిక్ స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా నల్లూరి వెంకట జగదీశ్ ఎన్నికయ్యారు. విజయవాడలో సోమవారం పాఠశాల ప్రాంగణంలో అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఎన్నికైంది. సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా కురేటి జయనారాయణ, జూనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా అర్జా జైదీప్, సెక్రటరీగా గుర్జిత్ సింగ్ సహాని, సీనియర్ సెక్రటరీగా ఏషా, జూనియర్ సెక్రటరీగా సుహృత్ దుర్భ, కోశాధికారిగా కోవతా వెంటక సుబ్బారావు ఎన్నికయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ రాయప్పరెడ్డి కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ నూతన కార్యవర్గం 2027 సంవత్సరం మార్చి 31వ వరకూ అమల్లో ఉంటుంది. సభ్యుల నమోదు కార్యక్రమాన్ని 31 మార్చి 2025 వరకూ నిర్వహించనున్నారు. దేశ విదేశాలోల్లోని ఓల్డ్ స్టూడెంట్స్‌ను సభ్యులుగా చేర్చుకోవాలని నిర్ణయించారు. కాగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవంలో పూర్వపు విద్యార్థులతో స్పోర్ట్, కల్చరల్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

# కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కలిసి పదేళ్ల విధ్వంసాన్ని సరిదిద్దుదాం

## కేంద్రమంత్రి బండి సంజయ్‌తో కోమటిరెడ్డి వెంకటర్‌రెడ్డి



**హైదరాబాద్, జూన్ 24,ప్రభాతవార్త:** తెలంగాణలో గతపదేళ్ళుగా కెసిఆర్ కుటుంబం సృష్టించిన విధ్వంసాన్ని సరిదిద్దడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహాయ సహకారాలు చేసుకుంటూ ముందుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండ సంజయ్ చొరవ తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు,సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం ఢిల్లీలో కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్‌తో సమావేశమైన ఫోటోను కొమటిరెడ్డి వెంకటరెడ్డి 'ఎక్స్'వేదికపై పంచుకున్నారు. జాతీయ రహదారుల మంజూరుకు సహకరించాలని వచ్చే ఐదేళ్ళలో తెలంగాణకు అత్యధిక జాతీయ రహదారులు మంజూరు చేయాలని వెంకటరెడ్డి కోరారు.దీనికి సంజయ్ స్పందిస్తూ ఎన్నికల వరకే రాజకీయాలు అభివృద్ధిపై దృష్టితోనే ముందుకు సాగుతానని మీరు కూడా రాజ్యసభలో,లోక్‌సభలో పరస్పర సహకారంతో ముందుకు వచ్చి సహకరించాలని తెలంగాణ అభివృద్ధికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

# భారీగా ఐఎఎస్‌లు బదలీలు

>> విద్యుత్ శాఖ కార్యదర్శిగా రోనాల్డ్ రోస్‌ను బదిలీ చేస్తూ అదనంగా జెన్కో, ట్రాన్స్కో సిఎండి బాధ్యతలను అప్పగించింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా అమ్రాపాలీకి అదనపు బాధ్యతలు ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

| ఐఏఎస్‌ల పేర్లు | ప్రస్తుత పోస్టింగ్ | కొత్త పోస్టింగ్ |
|---|---|---|
| సవ్యసాచి ఘోష్ | టూరిజం,క్రీడల ముఖ్యకార్యదర్శి | పశు సంవర్థక ముఖ్య కార్యదర్శి |
| సంజయ్‌కుమార్ | పోస్ట్ కోసం వెయిటింగ్ | కార్మిక,ఉపాధి,శిక్షణ ముఖ్య కార్యదర్శి |
| ఎ.వాణిప్రసాద్ | అటవీ,పర్యావరణ ముఖ్యకార్యదర్శి | టూరిజం,క్రీడల ముఖ్య కార్యదర్శి |
| శైలజారామయ్యర్ | దేవాదాయ,ముఖ్యకార్యదర్శి | చేనేత, హస్తకళల ముఖ్యకార్యదర్శి |
| అహ్మద్ నదీమ్ | ప్లానింగ్,ముఖ్యకార్యదర్శి | అటవీ, పర్యావరణ ముఖ్య కార్యదర్శి |
| సందీప్‌కుమార్ సుల్తానియా | పంచాయితీరాజ్ ముఖ్యకార్యదర్శి | ఆర్థిక శాఖ ముఖ్య కార్యాదర్శి |
| సయ్యద్ అలీ రిజ్వి | ఇంధన ముఖ్యకార్యదర్శి | వాణిజ్యపన్నులు,ఎక్సైజ్ ముఖ్యకార్యదర్శి |
| సి.సుదర్శన్‌రెడ్డి | ఎండీ, మెట్రోపాలిటన్ వాటర్ సప్లయ్ | జీఏడీ కార్యదర్శి |
| జ్యోతి బుద్ధప్రకాశ్ | కమిషనర్,ట్రాన్స్‌పోర్ట్ | హౌజింగ్, రిజిస్ట్రేషన్లు కార్యదర్శి |
| సోనీ బాలదేవి | స్పెషల్ సెక్రటరీ,మెడికల్ | స్పోర్ట్ అథారిటీ, ఎండీ |
| కె.ఇలంబరితి | | రవాణా శాఖ, కమిషనర్ |
| రోనాల్డ్ రోస్ | జిహెచ్‌ఎంసీ కమిషనర్ | విద్యుత్ శాఖ కార్యదర్శి |
| ఎ.వి.రంగనాథ్ | ఐజిపి మల్టీజోన్ | జీహెచ్‌ఎంసీ, విజిలెన్స్ కమిషనర్ |
| ఎ.శ్రీదేవసేన | కమిషనర్,పాఠశాల విద్య | కాలేజ్,టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ |
| సర్ఫరాజ్ అహ్మద్ | జాయింట్ సీఈవో | హెచ్‌ఎండీఏ కమిషనర్ |
| డి.దివ్య | డైరెక్టర్,మున్సిపల్ | సీఈవో సెర్ప్,ప్రజావాణి నోడల్ |
| కె. అశోక్‌రెడ్డి, | పోస్ట్ కోసం వెయిటింగ్ | జలమండలి, ఎండీ |
| అనురాగ్ జయంతి | పోస్ట్ కోసం వెయిటింగ్ | జీహెచ్ఎంసి ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ |
| హెచ్‌కే పాటిల్ | అదనపు కలెక్టర్,రెవెన్యూ | ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ |
| అపూర్వ్ చౌహాన్ | అదనపు కలెక్టర్,జోగులాంబ | కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ |
| ఉపేందర్‌రెడ్డి | | శేర్‌లింగంపల్లి జోనల్ కమిషనర్ |
| హరిచందన | పోస్ట్ కోసం వెయిటింగ్ | రోడ్లు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి |
| ఎన్ ప్రకాశ్‌రెడ్డి | | పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ |
| అలగ్‌వర్షిణి | | ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి |
| వీపీ గౌతమ్ | పోస్ట్ కోసం వెయిటింగ్ | గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి |
| కృష్ణా ఆదిత్య | | ఉపాధి, శిక్షణ శాఖల డైరక్టర్ |
| భవేష్ మిశ్రా | | ఐటీ ఉప కార్యదర్శి |
| జి. రవి | పోస్ట్ కోసం వెయిటింగ్ | కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శి |
| కె.నిఖిల | డైరెక్టర్ టూరిజం | గ్రామీణాభివృద్ధి సీఈవో |
| యాస్మిన్ భాషా | పోస్ట్ కోసం వెయిటింగ్ | ఉద్యానవన శాఖ డైరక్టర్ |
| ఎస్ వెంకట్రావు | పోస్ట్ కోసం వెయిటింగ్ | ప్రొటోకాల్ డైరక్టర్ |
| పి. ఉదయ్‌కుమార్ | పోస్ట్ కోసం వెయిటింగ్ | వ్యవసాయ సంయుక్త కార్యదర్శి |
| బి.గోపి | | పశుసంవర్ధక డైరక్టర్‌గా అదనపు బాధ్యతలు |
| ప్రియాంక | పోస్ట్ కోసం వెయిటింగ్ | ఫిషరీస్ డైరక్టర్ |
| ఐలా త్రిపాఠి | పోస్ట్ కోసం వెయిటింగ్ | పోస్ట్ కోసం వెయిటింగ్‌టూరిజం డైరక్టర్ |
| కాత్యాయని దేవి | | రాష్ట్ర ఆర్థిక సంఘం ఎండీగ |
| ఇ.వి.నర్సింహారెడ్డి | డైరెక్టర్ గిరిజన సంక్షేమం | పాఠశాల విద్యా శాఖ డైరక్టర్ |
| సహదేవరావు | | వైద్య సేవలుఎండీగా |
| అభిషేక్ అగస్త్య | అదనపు కలెక్టర్,మేడ్చెల్ | ఖమ్మం మున్సిపల్ కమిషనర్ |
| బి.రాహుల్ | అదనపు కలెక్టర్,మంచిర్యాల | భద్రాచలం ఐటీడీఏ పీవో |
| పి. గౌతమి | అదనపు కలెక్టర్,సిరిసిల్ల | మూసీ అభివృద్ధి జేఎండీ |
| నిఖిల్ చక్రవర్తి | పోస్ట్ కోసం వెయిటింగ్ | ఈడీ,టిజిఐఐసి |
| పమిలా సత్పతి | పోస్ట్ కోసం వెయిటింగ్ | కలెక్టర్,కరీంనగర్ |

# 'జూడా'లకు 2024-25 సంవత్సర స్టైపెండ్ విడుదల

## రూ.406 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఆర్థిక శాఖ వెల్లడి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం జూనియర్ డాక్టర్ల సమ్మె నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకుంది. సీనియర్ రెసిడెన్స్ వైద్యులు, మెడికల్ కాలేజీ, పారామెడికల్ విద్యార్థు లకు 2024 25కు సంబంధించిన స్టైపెండ్ విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈమేరకు రూ.406 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. మొదటగా స్టైఫండ్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా జూడాల సమ్మె నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జూడాల డిమాండ్లను పరిశీలించారు. వైద్యానికి పెద్దపీట వేసేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా 2024 25 సంవత్సరానికిగాను ముందుగానే స్టైపెండ్ నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే, తమ మిగతా డిమాండ్లను నెరవేర్చేవరకూ సమ్మె కొనసాగిస్తామని జూడాల ప్రతినిధులు స్పష్టం చేశారు.

# లోటు నుంచి మిగులుకు కరెంటు ఖాతా

## విదేశీ పెట్టుబడులు, ప్రవాసుల జమలే కీలకం

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఆర్థికసంవత్సరంలో మొట్టమొదటిసారిగా కరెంటుఖాతా 0.6శాతం మిగులు సాధించింది. మార్చి త్రైమాసికంలో సేవలరంగ ఎగుమతులు, విదేశీ జమలు పెరగడంతోనే కరెంటు ఖాతా లోటునుంచి మిగులుకు మారింది. ఏడాదిక్రితం ఇదే క్రమంలో కరెంటుఖాతాలోటు1.3 బిలియన్ డాలర్లుగా నిలిచింది. అంటే జిడిపిలో 0.2శాతంగా ఆనాడు రిజర్వుబ్యాంకుప్రకటించింది. అలాగే ఈ ఆర్థికసంవత్సరం అంతకుముందున్న త్రైమాసికంలో కూడా లోటుతోనే నడిచింది. 8.7 బిలియన్ డాలర్లు లేదా జిడిపిలో ఒకటిశాతం చొప్పున నమోదయింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో కరెండుఖాతా లోటు జిడిపిలో 0.7శాతానికి తగ్గింది. అంటే 23.2 బిలియన్ డాలర్లుగా ఉంది. అంతకుముందు 2023 ఆర్థికసంవత్సరంలో జిడిపిలో రెండుశాతం లేదా మొత్తం 67 బిలియన్ డాలర్లుగా ఉన్న లోటు క్రమేపీ తగ్గుతూ వచినచందని ఆర్బీఐ ప్రకటించింది. చెల్లింపుల్లో సముతుల్యత కరెంటుఖాతా వివరాలను ఆర్‌బిఐ విడుదల చేసింది. జనవరి మార్చి త్రైమాసికంలో వాణిజ్య లోటు 50.9 బిలియన్ డాలర్లుగా ఉంది. ఏడాది క్రితం 52.6 బిలియన్ డాలర్లనుంచి వాణిజ్య లోటు తగ్గింది. సేవలరంగ నికర రాబడులు 42.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. 41.శాతం వృద్ధితో ఈ రంగంలో 39.1 బిలియన్ డాలర్లకంటే ఎక్కువగా 42.7 బిలియన్ డాలర్లు నమోదయి నట్లు సెంట్రల్ బ్యాంకు వెల్లడించింది. అందు వల్లనే కరెంటు ఖాతా లోటునుంచి మిగులులోకి మారిందని ఆర్‌బిఐ వివరించింది. ప్రాథమిక ఆదాయ ఖాతాలో చెల్లింపులు 14.8 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ప్రైవేటు రంగ రాబడుల బదలీలంటే విదేశాల్లో ఉన్న భారతీ యులు పంపించే సొమ్ము జమలు కూడా 11.9 శాతానికి పెరిగి 32 బిలియన్‌డాలర్లుగా ఉన్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. ప్రవాస భారతీయ డిపాజిట్లు కూడా జనవరి మార్చి త్రైమాసికంలో 3.6 బిలియన్ డాలర్లనుంచి 5.4 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

# చిట్టచివరి సూపర్ 8లో భారత్ గెలుపు

## 24 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి

**గ్రాస్ ఐస్లెట్,(సెయింట్ లూసియా), జూన్ 24:** టి20 సూపర్8 మ్యాచ్‌లో పోటాపోటీగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై భారత్ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా ఐదు వికెట్ల నష్టానికి 205 పరుగులుచేస్తే తదనంతరం బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా జట్టు ఏడు వికెట్ల నష్టానికి 181 పరుగులుచేయడంతో భారత్ 24 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈవిక్టరీతో భారత్ సెమీస్‌కు దూసుకువెళ్లింది. సెయింట్‌లూయిస్‌లో జరిగిన ఈ కీలక మ్యాచ్‌లో రోహిత్‌శర్మ ఈసారి రెచ్చిపోయాడు. 92 పరుగులుచేసి శివాలెత్తిపోయాడు. చిట్టచివరి సూపర్8 మ్యాచ్‌లో టీమిండియా స్కోరు 200 దాటించింది. తన కెప్టెన్సీలో రెండు ఐసిసిట్రోఫీలు లాగేసారనే కసితోనేమో సిక్సర్లతో మోత మోగించాడు. దాంతో పవర్‌ప్లేలో టీమిండియా స్కోరు రాకెట్ వేగంతో పరుగులుతీసింది. ఫాస్టెస్ట్ ఫిఫ్టీతో రికార్డుబ్రేక్‌చేసిన హిటమ్యాన్ ఔట్ అయ్యాక సూర్యకుమార్ యాదవ్ 31, వెస్‌కెప్టెన్ హార్థిక్ పాండ్యా 27 పరుగులతో మెరుపులు మెరిపించాడు. దాంతో టీమిండియా నిర్ణీత ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికే 205 పరుగులుచేసింది ఈసీజన్‌లో ఇదే అత్యంత భారీ స్కోరునమోదుచేసింది. పొట్టివరల్డ్‌కప్‌లో బిగ్‌ఫైట్‌గా చూస్తున్న ఈ పోరులో కెప్టెన్ రోహిత్‌శర్మ 92 పరుగులుచేసి ఆశ్చర్యపరిచాడు. 41 బ ంతుల్లో ఏడుఫక్షర్లు ఎనిమిది సిక్స్‌లతో వీర విహారంచేసాడు. తన మార్క్‌షాట్‌లతో బంతిని స్టాండ్స్‌లోకి పంపిస్తూ షాన్‌దార్ ఆటను చూపించాడు. ఓపెనర్‌గా విరాట్:కోహ్లీ మరోసారి జీరోకే పరిమితం అయి వెనుదిరిగినా కెప్టెన్ ఒత్తిడికి లోనుకాలేదు. తన పవర్ హిట్టింగ్‌తో హిట్‌మ్యాన్ ఆసీస్ బౌలర్ల ధైర్యాన్ని దెబ్బతీసాడు. మిచెల్‌స్టార్క్ వేసిన రెండో ఓవర్‌లో రోహిత్ ఒక రేంజిలో రెచ్చిపోయాడు. వరుసగా ఆరు, ఆరు, నాలుగు, ఆరు చొప్పున బాదిస్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. ఒకదశలో భారత ఇన్నింగ్స్ 4.1 ఓవర్‌వద్ద వర్షం మొదలయింది, పదినిమిషాల తర్వాత ఆట మొదలుకాగానే రోహిత్ మళ్లీ చెలరేగాడు. డబుల్ హ్యాట్రిక్ హీరో ప్యాట్‌కమిన్స్, ఆడమ్ జంపా, స్టాయినిస్ ఒక్కరిని వదలకుండా ఉతికేశాడు. ఈ క్రమంలోనే 19 బంతుల్లో ఫిఫ్టీతో రికార్డు సాధించాడు. రన్‌రేట్ 11కు తగ్గకుండా ఆడిన రోహిత్ రిషబ్‌పంత్‌తోకలిసి రెండో వికెట్‌కు 87 పరుగులుచేసాడు. అయితే స్టాయినిస్ ఓవర్‌లో పంత్ బౌండరీ వద్ద హేజిల్‌వుడ్‌చేతికి చిక్కడంతో ఆసీస్ ఊపిరితీసుకుంది. ఆకాసేపటికే సెంచరీకి చేరువగా వస్తున్న రోహిత్‌ను మిచెల్ స్టార్క్ సూపర్ యార్కర్‌తో బౌల్డ్‌చేసాడు.



# రాములమ్మ ఈజ్ బ్యాక్



ఎన్‌కెఆర్21 మూవీ టాలీవుడ్ సీనియర్ నటి విజయశాంతి కీలకపాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే విజయశాంతి పుట్టిన రోజు సందర్భంగా మూవీ నుంచి రాములమ్మ ఫస్ట్‌లుక్‌తో పాటు స్పెషల్ అండ్ పవర్‌ఫుల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. టాలీవుడ్ స్క్రీన్ లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో విజయాలు అందుకున్న నటి విజయశాంతి. హీరోలకు దీటుగా యాక్షన్ ఎపిసోడ్స్‌లో నటించి సంచలనం సృష్టించారు. లేడీ అమితాబ్, లేడీ సూపర్‌స్టార్‌గా పేరు సంపాదించుకున్నారు. అయితే ఆమె నటించిన పలు హిట్ చిత్రాల్లో కర్తవ్యం కూడా ఒకటి. తెలుగు తెరపై ఒక చరిత్ర సృష్టించిన ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్ వైజయంతిగా నటించి విజయశాంతి సూపర్‌స్టార్ అయ్యారు. అప్పటి వరకు పోలీసు పాత్రలో ఇతర ఏ నటి కూడా అంత పవర్‌ఫుల్‌గా నటించలేదు. కానీ విజయశాంతి మాత్రం నటించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఆ సినిమా అప్పట్లో ప్రేక్షకులపై చాలా ప్రభావం చూపించింది. ఎందరికో స్ఫూర్తిని కూడా ఇచ్చింది.

అయితే ఇప్పుడు చాలా యేళ్ల తర్వాత మళ్లీ విజయశాంతి పోలీసు ఆఫీసర్ వైజయంతిగా కనపడనున్నారు. అది నందమూరి కళ్యాణ్‌రామ్ చిత్రం కోసం. డెవిల్ సక్సెస్ తర్వాత నందమూరి కళ్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఎన్‌కెఆర్21. యాక్షన్ జానర్‌లో రానున్న ఈ చిత్రంతో ప్రదీప్ చిలుకూరి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. అయితే విజయశాంతి పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి రాములమ్మ ఫస్ట్‌లుక్‌తో పాటు స్పెషల్ అండ్ పవర్‌ఫుల్ రాములమ్మ ఫస్ట్‌లుక్‌తో పాటు స్పెషల్ అండ్ పవర్‌ఫుల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. 'వైజయంతి ఐపీఎ. తన పట్టుకుంటే పోలీసు తుపాకీకి ధైర్యం వస్తుంది. వేసుకుంటే యూనిఫామ్‌కు పౌరుషం వస్తుంది. తనే ఒక యుద్ధం. నేనే తన సైన్యం అంటూ విజయశాంతిని ఉద్దేశిస్తూ కళ్యాణ్‌రామ్ చెప్పే డైలాగ్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇందులో విజయశాంతి యాక్షన్ మోడ్‌లోనూ కనిపించింది. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా అదిరిపోయింది. కాగా, సినిమాను అశోక క్రియేషన్స్ నిర్మిస్తోంది. అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన కళ్యాణ్‌రామ్ చెప్పే డైలాగ్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇందులో విజయశాంతి యాక్షన్ మోడ్‌లోనూ కనిపించింది. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా అదిరిపోయింది. కాగా, సినిమాను అశోక్ క్రియేషన్స్ నిర్మిస్తోంది. అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన కళ్యాణ్‌రామ్ ఫస్ట్ లుక్ కూడా ప్రేక్షకులను ఆకట్టు కుంటుంది.

# 'భారతీయుడు 2' ట్రైలర్ విడుదల

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీబడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈచిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. చిత్రయూనిట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలో నేడు 'భారతీయుడు 2' ట్రైలర్‌ను తెలుగు, తమిళ హిందీ భాషల్లో విడుదలైంది. 'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సిడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. 'భారతీయుడు 2' ట్రైలర్ అనౌన్స్ మెంట్ డేట్‌ను తెలియజేస్తూ మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో ముసలి పాత్రలోని కమల్‌హాసన్ ట్రాలీబ్యాగ్‌తో మెట్లు ఎక్కుతున్నారు. అంటే పోస్టర్‌తో ట్రైలర్ వచ్చేస్తుందనే విషయాన్ని సింబాలిక్‌గా చక్కగా చెప్పినట్లుంది పోస్టర్ చూస్తుంటే, అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సేనాపతిగా 'భారతీయుడు' చిత్రంలో కమల్ హాసన్ మెప్పించారు. ఇప్పుడు దీనికి కొనసాగింపుగా 'భారతీయుడు 2' రానుంది. మూవీపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. సేనాపతిగా మరోసారి కమల్ హాసన్ బాక్సీఫీస్ రికార్డులను తిరగరాయబోతున్నారోనంటూ అభిమానులు, సినీ ప్రేమికులు, ట్రేడ్ వర్గాలు సహా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'భారతీయుడు 2' సినిమాపై ఉన్న అంచనాలకు అనుగుణంగా ప్రమోషనల్ ప్లానింగ్ టీమ్ కంటెంట్‌ను ప్రేక్షకులకు అందిస్తోంది. కమల్‌హాసన్ టైటిల్‌పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్‌అగర్వాల్, రకుల్‌ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రవి వర్మన్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి అనురుద్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఎ.శ్రీకర ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్‌గా టి.ముత్తు రాజ్‌గా వర్క్ చేస్తున్నారు. బి.జయమోహన్, కబి లన్ వైరముత్తు, లక్ష్మీ శరవణకుమార్‌లతో కలిసి డైరెక్టర్ శంకర్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ కలయిక ప్రేక్షకులకు తిరుగులేని సినిమాటిక్ ఎక్స్ పీరియెన్స్‌ను అందిస్తుందనటంలో సందేహం లేదు. భారీ బడ్జెట్ తో 'భారతీయుడు 2'లో క్రియేటివ్ బ్రిలియన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఇది సినిమా ప్రపంచంలో ఓ సరికొత్త మైలురాయిని క్రియేట్ చేయడానికి సిద్ధంగా ఉంది. సినిమా చూసి ప్రేక్షకుల్లో గొప్ప ఆలోచన రేకెత్తించేలా సినిమాలు చేస్తూ తన అభి రుచి చాటుకుంటున్న లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ జులై 12న ఇండియన్ 2 పేరుతో తమిళంలో, భారతీయుడు 2 పేరుతో తెలుగు, హిందుస్థానీ పేరుతో హిందీలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.



# షారుక్ సరసన సమంత?



'మా ఇంటి బంగారం'గా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది అందాల నాయిక సమంత. దక్షిణాది చిత్ర పరిశ్రమలో టాప్ నటిగా వెలుగొందుతున్న ఈ భామ త్వరలో పూర్తిస్థాయి చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టినట్లుగా తెలుస్తోంది. 'మా ఇంటి బంగారం'గా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది అందాల నాయిక సమంత. దక్షిణాది చిత్ర పరిశ్రమలో టాప్‌నటిగా వెలుగుగొందుతున్న ఈ భామ త్వరలో పూర్తి స్థాయి చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనున్నట్లు తెలుస్తోంది. అగ్రకథానాయకుడు షారుక్ ఖాన్ హీరోగా ప్రముఖ దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీ 'డంకీ'ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఇప్పుడిదే కాంబినేషన్‌లోనే మరో సినిమా పట్టాలెక్కనున్నట్లు సమాచారం. షారూక్ సరసన నటించేందుకు సమంతను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. దేశభక్తి నేపథ్యంలో, యాక్షన్ కథాంశంతో రూపొందనున్న ఈ సినిమాలో నటించేందుకు సమంత ఆసక్తి చూపిస్తున్నట్లు సన్నిహితవర్గాల్లో చర్చ జరు గుతోంది. ఇంకా పేరు ఖరారు కాని ఈచిత్రం స్క్రిప్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయట. వచ్చే ఏడాది ఈ సినిమాని సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు సినీ వర్గాలు తెలిపాయి.

# తెలుగు సినీ నిర్మాతల సమావేశం

తెలుగు చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, రాష్ట్రంలో సినిమా రంగం అభివృద్ధికి ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో సినీ రంగం విస్తరణకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. సినీ పరిశ్రమ ఇబ్బందులను శ్రీపవన్ కళ్యాణ్



గారికి నివేదించనున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌గారు ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్‌గారితో సమావేశానికి హాజరైన నిర్మాతలు అల్లు అరవింద్, శ్రీ సిఅశ్వినీద్, ఏ.ఎం. రత్నం, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), దిల్‌రాజు, బోగవల్లి ప్రసాద్, డివి.వి.దానయ్య, శ్రీమతి సుప్రియ, ఎన్.వి.ప్రసాద్, బన్నీవాసు, నవీన్ ఎర్నేని, నాగవంశీ, టి.జి.విశ్వప్రసాద్, వంశీ కృష్ణ తదితరులున్నారు.

# 'ఎఐఆర్ : ఆల్ ఇండియా ర్యాంకర్స్' లాంచ్

ఈటీవీ విన్ తన లేటెస్ట్ వెబ్ సిరీస్ 'ఎఐఆర్: ఆల్ ఇండియా ర్యాంకర్స్' అనౌన్స్‌మెంట్‌తో మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. వెబ్ సిరీస్ ప్లాట్‌ఫారమ్‌లో పెరుగుతున్న ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా క్వాలిటీ కంటెంట్‌కి ఇది ప్రామిస్ చేస్తోంది. సందీప్‌రాజ్ షో రన్నర్‌గా వున్న ఈ సిరీస్‌కి జోసెఫ్ క్లింటన్ రైటర్, డైరెక్టర్. పూజా కార్యక్రమాలతో ప్రాజెక్ట్ అఫీషియల్‌గా లాంచ్ అయ్యింది. ఈ లాంచింగ్ ఈవెంట్ సిరీస్‌కు నాంది పలికింది. పరిశ్రమ నుంచి ప్రముఖులతో పాటు టీం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలతో ప్రాజెక్ట్ అఫీషియల్‌గా లాంచ్ అయ్యింది. ఈ లాంచింగ్ ఈవెంట్ సిరీస్‌కు నాంది పలికింది. పరిశ్రమ నుంచి ప్రముఖులతో పాటు టీం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్మాత ఎఎస్కెఎన్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ సిరీస్‌కి ఒక ఇంట్రస్టింగ్ టోన్‌ని సెట్ చేస్తుంది. 'ఎఐఆర్: ఆల్ ఇండియా రాంకర్స్' ఫ్యాన్ డ్రామా అండ్ ఇంటెన్సిటీ వున్న సిరిస్‌ని హింట్ ఇస్తోంది. 'ఎఐఆర్ : ఆల్ ఇండియా ర్యాంకర్స్' ఒక థ్రిల్లింగ్ వెంచర్‌గా రూపొందుతోంది.



# ఆహాలో న్యూ ఏజ్ ఫిల్మ్ 'లవ్ మౌళి' స్ట్రీమింగ్

100% తెలుగు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ ఆహా తిరుగులేని వినోదాన్ని అందించటంలో ఎల్లప్పుడు ముందుంటుదనటంలో సందేహం లేదు. ప్రతీ వారం కొత్త సినిమాలు, సిరీస్‌లు, షోస్‌ను అందిస్తోంది. అందులో భాగంగా నవదీప్ లేటెస్ట్ ఫిల్మ్ 'లవ్ మౌళి' ఈ లిస్టులో చేరింది. ఈ న్యూ ఏజ్ యూత్ ఫుల్ డ్రామా ఆహాలో ప్రేక్షకులను జూన్ 27 నుంచి అలరించనుంది. అవనీంద్ర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని సీ స్పేస్, నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ నిర్మించాయి. జూన్ 7న 'లవ్‌మౌళి' చిత్రం థియేటర్స్‌లో విడుదలైంది. ఓ డిఫరెంట్ కంటెంట్‌ను అందించిన విధానం, నేటి జనరేషన్‌కు కనెక్ట్ అయ్యేలా ఉంది. నవదీప్ తన కెరీర్‌లో బెస్ట్ పెర్ఫామెన్స్‌ను అందించారు. ఆయనలోని నటుడ్ని 2.0 వెర్షన్‌లో చూపించిన చిత్రమిది. వైవిధ్యమైన సినిమాలు చూడాలనుకునే ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది. ఈ అద్భుతమైన సినీ ప్రయాణాన్ని వీక్షించే అవకాశాన్ని వదులుకోవద్దు. జూన్ 27న ఆహాలో లవ్ మౌళి చిత్రాన్ని చూడటానికి సిద్ధం కండి. నటీనటులు: నవదీప్, పంఖురి గిద్వాని, భావనసాగి, మిర్చి హేమంత్, మిర్చి కిరణ్ తదితరులు. సాంకేతిక వర్గం నిర్మాతలు: సీస్పేస్, నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్, డైరెక్టర్: అవనీంద్ర, మ్యూజిక్: గోవింద్ వసంత్, బ్యాగ్రౌండ్ స్కోర్: క్రిష్ణ, పాటలు: అనంత్ శ్రీరాం, ఆర్ట్: కిరణ్ మామిడి, కొరియోగ్రఫీ: అజయ్ శివశంకర్, కాస్ట్యూమ్స్: అన్షి గుప్తా, డిఐ: పొయెటిక్ స్టూడియోస్ (కొచ్చి), వి.ఎఫ్.ఎక్స్: నాగు, సౌండ్ డిజైన్: ధ్వని స్టూడియోస్.






# రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు మూవీ!

దర్శకధీరుడు రాజమౌళి-మహేష్ బాబు సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? అంటూ మహేష్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీపై





ఎం.ఎం కీరవాణి మాట్లాడుతూ, ఈ వారమే స్టోరీ లాక్ అయిందని, టెస్ట్ షూట్స్ జరుగుతున్నాయని, జులై లేదా ఆగస్టులో మ్యూజిక్ వర్క్ స్టార్ట్ చేస్తా' అని చెప్పుకొచ్చారు. కాగా తాజాగా వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం, ఈ సినిమాలో నటించే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌ల ఎంపికపై ప్రస్తుతం రాజమౌళి ఫోకస్ పెట్టాడు అని, వారి కోసం ప్రస్తుతం టెస్ట్ షషూట్స్ కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. అన్నట్టు టెస్ట్ షూట్స్ కోసం కేవలం తెలుగు నటీనటులనే కాకుండా, హిందీ, తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులను కూడా పిలుస్తున్నారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌ల ఎంపిక పూర్తి అయ్యాక, ప్రధాన పాత్రలపై జక్కన్న ఫోకస్ పెడుతారు. కాగా ఈ మూవీలో ఓ హీరోయిన్‌గా చెల్సీ ఎలిజబెత్ ఇస్లాన్ నటించనున్నట్లు ఆ మధ్య వార్తలు వచ్చాయి.

# ఫ్యాన్‌కు శృతి సీరియస్ వార్నింగ్

విశ్వనాయకుడు కమల్‌హాసన్ నటవారసురాగా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి తనకంటూ స్పెషల్ స్టార్‌డమ్ సంపాదించుకుంది. హీరోయిన్ శ్రుతిహాసన్. నటిగా, సింగర్‌గా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగు, హిందీ తమిళ భాషలలో స్టార్ హీరోలతో జతకట్టి సూపర్ హిట్స్ అందుకుంది. ఎప్పుడూ చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉండే ఈ బ్యూటీ, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గానే ఉంటుంది. తన అప్డేట్స్‌ను ఫొటోస్ అండ్ వీడియోస్‌ను షేర్ చేస్తూ వైరల్ అవుతూనే ఉంటుంది. ఇక ఈ క్రమంలోనే తాజాగా తన ఫాలోవర్లతో ఇన్ స్టాచిట్ చాట్ నిర్వహించింది ఈ బ్యూటీ. అయితే ఈ చిట్‌చాట్‌లోనే ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నకు స్ట్రాంగ్ కౌంటరిచ్చింది. ఆస్క్ మీ సమ్‌థింక్ అని తన అభిమానులతో శృతి మొదలెట్టిన చిట్‌చాట్లో.. ఓ ఫ్యాన్ సౌత్ ఇండియన్ ఆక్సెంట్‌లో ఏదైనా చెప్పాలని శృతిని రిక్వెస్ట్ చేశాడు. అయితే ఈ రిక్వెస్ట్‌కే సీరియస్ అయిన శృతి ఈ రకమైన జాతి వివక్షను తాను అసలు సహించను అంటూ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చింది. అంతేకాదు మమ్మల్ని ఇడ్లీ, సాంబర్ అంటూ పిలిస్తే ఊరుకునేది లేదని చెప్పింది. మీరు మమ్మల్ని ఎప్పటికీ అనుకరించలేరని, కాబట్టి సౌత్ ఇండియన్స్‌లా ఉండాలని ఎప్పటికీ ట్రై చేయకండి



అనసీరియస్ అయింది. ఎలా పడితే అలా పిలిస్తే దాన్ని కామెడీగా తీసుకోమని, సౌత్ ఇండియన్ భాషలో ఏదైనా చెప్పమని అడిగావు కదా.. నోరుమూసికుని వెళ్లు అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. తన రియాక్షన్ అండ్ సీరియస్ రిప్లైతో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.


# నా జీవితంలో మర్చిపోలేని చిత్రం

హీరోయిన్ చాందిని

దాదాపు రెండు దశాబ్దాల క్రితం కన్నడలో సంచలన విజయం సాధించిన చిత్రం 'ఎ'. అప్పట్లో దాదాపు 365 రోజులు కన్నడలో ప్రదర్శింపబడి ఆశ్చర్యపరిచిన 'ఎ' తాజాగా మూడు వారాల క్రితం రిలీజ్ అయ్ అంతే సంచలనాన్ని క్రియేట్ చేసింది. దాదాపు మార్నింగ్ నుంచి బారులు తీరి జనాలు ఈ సినిమాను వీక్షించారు. తాజాగా ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో రీ రిలీజ్ అయింది. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటర్ లింగం యాదవ్ ఆధ్వర్యంలో ప్రెస్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ బిజెపి లీడర్ రామచంద్రరావు, లింగం యాదవ్, సురేష్‌లతో పాటు హీరోయిన్ చాందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఎ' చిత్రంలో నేను నటిస్తారని ఊహించ లేదు. దాదాపు 300 మంది ఆర్టిస్టు లను సెలెక్ట్ చేసి లాస్ట్‌లో నన్ను తీసుకోవడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నన్ను ప్రేక్షకులు ఈ చిత్రంలో హీరోయిన్‌గానే గుర్తించడం నాకు ఆనందంగా ఉంది. మా డిస్ట్రిబ్యూటర్ లింగం యాదవ్ ఈ చిత్రాన్ని 4కె చేసి ఇన్నేళ్ల తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకులకు మరోసారి ఈ చిత్రాన్ని అందించినందుకు థ్యాంక్స్ చెప్తున్నాను. అలాగే మాకు ఇంతటి విజయాన్ని దశాబ్దాల నుంచి అందించిన ఈ చిత్రం సీక్వెల్ ప్లాన్ చేస్తున్నాము. మా హీరో ఉపేంద్రతో కూడా చర్చలు జరిగాయి. మా రైటర్స్ వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా సీక్వెల్ విషయాలు త్వరలో మీకు అఫీషియల్‌గా వెల్లడిస్తాను అన్నారు.



# నిద్రపోయే ముందు మేకప్ తీస్తున్నారా?



**మేకప్ ఇది మనల్ని రోజంతా అందంగా కనిపించేలా చేసినా రాత్రి పడుకునే ముందు మాత్రం దీన్ని పూర్తిగా తొలగించక తప్పదు.**

లేదంటే వివిధ రకాల చర్మ సౌందర్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐ మేకప్ విషయంలోనూ ఇది వర్తిస్తుందంటూన్నారు నిపుణులు. ఒక బద్ధకంతో కంటికి వేసుకున్న మేకప్ తొలగించకపోతే మాత్రం కళ్ల కింద నల్లటి వలయాలు, కంటికి సంబంధించిన ఇన్ఫెక్షన్లు తప్పవంటున్నారు. మరి, ఇంతకీ పడుకునే ముందు ఐ మేకప్ తొలగించుకోకపోతే ఎలాంటి సమస్యలొస్తాయి? దీన్ని సరైన పద్ధతిలో తొలగించుకోవడమెలా? తెలుసుకుందాం.. వివిధ పనుల రీత్యా అలసిపోయి ఇంటికి చేరుకోవడం, ఆలస్యమవడం. ఇలా కారణమేదైనా రాత్రయ్యేసరికి ఒక రకమైన బద్ధకం ఆవహిస్తుం టుంది. దీంతో ఏదో పైపైన మొహం కడిగేసుకొని మేకప్ సంగతి రేపు చూసుకుందాంలే అనుకుంటారు చాలామంది. అయితే ఈ అజాగ్రత్తే లేనిపోని కంటి సమస్యల్ని తెచ్చిపెడుతుందని చెబుతున్నారు నిపుణులు.

**చర్మ అలర్జీలు తప్పవు..** కంటి మేకప్ తొలగించుకోకుండా ఏదో పైపైన శుభ్రం చేసుకొని పడుకుంటుంటారు కొంతమంది అమ్మాయిలు. దీనివల్ల రాత్రి మనకు తెలియకుండానే కళ్లు దురద పుట్టచ్చు. నలపచ్చు దాంతో మేకప్ కళ్లలోకి చేరుతుంది. అలాగే అటు ఇటూ దొర్లే క్రమంలో దిండ్లు, బెడ్‌షీట్స్‌కి సైతం మేకప్ అంటుకుంటుంది. అక్కడి నుంచి చర్మం పైకి చేరి లేనిపోని ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. కాబట్టి ఈ సమస్యలన్నీ తలెత్తకూడదంటే కాస్త ఓపిక చేసుకొని ఐ మేకప్‌ని తొలగించుకోవడం మంచిది.

**మస్కారా తొలగిస్తున్నారా?** ...కనురెప్పల్ని తీర్చి దిద్దుకోవడానికి, వాటిని వంపులు తిరిగేలా చేయడానికి మస్కారా వాడడం మనకు అలవాటే అయితే ఇది రెప్పలకు మందంగా అంటుకొని.. వాటిని అలాగే బిగుసుకుపోయేలా చేస్తుంది. తద్వారా కనురెప్పల్లోని నూనె గ్రంథులు మూసుకు పోతాయి. ఇక రాత్రంతా కూడా మస్కారా పెట్టుకొని ఉండడం వల్ల రెప్పలకు తేమ అదక అవి తమ సహజత్వాన్ని కోల్పోతాయి. పెళుసుబారిపోయి తెగిపోయే ప్రమాదమూ లేకపోలేదు. ఇదిలాగే కొనసాగితే కనురెప్పలు క్రమంగా పల్చబడి కంటి అందం దెబ్బ తిం టుంది. కాబట్టి రాత్రి ఇంటికి చేరుకున్న తర్వాత మస్కారాను పూర్తిగా తొలగించుకోవడం మంచిది.

**నల్లటి వలయాలొస్తాయ్ !** .రోజంతా అలసి పోయిన శరీరం రాత్రి పడుకున్నప్పుడు విశ్రాంతి



తీసుకున్నట్లే. కళ్లూ రాత్రిపూట రిలాక్స్ వుతాయి. ఈ క్రమంలో కళ్ల చుట్టూ ఉండే చర్మకణాలు యాక్టివేట్ అయి అక్కడ చర్మాన్ని రిపేర్ చేసుకుంటాయి. అయితే రాత్రి పూట మేకప్ తొలగించకుండా అలాగే పడుకోవడం వల్ల దీనిలోని రసాయనాలు ఈ కణాలు పనితీరును అడ్డుకుంటాయి. తద్వారా కళ్ల కింద నల్లటి వలయాలు, కంటి చుట్టూ వాపు.. వంటి సమస్యలొస్తాయి. ఫలితంగా చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు అలుముకుంటాయి. కాబట్టి రాత్రి పూట కల్లకు వేసుకున్న మేకప్ తొలగించి వాటికి కాస్త సాంత్వన ఇవ్వడం మంచిదంటున్నారు నిపుణులు. □



# ఫ్రెండ్లీ పోలీసింగ్ పెరగాలి

**పల్నాడు.. ఒకప్పుడు పౌరుషానికి మారుపేరు. తెలుగు రాష్ట్రాలకే తెలిసిన ఆ పేరు ఇప్పుడు దేశం మొత్తానికి పరిచయమైంది. అయితే అది అలనాటి చరిత్రను తెలియజేస్తూ కాదు.. గొడవలు, అల్లర్లతో అప్రతిష్ఠ మూటగట్టుకుంది. వాటిని అదుపు చేయలేక ఇద్దరు ఎస్పీలు బదిలీ అయ్యారు. ఆ తరవాత వచ్చారు మలికా గర్గ్. 'మగవాళ్ల వల్లే కాలేదు. ఈమె ఏం చేయగలుగుతుందను కున్న వాళ్ల నోళ్లను తన పనితనంతో మూయించి, అందరిచేతా 'శభాష్' అనిపించుకున్నారు. ఆవిడ గూర్చి తెలుసుకుందాం..**

ఐఐటి నుంచి సివిల్స్‌కెలా? . మాది ఢిల్లీ ఐఐటి ఢిల్లీలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చదివా. ఆఖరి ఏడాది వరకూ తరవాతేంటన్నది తెలియలేదు. మానాన్న కూడా పిఎస్ అధికారే. ఆయన స్ఫూర్తితో సివిల్స్ వైపు అడుగేశా. తొలి ప్రయత్నం విఫలమైనా రెండో ప్రయత్నంలో ఐపిఎస్ సాధించా. 2015 బ్యాచ్ మాది. మొదటి పోస్టింగ్ బెంగాల్‌లో. అక్కడ మూడేళ్లే చేశాక కృష్ణా జిల్లాకి అడ్మిన్ ఏఎస్పీగా వచ్చా. అక్కడి నుంచి ప్రకాశం జిల్లాకి ఎస్పీగా పదోన్నతిపై వెళ్లా. తిరుపతిలోనూ 20 రోజులు చేశా. వెనక ఏం జరిగిందో తెలియదు కానీ. బదిలీ అయ్యి వేరే ప్రాంతానికి వెళ్లిపోయా.

**పల్నాడుకి వెళ్లాలన్నప్పుడు...** ఓరోజు పల్నాడు ఎస్పీగా వెళ్లాలని ఆదేశాలొచ్చాయి. అప్పటికి నేను ఛండీ గఢ్‌లో ఎన్నికల అబ్జర్వర్‌గా ఉన్నా. ఇంకా వారం పనిచేయాల్సి ఉంది. కానీ.. వెంటనే బయల్దేరాలంటే రాత్రికి రాత్రి నరసరావుపేటకు వచ్చా. అప్పటికే ఇద్దరు ఎస్పీలు బదిలీ అయ్యారు. నేను చేయగలనా అన్న ఆలోచనా వచ్చింది.కానీ ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ముందుకెళ్లాలన్న తత్వం కాదు. అందుకే వెంటనే విధుల్లో చేరిపోయా.

**భాష ఇబ్బందేమైనా....** పల్నాడు నాకు ముందు నుంచీ పరిచయమే. ప్రకాశం జిల్లాలో చేస్తున్నప్పుడు కింది స్థాయి సిబ్బంది చాలావరకూ ఆ ప్రాంతంవారే. దాని గురించి చాలా గొప్పగా చెప్పేవారు. అలాంటిచోట ఇలా గొడవలు జరగడం బాధించింది. ఆ అల్లర్లకు కారణాలపై కొంత అధ్యయనం చేశా. పెద్ద ఎత్తున హింస చెలరేగుతున్నా వీళ్లపై పోలీసులు కేసులు నమోదు చేయట్లేదు. రాజీ కుదిర్చి పంపేస్తున్నారు. అందుకే ఏ మాత్రం భయపడట్లేదని అర్థమైంది. దాంతో ఇలా దాడులు, అల్లర్లకు పాల్పడుతున్నారు. అది గ్రహించాక ఈ అల్లరి మూకలపై కేసులు పెట్టించడం, ఎక్కడిక్కడ అరెస్టులుచేసి, రిమాండ్‌లకు పంపడం చేశా. బైండోవర్లు, రౌడీషీట్లూ తెరిపించా. దీంతో పరిస్థితి కొంత దారిలోకి వచ్చింది. అన్నట్టూ నాకు తెలుగు మాట్లాడటమే కాదు, రాయడం, చదవడం కూడా వచ్చు. పైగా ఒత్తిళ్లకి తలొగ్గని నా స్వభావం కూడా ఇందుకు సాయపడింది.

**కౌన్సెలింగ్ ఆలోచనెలా? ...** కేసులు, రిమాండ్‌లు యువతకు హీరోయిజంలా తోచినా వాటివల్ల జరిగే నష్టమెంతో. వారికి ఆ విషయం తెలియజెప్పాలని అన్ని ప్రధాన పట్టణాల్లో బహిరంగ సభలు పెట్టి, కౌన్సెలింగ్ ప్రారంభించాం. బైండోవర్ చేసేటప్పుడు రూ.లక్ష నుంచి 2 లక్షల వరకూ తహశీల్దార్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇదెంత భారం? అనవసరమైన గొడవల్లో ఇరుక్కుని ఇలా డబ్బుల్ని పోగొట్టుకోవడం, కోర్టుల చుట్టూ తిరగడం అవసరమా? అని ప్రశ్నించేదాన్ని. కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు నాశనమైపోతుందని కౌన్సెలింగ్ చేశాం.ఒకేరోజు మూడు పట్టణాల్లో కౌన్సెలింగ్ సభలూ, పోలీసులు, సాయుధ బలగాలతో ర్యాలీలూ నిర్వహించా. ఇంటికెళ్లేసరికి రాత్రి 2 అయ్యేది. తిరిగి ఉదయం 6 కల్లా విధులకు హాజరయ్యేదాన్ని.



ఇంత కష్టపడ్డాం కనుకే పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఇందులో నా సిబ్బంది సహకారాన్నీ మర్చిపోలేదు.

**అమ్మ బాధ్యతనెలా..?** నాకు నాలుగేళ్ల బాబు. రాత్రి ఇంటికెళ్లేసరికి పడుకునేవాడు. నేను బయల్దేరే సమయానికి లేచేవాడు కాదు. కౌంటింగ్ ముగిసిన మరుసటిరోజు అంటే 20 రోజులకు వాడిని దగ్గరకు తీసుకుని ముద్దాడగలిగా. జిల్లాలో ఉన్న పరిస్థితులు, డ్యూటీ కారణంగా కుటుంబానికి దూరమవ్వక తప్పదు. మా అత్తగారు ఉండటంతో బాబు బెంగలేదు. మావారు వకుల్ జిందాల్ బాపట్ల జిల్లా ఎస్పీ, ఈ ప్రయాణంలో ఆయన సలహాలూ నాకు సాయపడ్డాయి.


**భవిష్యత్తులో...** పల్నాడులో ప్రజలు పోలీసుస్టేషన్ గడప తొక్కడానికే భయపడుతున్నారు. పోలీసులు సరిగా స్పందించకపోవడమూ ఇందుకు కారణమే అని గ్రహించా. ఫ్రెండ్లీ పోలీసింగ్ పెరగాలి. స్థానికంగానే ప్రజల సమస్యలు పరిష్కరించాలి. ఎస్పీ కార్యాలయం వరకూ వాళ్లు రాకూడదు. అలాగైతే పోలీసులు ఫెయిలైనట్లే. ఇక్కడే ఉంటే ఆ మార్పు తీసుకురావడానికి ప్రయత్నిస్తా. ఇది ఒక్కరోజులోనో నెలలోనో రాదు. కొంత సమయం పడుతుంది. కాకపోతే అధికారులు మారిపోతూ ఉంటారు. దీంతో పరిస్థితి మొదటికొస్తుంది. అయితే దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచిన పల్నాడులో చాలా వరకూ అల్లర్లను అడ్డుకట్ట వేయడం ఆనందంగా ఉంది. ఇక్కడి అనుభవం మరోచోటా పనికొస్తుందని చెప్పగలను. ఆడవాళ్లం ఎంత ప్రతిభ ఉన్నా భయంతో ముందడుగు వేయం. అప్పగిస్తే చేసేవారుంటారు. అలాకాకుండా 'నేను చేయగలను' అని ధైర్యంగా ముందుకు రండి. మీ సత్తా మీకే తెలుస్తుంది. ఆ తరానికి నా సలహా ఇది. □

# సర్వపిండి

**కావలసినవి :** జొన్నపిండి, కప్పు, ఉల్లిపాయ, ఒకటి, కారం: 2 టీస్పూన్లు, ఉప్పు: టీస్పూను, బియ్యపిండి: 3, టేబుల్‌స్పూన్లు, జీలకర్రపొడి, టేబుల్‌స్పూను, పసుపు: పావు టీస్పూను.

**తయారుచేసే విధానం :**

- ఉల్లిపాయలు సన్నగా తరిగి గిన్నెలోవేయాలి.
- అందులోనే ఉప్పు, పచ్చి మిర్చి ముక్కలు, జీలకర్ర పొడి, పసుపు వేసి కలిపి ఐదు నిమిషాలు పక్కన ఉంచాలి.
- విడిగా మరో గిన్నెలో జొన్నపిండి, బియ్యపిండి వేసి కలపాలి. తరవాత ఓ కప్పు నీళ్లపోసి చపాతీ పిండి కలపాలి.
- ఇప్పుడు పెనంమీద నాలుగు టీ స్పూన్ల నూనె వేయాలి. చేతులకి కూడా నూనె రాసుకుని కొద్దిగా పిండి ముద్దను తీసుకుని బిళ్లలా చేసి దాన్ని పెనంమీద వేసి వేళ్లతో జొన్నరొట్టె మాదిరిగానే పెనం అంతా వచ్చేలా వత్తాలి.
- చివరగా మద్యలో చిన్న చిన్న రంధ్రాలు చేసి అందులో కొద్దిగా నూనె వేయాలి. దీన్ని రెండువైపులా కాల్చి తీయాలి. □



# లక్ష్యం దిశగా నడవాలన్నా..

**ఆడపిల్లలుగా పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే ఎన్నో అవాంతరాలు ఎదురుకావొచ్చు. అలాగని ప్రతి చిన్నదానికి నిరాశపడితే మీరు మరింత బలహీనంగా మారొచ్చు. లక్ష్యం దిశగా నడవాలన్నా, శక్తిని పుంజుకోవాలన్నా.. మీ అలవాట్లను, ఆలోచనా శైలినీ ఇలా మార్చుకుని చూడండి.**



- చాలామంది తమలో లేనివి ఏంటో గమనించుకోవడం వదిలేసి.. ఇతరులతో పోటీపడుతుంటారు. ఇలాంటి పోలిక, పోటీ మీకు మేలు చేయకపోగా అది దక్కనప్పుడు ప్రతికూల ఆలోచనలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఫలితంగా మిమ్మల్ని మరింత నిరాశలోకి నెట్టేసే ప్రమాదం ఉంది. ఎదుటివారి విజయాన్నీ మనస్ఫూర్తిగా స్వీకరించండి. మీలోని లోపాల్ని బేరీజు వేసుకోండి. మీ బలహీనతల్ని సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది.
- పురుషాధిక్యత, ఇతర సామాజిక పరిస్థితులు మీకెన్నో ఆంక్షల్ని అడ్డుపెట్టొచ్చు. అంత మాత్రాన మీ ప్రయాణాన్ని ఆపేయాల్సిన అవసరం లేదు. దానికోసం మనలోని శక్తిని వందశాతం వినియోగించుకోవడానికి ప్రయత్నించాలి. అప్పుడే మీ శక్తి సామర్థ్యాల మీద వాస్తవిక అంచాన రావడంతోపాటు, లోటుపాట్లను సరిదిద్దుకునే అవకాశమూ దక్కుతుంది.
- విశాల ప్రపంచంలో అవకాశాలు అపారం. వాటిని అందుకోవా లంటే.. ముందు మనపై మనకు నమ్మకం ఉండాలి. ఏదైనా లక్ష్యం చేరుకోవాలను కున్నప్పుడు మాట్లాడాల్సిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండటం ముఖ్యం. దానికోసం ఎప్పటి కప్పుడు మిమ్మల్ని మీరు అప్‌డేట్ చేసుకోవ డానికి ప్రయత్నిం చండి మీరు చేరుకునే మార్గంలో మీకు ఇదెంతో తోడ్పడు తుంది. □



# పిల్లలను ప్రశ్నిస్తున్నారా ?

**ఇల్లు, ఆఫీసు, పిల్లల స్కూల్ పనులతో రోజంతా బిజీగా ఉంటాం. అయితే రాత్రి నిద్రపోయే ముందు పిల్లల కోసం కేటాయించిన సమయంలో ఆ రోజు గురించి ప్రశ్నించాలంటున్నారు నిపుణులు. దాంతో వాళ్ల ఆలోచనాతీరును గుర్తించొచ్చు అని చెబుతున్నారు.**

- పిల్లలు జీవితంపై ఆ రోజు ఎటువంటి ప్రభావాన్ని చూపిందో అడగాలి. ఇది వాళ్ల ఆలోచనలు, భావోద్వేగాలను బయటపడేలా చేస్తుంది. వాళ్ల అవసరాలూ గుర్తించొచ్చు. అలాగే ఆ రోజుల్లో ప్రత్యేకంగా అనిపించిన విషయమేదో అడగాలి. సానుకూల అంశాలతో పాటు ప్రతికూలంగా అనిపించినవీ చెప్పమనాలి వీటినిబట్టి పిల్లల మానసికస్థితిని అంచనా వేయొచ్చు.
- వారిని బాధపెట్టిన విషయాన్ని అడగాలి. ఎదుటి వారివల్ల వారు పడుతున్న ఇబ్బందులతోపాటు వాళ్లలోని భావోద్వేగ మేధస్సేనూ గుర్తించొచ్చు. చుట్టూ ఉన్న వ్యక్తులను వారెలా అర్థం చేసుకోగలుగుతున్నారో తెలుసుకోవచ్చు. అలాగే పిల్లల సమస్యలను పరిష్కరిస్తే, తమకంటూ తల్లిదండ్రులు తోడున్నారనే భరోసా, నమ్మకం వాళ్లలో కలుగుతుంది. మనసులోని విషయాలను అమ్మానాన్నతో స్వేచ్ఛగా చెప్పడం అలవరుచుకుంటారు.
- ఏదైనా కొత్త విషయం నేర్చుకున్నారేమో అడగాలి. వాళ్ల చెప్పేది పూర్తిగా వినాలి. నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నందుకు ప్రశంసించాలి. ఇది వారిని మరిన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాసను పెంచుతుంది.
- ఏదైనా విషయం ఆ రోజు పిల్లలకు ఛాలెంజ్‌గా అనిపించిందేఎలా ప్రశ్నించాలి. దాన్ని సవాల్‌గా తీసుకొని ఎలా దాటొచ్చునేది సలహా ఇవ్వాలి. సమస్య ఎదురైతే ధైర్యంగా నిలబడగలుగుతారు.
- కొత్త స్నేహితులతో పరిచయాలు చదివిన పుస్తకం గురించి లేదా వాళ్లకు ఆ రోజు నచ్చిన సంభాషణ వంటివన్నీ పిల్లలతోకబురు చెబుతూనే తెలుసుకోవచ్చు. స్నేహం విలువ, ప్రముఖ వ్యక్తుల గురించి తెలుసుకోవడం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చని తెలుసుకుంటారు. గడిచిన రోజుఎంత విలువైందో అలాగే మరుసటి రోజుకు మరింత ప్రాముఖ్యత ఇవ్వడమెంత ముఖ్యమో నేర్చుకుంటారు. □



# అందరికీ ఆరాధ్యుడు

ద్వాపర యుగంలో భీమునికి తన విశ్వ రూపాన్ని చూపించి, అధిక బలసంపన్నుడయ్యేలా అనుగ్రహించాడు. అర్జునుడు ధ్వజంపై నిలిచి పాండవుల విజయానికి తోడనపడ్డాడు. అందువల్లే అర్జునుడికి కపిధ్వజుడు అనే పేరు వచ్చింది. శివరూపం, విష్ణునామం, బ్రహ్మశక్తి, వాయుతేజం కలగలిసిన శక్తిస్వరూపుడు హనుమంతుడు.హనుమ-పంచముఖుడు, ఆ ముఖాలన్నీ మహోజ్వలమైనవే ఆంజనేయుడు, నరసింహుడు, గరుడుడు, వరాహస్వామి, హయగ్రీవుడు.. ఇవే హనుమంతుని పంచముఖాలు. ఆంజనేయుని ముఖం రుద్రాంశ. తక్కిన నాలుగూ విష్ణుంశలే. శైవులు, వైష్ణవులు, అద్వైతులు.. అనే భేదం లేకుండా అందరికీ ఆరాధ్యుడయ్యాడు



పవనతనయుడు. అశ్వత్థామ, బలిచక్రవర్తి, వ్యాస మహర్షి హనుమంతుడు, విభీషణుడు, కృపుడు (ద్రోణుడి కంటే ముందు కౌరవుల అస్త్ర గురువు), పరశురాముడు ఈ ఏడుగురూ చిరంజీవులు. వీరిని తలచుకుంటే చాలు సర్వవ్యాధులూ నశిస్తాయి. ముఖ్యంగా నిద్రించే ముందు ఎలాంటి భయాలకూ లోనవకుండా, పీడకలలు రాకుండా ఉండటానికి ఆంజనేయుని స్మరించుకుంటాం. భయం కలిగినా, ఉలిక్కిపడినా, కలవరపాటు చెందినా వెంటనే ఆంజనేయుని తలచుకోమని పెద్దలు చెబుతుంటారు. సర్పదోష, గ్రహదోష, విశేషించి శనిదోష నివారణకు ఆంజనేయుని స్తుతిస్తాం. సకల భూత ప్రేత పిశాచ మండలోచ్చాట అని తలచుకుని ధైర్యంగా ఉంటాం. అంటే ఎలాంటి భయాలనైనా హనుమ సమూలంగా పోగొడతాడన్నమాట. □

ఆధ్యాత్మికం

# పొగలు కక్కే సిజ్ లర్స్



**వేడి వేడిగా పొగలు** కక్కే లా తినడ మంటే చాలా మందికి ఇష్టం కానీ ఈ శీతకాలం అది అయ్యేపనేనా? పొయ్యిమీదవి పొయ్యిమీదే చల్లారిపోతుంటే ఇక పొగలు



కక్కడం ఎలా అనుకుంటున్నారా? అయితే మీలాంటి వాళ్లకోసమే బజారులో సిజ్‌లర్స్ వంటకాలు, పాత్రలు దొరుకుతున్నాయి. సిజ్‌లర్స్ అంటే ప్రత్యేకమైన పద్ధతిలో వండే వంటకాలు. చెక్కతో చేసిన వెడల్పాటి పాత్రలో ఇనుప పల్లెం ఉంటుంది. ఈ ఇనుప ప్లేట్‌ని గ్రిల్‌పై బాగా కాల్చి దానిపై గ్రిల్ చేసి కబాబ్స్, కాయగూరలు, చికెన్ వంటివి వడ్డిస్తారు. ఆపై సూప్ లేదా సాస్ వెయ్యగానే సుయ్య్ మని శబ్దం వస్తూ పదార్థాలు పొగలు కక్కుతూ నోరూరిస్తుంటాయి. ఇవే సిజ్‌లర్స్ మొదట్లో ఇది జపాన్, అమెరికా సంస్కృతి. 70ల్లో అక్కడ నుంచి వచ్చి ముంబయిలో స్థిరపడిన ఫిరోజ్ ఇరానీ అనే ఆయన మొదటిసారి ఈ సిజ్‌లర్స్ హోటళ్లకి శ్రీకారం చుట్టాడు. తర్వాత వాళ్ల అబ్బాయి షారుఖ్‌ఇరానీ వాటిని విస్తరింపచేశాడు. ఇప్పుడు దాదాపుగా అన్ని నగరాల్లోనూ ఈ సిజ్‌లర్స్ దొరుకుతున్నాయి. వీటిని ఇంట్లో కూడా చేసుకుందాం అనుకొనేవారికి. సిజ్‌లర్స్ పాత్రలు ఆన్‌లైన్‌లోనూ దొరుకుతున్నాయి. తేలిగానగనే ప్రయత్నించొచ్చు. □

# నలభైలో అధిక బరువు తగ్గాలంటే ఇలా..

**అధికబరువు. ఏ వయసు వారైన సరే. చాలామంది అంగీకరించలేని విషయమిది! అయితే ఎంత వద్దనుకున్నా.. 40 దాటాక చాలామంది మహిళలు క్రమంగా బరువు పెరుగుతారంటున్నారు నిపుణులు. ఇందుకు మన శరీరంలో జరిగే మార్పులతో పాటు జీవనశైలి విషయంలో నిర్లక్ష్యంగా ఎలా కారణమని చెబుతున్నారు. మరి, ఈ సమస్యను అధిగమించి ఈ వయసులో ఫిట్ ఉండడం సాధ్యపడదా అంటే.. అదీ మన చేతుల్లోనే ఉంది. ఇందుకోసంకొన్ని నియమాలుపాటించాల్సి ఉంటుంది. అవేంటో తెలుసుకుందాం..**

ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలంటే బరువు అదుపులో ఉండాలి. అయితే వయసు పెరుగుతున్నకొద్దీ శక్తి క్షీణించడం వల్ల ఏ పని పైనా దృష్టి పెట్టలేం. వ్యాయామమూ చేయలేం. మరోవైపు జీవక్రియల పనితీరు నెమ్మదిస్తుంది. ఇది క్రమంగా తీపి తినాలన్న కోరికను పెంచుతుంది. ఇలా అటు శరీరానికి శ్రమ




లేక, ఇటు అనారోగ్యపూరిత ఆహారానికి అలవాటు పడడం వల్ల క్రమంగా బరువు పెరుగుతాం.

- జీవక్రియల పనితీరు నెమ్మదించడం వల్ల శరీరంలోకి చేరిన కొవ్వులు, క్యాలరీలు కరగడానికి చాలా సమయం పడుతుంది. ఇది క్రమంగా అధిక బరువుకు దారితీస్తుంది.
- 40 దాటిన చాలామంది బరువు పెరగడానికి మెనోపాజ్ కూడా ఓ కారణమంటున్నారు నిపుణులు. ఈ వయసులో మెనోపాజ్‌కు చేరువవ్వడం,లేదంటే అప్పటికే ఈ దశలోకి ప్రవేశించడం వల్ల ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్, టెస్టోస్టిరాన్.. వంటి హార్మోన్ల స్థాయుల్లో మార్పులు చోటుచేసు కుంటాయి. ఈ హార్మోన్ల అసమతుల్యత అధిక బరువుకు దారితీస్తుంది.
- . వయసు పెరిగే కొద్దీ ఎముక, కండరాల సామర్థ్యం తగ్గడం వల్ల వ్యాయామం చేయడానికి శరీరం సహకరించదు. ఒకవేళ బలవంతంగా చేసినా గాయాలయ్యే ప్రమాదం ఉంటుంది కాబట్టి ఇలా శారీరక శ్రమ లేకపోవడం వల్ల కూడా శారీరక బరువు పెరుగుతాం.
- మెనోపాజ్‌కు చేరువయ్యే కొద్దీ వేడి ఆవిర్లు, అర్ధరాత్రి ఉన్నట్లుండి చెమటలు పట్టడం. వంటి సమస్యలొస్తాయి. తద్వారా రాత్రుళ్లు సుఖ నిద్రకు దూరమవుతారు. దీనివల్ల ఒత్తిడి, ఆందోళనలు పెరిగిపోవడం.. జీవనశైలి అదుపు తప్పడం. ఆఖరికి ఇవి అధిక బరువుకు కారణమవుతాయి.అయినా

**ఫిట్‌గా ఉండవచ్చు!......**

- బాదం పప్పులు, వాల్‌నట్స్, గుమ్మడి గింజలు, పొద్దుతిరుగుడు గింజలు వంటి నట్స్‌ని సాయంత్రం స్నాక్‌గా తరచూ తీసుకోవడం మంచిది. తద్వారా ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉండి, ఆకలేయకుండా, ఇతర పదార్థాల పైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు.
- తీసుకునే ఆహారంలో ప్రొటీన్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలో పాలు-పాలపదార్థాలు, మాంసం, గుడ్లు, వంటివి ముఖ్యమైనవి.
- ఫైబర్ అధికంగా ఉండే కాయగూరలు, పండ్లు ఎక్కువగా తీసుకుంటూ.. ప్రాసెస్డ్, నూనె సంబంధిత పదార్థాలను పూర్తి పక్కన పెట్టాలి.



- శరీర బరువును అదుపులో ఉంచుకోవాలంటే వ్యాయామం కీలకం. కాబట్టి వయసు పెరుగుతున్నా వర్కవుట్ చేయడం మానకూడదు. ఈ క్రమంలో స్క్వాట్స్, లాంజెస్, పుషప్స్, కెటిల్‌బెల్‌తో ఎక్సర్‌సైజ్.. వంటివి రోజూ సాధన చేయాలి ఒకవేళ ఒంటరిగా చేయడం ఇబ్బంది అనుకుంటే జిమ్‌లో చేరచ్చు.

5.సుఖ నిద్ర వల్ల ఒత్తిడి, ఆందోళనలు తగ్గడంతో పాటు హార్మోన్ల సమతుల్యత పెరుగుతుంది. తద్వారా బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు. కాబట్టి రోజూ రాత్రుళ్లు 7-8 గంటలపాటు నిద్ర పోవడం మంచిది.

6. విటమిన్లలోపాలు కూడా శారీరక సత్తువను కోల్పోయేలా చేస్తాయి. కాబట్టి పోషకాహారం తీసుకోవడంతో పాటు అత్యవసరమైతే నిపుణుల సలహా మేరకు ఆయా విటమిన్ సప్లిమెంట్స్ వాడడం వల్ల ఫలితం ఉంటుంది. □



# టీమిండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

## జింబాబ్వే 5 మ్యాచ్‌ల సిరీస్‌కై జట్టును ప్రకటించిన బిసిసిఐ

**ఢిల్లీ:** జింబాబ్వే పర్యనకు టీమిండియా సిద్ధమవుతోంది. వచ్చే నెలలో 6న జరగనున్న ఈ పర్యటనలో భారత్ ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఆడనుంది. ఈ సిరీస్ ఆడేందుకు 15 మందితో కూడిన భారత్ జట్టును సోమవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రకటించింది. ఈ జట్టుకు యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇక ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో అదరగొట్టిన తెలుగు కుర్రాడు నితీశ్‌రెడ్డికి తొలిసారి టీమిండియాలోకి తీసుకున్నారు. అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, నితీశ్‌రెడ్డి ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024లో మంచి ప్రదర్శన కనపరిచారు. అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. నితీశ్‌రెడ్డి 303 పరుగులు, అభిషేక్ 484 పరుగులు, రియాన్ పరాగ్ 573 పరుగులు చేశారు. దీంతో వీరిని జింబాబ్వేతో ఆడే సిరీస్‌కు భారత్ జట్టులోకి తీసుకున్నారు. అలాగే రెండో వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్‌కు జట్టులో చోటు లభించింది. ఈ భారత్ జట్టులో శుభమన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), నితీష్‌రెడ్డ, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, ఖలీల్ అమ్మద్, ముఖేశ్ కుమార్, తుషార్ దేశ్‌పాండే ఉన్నారు. జింబాబ్వేతో తొలి టీ 20 జూలై 6న, రెండో మ్యాచ్ 7న, మూడో మ్యాచ్ 10న, నాలుగో మ్యాచ్ 13న, ఐదో మ్యాచ్ 14న హరారేలోని స్పోర్ట్స్ మైదానంలో జరగనున్నాయి. కాగా ప్రస్తుత ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో టీమిండియా జట్టులోని సీనియర్లకు రెస్ట్ ఇవ్వనున్నారు. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, జస్ప్రిత్ బుమ్రా, రవీంద్ర జడేజాకు బిసిసిఐ రెస్ట్ ఇచ్చింది. ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత వీరంతా న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్ కోసం సన్నద్ధం కావాల్సి ఉంటుంది.

# ఆర్చరీ వరల్డ్ కప్‌లో భారత్‌కు కాంస్యం



**ఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్-3లో భారత్ ఆర్చర్ల పతకాల వేట కొనసాగుతోంది. అంటల్యాలో జరిగిన రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ కాంస్య పోరులో భారత్ ఆర్చర్లు భజన్ కౌర్-బొమ్మదేవర ధీరజ్ ద్వయం కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ రికర్వ్ ఈవెంట్‌లో 5-3తో మెక్సికన్ ఆర్చర్లు వలెన్సియా-గ్రాండెపై భజన్ కౌర్, ధీరజ్ ద్వయం విక్టరీ సాధించారు. అలాగే పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్‌లోనూ 22 ఏండ్ల ధీరస్ 7-3తో ఇటీకి చెందిన నెస్పోలిపై గెలిచికాంస్యం సాధించాడు. ఈరికర్వ్ టోర్నీలోభారత్‌కుఇది నాలుగవ పతకం.

# దక్షిణాఫ్రికా సెమీస్‌కు వరుణుడి హెల్ప్

## డక్‌వర్త్‌లో 3 వికెట్ల తేడాతో సఫారీల గెలుపు

## ఉత్కంఠ పోరులో ఓడిన వెస్టిండీస్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 ప్రపంచ కప్-2024లో భాగంగా 10వ సూపర్-8 మ్యాచ్‌లో వరుణుడు సహకరించడంతో దక్షిణాఫ్రికా సెమీస్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది. దీంతో గ్రూప్ 2 నుండి దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఓటమితో వెస్టిండీస్ సెమీస్ ఆశలు ఆవిరయ్యాయి. వివైన్ రిచ్‌హార్డ్స్ స్టేడియంలో సోమవారం దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ 136 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం 3 ఓవర్లను కుదించారు. అనంతరం దక్షిణాఫ్రికా 17 ఓవర్లలో 124 పరుగులతో లక్ష్యాన్ని అందుకుంది. దీంతో దక్షిణాఫ్రికా 16.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ దక్షిణాఫ్రికా బౌలర్లు మూకుమ్మడిగా చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 135 పరుగులు మాత్రమే చేయగలిగింది. విండీస్ ఇన్నింగ్స్‌లో రోస్టన్ ఛేజ్ 52 పరుగులు చేసి అర్థ సెంచరీతో రాణించగా, కైల్ మేయర్స్ 35 పరుగులతో పర్వాలేదనిపించాడు. వీరిద్దరూ మినహా విండీస్ బ్యాటర్లంతా చేతులెత్తేశారు. హోప్, రూథర్ ఫోర్డులు ఒక్క పరుగూ చేయలేకపోయారు అలాగే పూరన్ 1 పరుగు, రోవ్‌మన్ పావెల్ 1 పరుగు, రసెల్ 15 పరుగులు, అకీల్ హోసెన్ 6 పరుగులతోనే సరిపెట్టి ఘోరంగా విఫలమయ్యారు. అల్జరీ జోసఫ్ 11 పరుగులతో నాటౌట్‌గాను, మోటీ 4 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. 10 పరుగులు ఎగస్ట్రాల రూపంలో వచ్చాయి. తబ్రేజ్ షంషి తన స్పిన్ మాయాజాలాన్ని ప్రదర్శించి విండీస్‌ను దారుణంగా దెబ్బకొట్టాడు. షంషి 4 ఓవర్లలో 27 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. షంషికి జతగా సఫారీ బౌలర్లంతా రాణించారు. జన్సెన్, మార్క్రమ్, కేశవ్ మహారాజ్, రబాడ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం స్వల్ప పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా ఆటకు వరుణుడు రాకతో ఆటంకం ఏర్పడింది. అప్పటికే సఫారీల స్కోర్ 2 ఓవర్లలో 15/2 వద్ద ఉండగా, వర్షం మొదలైంది. దీంతో అక్కడే మ్యాచ్‌ను నిలిపివేశారు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలవాలంటే మరో 18 ఓవర్లలో 121 పరుగులు చేయాల్సి ఉంది. చేతిలో 8 వికెట్లు ఉన్నాయి. ఈ దశలో దక్షిణాఫ్రికా టార్గెట్‌ను 17 ఓవర్లలో 123 పరుగులకు కుదించారు. చివరలో జేన్సన్ ఓ సిక్సర్, బౌండరీతో జట్టుకు విజయాన్ని అందించాడు. ఫలితంగా లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా 16.1 ఓవర్లలో 7 వికెట్లను కోల్పోయి 124 పరుగులు చేసి గెలుపు సాధించింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ 3 వికెట్లు, రస్సెల్, జోసెఫ్ చెరో 2 వికెట్లు పడగొట్టారు.

**ప్రమాదం లో ప్లేయర్‌కు తీవ్ర గాయాలు**

ఈ మ్యాచ్ జరుగుతున్న కీలక సమయంలో ఓ ప్రమాదకర ఘటన చోటు చేసుకుంది. మార్క్రమ్ బౌలింగ్ కైల్ మేయర్స్ కొట్టిన సిక్సర్‌ను క్యాచ్‌గా మలిచే క్రమంలో మార్కో జన్సెన్, రగిసో రబాడ తీవ్రంగా గాయపడ్డారు. బౌండరీ లైన్ వద్ద రబాడ, జన్సన్ ఒకరినొకరు దారుణంగా ఢీకొట్టుకున్నారు. ఈ ఘటనలో జన్సన్ తీవ్రంగా గాయపడగా, రబాడ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.



# వరల్డ్ టైటిల్ నెగ్గిన తొలి భారత్ అమ్మాయి

## తెలంగాణ ప్యాడ్లర్ శ్రీజ సరికొత్త చరిత్ర

**ఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) కంటెండర్ ఈవెంట్‌లో తెలంగా యువ ప్యాడ్లర్ ఆకుల శ్రీజ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ టోర్నీలో సింగిల్స్ టైటిట్ నెగ్గిన తొలి భారతీయ ప్యాడ్లర్‌గా రికార్డుల కెక్కింది. నైజీరియాలోని లాగోస్‌లో జరగిన ఫైనల్స్‌లో శ్రీజ 4-1 (10-12, 11-9, 11-6, 11-8, 11-6)తో చైనా యువ సంచలనం డింగ్ యిజిపై నెగ్గి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇదే టోర్నీలో మహిళల డబుల్స్‌లోనూ శ్రీజ-అర్చన ద్వయం 3-0తో భారత్‌కే చెందిన దియా-యశస్విని జంటపై గెలిచి విజేతగా నిలిచింది. ఇక పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లోమానవ్ ఠక్కర్-హర్మీత్ దేశాయ్ ద్వయం 3-0 (11-8, 11-9, 11-8)తో నైజీరియాకు చెందిన ఒమొటయొ-సోలంకె జోడీపై గెలిచింది.

# అగ్రశ్రేణి జట్లకు అఫ్ఘాన్ షాక్


## 45 దేశాలపై జైత్రయాత్ర



**ఢిల్లీ:** ఒకప్పటి పసి కూన నేడు ప్రపంచ క్రికెట్‌లో అగ్రశ్రేణి జట్లను ఒణికిస్తోంది. ఇప్పటి వరకూ 45 దేశాలపై విజయం సాధించి క్రికెట్ ప్రపంచంలో నబీ సరికొత్త చరిత్రను సృష్టించింది. గత ఏడాది భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచ కప్‌లోనే ఆఫ్ఘనిస్థాన్ సంచలన ప్రదర్శన చేసింది. బలమైన పాకిస్థాన్, శ్రీలంక జట్లను ఓడించి తమ ఉనికిని ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా చాటుకుంది. అమెరికా, వెస్టిండీస్ దేశాలు ఆతిథ్యం ఇస్తున్న టీ 20 ప్రపంచ కప్-2024లో రెండు సార్లు విశ్వవిజేత ఆస్ట్రేలియాను మట్టి కరిపించింది. ఈ విజయంతో ఆ జట్టు వెటరన్ ఆల్ రౌండర్ మహ్మద్ నబీ అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర రికార్డు చేశాడు 45 దేశాలపై జట్టు సాధించిన విజయాలలో భాగమయ్యాడు. ఇండియా, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ ఇలా క్రికెట్ ఆడే పదే పది దేశాలకు అత్యంత ప్రాధాన్యతన ఉంది. అలాంటిది ఏకంగా 45 దేశాలపై ఆఫ్గనిసాథన్ జట్టు విజయాలు సాధించడం అంటే మామూలు విషయం కాదు. ఆఫ్ఘనిస్థాన్ జట్టు విజయాలు సాధించిన 45 దేశాల్లో ఐర్లాండ్, జింబాబ్వే, వెస్టిండీస్, శ్రీలంక, బంగ్లాదేవ్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పూర్తి స్థాయి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లో సభ్య దేవాలు కావడం గమనార్హం. డెన్మార్క్, బహ్రెయిన్, మలేషియా, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, ఇరాన్ తదితర అన్ని దేశాలతోనూ తలపడడం, విజయం సాధించడం జరిగింది.

# క్లిష్ట దశలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం!

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఎలక్ట్రానిక్స్ విడిభాగాల దిగుమతులు పెరుగుతుండడం వల్ల దేశీయ సంస్థల ఉత్పత్తి ప్రమాదంలో పడుతుందని భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) హెచ్చరించింది. దీనివల్ల స్థానిక కంపెనీల స్థిరత్వంపై ప్రభావం పడుతుందని నివేదికలో పేర్కొంది. సిఐఐ తెలిపిన వివరాల ప్రకారం 'భారత ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ క్లిష్ట దశలో ఉంది. దిగుమతి ఆధారిత ఉత్పత్తులు పెరుగుతున్నాయి. విడిభాగాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుని ఉత్పత్తులను తయారు చేసుకునేందుకు బదులుగా దేశీయంగా తయారవుతున్న పరికరాలను వినియోగించుకోవాలి. ఈ రంగంలో దేశీయ విలువ జోడింపు 15శాతం వద్దే ఉంది. దీన్ని పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ పరిశ్రమ ఊపందుకునేందుకు యేటా 6-8శాతం చొప్పున వృద్ధి నమోదవ్వాలి. ఎంపిక చేసిన విడిభాగాలను స్థానిక కంపెనీలు వినియోగించేలా, అందుకు అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని అందించేలా పథకాలను రూపొందించాలి. 25-40 శాతం సబ్సిడీతో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్, సెమీకండక్టర్ల తయారీని ప్రోత్సహించడానికి ఒకప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలి. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కెమెరా మాడ్యూల్స్, డిస్ప్లే మాడ్యూల్స్ తయారీకి అవసరమయ్యే కాంపోనెంట్స్ దిగుమతి సుంకాలను తగ్గించాలి. ఆయా విభాగాల్లో పనిచేస్తున్న నిపుణులు ఇతర దేశాలకు వలస వెళ్లకుండా అటు కంపెనీలు, ఇటు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి' అని పేర్కొంది.



# ఎఫ్‌పిఒను భగ్నం చేయాలనే హిండెన్‌బర్గ్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, జూన్ 24:** అమెరికా షార్ట్‌సెల్లర్ గత యేడాది అదానీ గ్రూప్‌పై చేసిన ఆరోపణలు కుట్రపూరితమైనవని చైర్మన్ గౌతమ్ అదానీ పునరుద్ఘాటించారు. తమ మలిదశ పబ్లిక్ ఆఫర్ (ఎఫ్‌పిఒ)ను భగ్నం చేయాలనే ఉద్దేశంతోనే తప్పుడు ఆరోపణలు గుప్పించారని పేర్కొన్నారు. అదానీ గ్రూప్ 32వ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ సోమవారం ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. హిండెన్‌బర్గ్ ఆరోపణల వెనక రాజకీయశక్తులు కూడా ఉన్నాయని అదానీ ఆరోపించారు. వీటిని మీడియాలోని ఒక వర్గం మరింత ఎక్కువ చేసి చూపేందుకు ప్రయత్నించిందన్నారు. తద్వారా తమ గ్రూప్ ప్రతిష్ఠను దిగజార్చి కంపెనీల మార్కెట్ విలువను కుంగదీయాలని చూశారన్నారు. తమ కంపెనీలను అప్రతిష్ఠ పాల్జేసి ఆర్థికంగా హాని తలపెట్టాలనే ఉద్దేశంతోనే అలాంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. తద్వారా తమ గ్రూప్‌పై మార్కెట్ వర్గాల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూశారని ఆరోపించారు. హిండెన్‌బర్గ్ నిరాధార ఆరోపణలన్నింటినీ తాము సమర్థంగా ఎదుర్కొన్నామని అదానీ తెలిపారు.



రూ.17,500 కోట్ల రుణ వాయిదాలను ముందస్తుగా చెల్లించి ఇన్వెస్టర్లు, రుణదాతల విశ్వాసాన్ని నిలబెట్టుకోగలిగామని పేర్కొన్నారు. ఎఫ్‌పిఒ విషయంలోనూ తమ కంపెనీ నైతిక విలువలకు కట్టుబడి వ్యవహరించిందని తెలిపారు. రూ.20వేల కోట్లు సమీకరించినప్పటికీ, వాటన్నింటిని తిరిగి ఇచ్చేశామని గుర్తుచేశారు. ఇన్వెస్టర్ల ప్రయోజనాలు, విలువలతో కూడిన వ్యాపారంపై తమ నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. తమస్థానంలో ఇంకో కంపెనీ ఉన్నా, తిరిగి కోలుకోవడం సాధ్యం అయ్యేది కాదని అదానీ అభిప్రాయపడ్డారు. తమ వద్ద ఉన్న అధిక ద్రవ్యలభ్యతే తమని కాపాడిందని తెలిపారు. నగదునిల్వలను మరింత పెంచుకోవడం కోసం రూ.40వేల కోట్లు అదనంగా సమీకరించినట్లు వెల్లడించారు. అదానీ గ్రూప్ తమ నమోదిత కంపెనీల షేర్ల ధరలినన కృత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన నివేదికలో అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. అలా విలువ పెరిగిన షేర్లను తనఖాపెట్టి రుణాలు పొందిందని ఆరోపించింది. అకౌంటింగ్ మోసాలకు పాల్పడినట్లు పేర్కొంది. పన్నుల విషయంలో స్నేహపూరితంగా ఉండే కరీబియన్, మారిషస్‌ల నుంచి యుఎఇ దేశాల్లో అదానీ కుటుంబం పలు డొల్ల కంపెనీలను నియంత్రిస్తోందని తెలిపింది.

# హిందూజా ఫ్యామిలీకి జైలు శిక్ష అవాస్తవం!



**ముంబై, జూన్ 24:** హిందూజా కుటుంబానికి ఎటువంటి జైలు శిక్ష పడలేదని వారికి సంబంధించిన అధికార ప్రతినిధి తెలిపారు. హిందూజా గ్రూప్ చైర్మన్ ప్రకాశ్ హిందూజా, ఆయన భార్య కమల్ హిందూజా, కుమారుడు అజయ్, కోడలు నమ్రత తమ జెనివా నివాసంలో పనిచేసే భారతీయ వలసదారు సిబ్బందిని వేధించారంటూ స్విస్ కోర్టులో పిటిషన్ వేయగా కోర్టువారికి జైలుశిక్ష విధించినట్లు వార్తలు వచ్చాయి. అయితే హిందూజా కుటుంబంలోని నలుగురు సభ్యులను జైల్లో పెట్టలేదని, వారిపై మానవ అక్రమ రవాణా అభియోగాలను కోర్టు కొట్టివేసినట్లు హిందూజా అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. 'స్విస్ పౌరులైన హిందూజా కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులు కమల్, ప్రకాశ్ హిందూజా, నమ్రత, అజయ్ హిందూజాలకు ఎలాంటి జైలు శిక్ష, నిర్బంధం విధించలేదు' అని పేర్కొన్నారు. మిగిలిన అభియోగాల్లో దిగువ కోర్టు తీర్పుపై ఉన్నత న్యాయస్థానంలో తాము అపీల్ చేసినట్లు హిందూజా ప్రతినిధి చెప్పారు. 'స్విస్ చట్టాల ప్రకారం, అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పు వచ్చేంత వరకు నిర్దోషిత్వ భావన చాలా ముఖ్యమైనది కాబట్టి దిగువ కోర్టు తీర్పు పని చేయదు' అని వివరించారు. తమకు అర్థం కాని స్టేట్‌మెంట్లపై సంతకాలు చేయించారని బాధిత సిబ్బంది కోర్టులోప్రకటించారని, హిందూజా కుటుంబం తమను గౌరవంగా, హుందాగా, కుటుంబ సభ్యుల్లా చూసుకున్నారని వారంతాసాక్ష్యం చెప్పారని వివరించారు. స్విస్ న్యాయ ప్రక్రియపై తమకు పూర్తి విశ్వాసంఉందని, సత్యం గెలుస్తుందని పేర్కొన్నారు.

# 'హీరో మోటోకార్ప్' ధరల పెంపు



**న్యూఢిల్లీ, జూన్ 24:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ తన వాహనాల ధరలను పెంచనుంది. ఎంపిక చేసిన మోటార్ సైకిళ్లు, స్కూటర్ల ధరలు పెంచుతున్నట్లు హీరోమోటోకార్ప్ సోమవారం తెలిపింది. గరిష్ఠం 1500 రూపాయల వరకు ఈ పెంపు చేపడుతున్నట్లు పేర్కొంది. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నట్లు వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం పెరిగినందునే ధరలు పెంచాల్సి వచ్చిందని హీరో ఓ ప్రకటనలో తెలిపింది. మోడల్‌ను బట్టి, మార్కెట్‌ను బట్టి ఈ పెంపు ఉంటుందని తెలిపింది. హీరోసంస్థ స్ప్లెండర్, హెచ్‌ఎఫ్ డీలక్స్, గ్లామర్ వంటి మోటార్ సైకిళ్లతో పాటు జూమ్, డెస్టినీ 125 ఎక్స్‌టెక్ వంటి స్కూటర్లను విక్రయిస్తోంది. హీరో మోటోకార్ప్ షేరు స్వల్ప లాభంతో 5,477 రూపాయల వద్ద ట్రేడవుతోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, ఐసిఐసిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. నిఫ్టీ 23,500 పాయింట్ల ఎగువన ముగిసింది. మార్కెట్లు ముగింపు సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 131 పాయింట్లు పెరిగి 77,341 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.30 పాయింట్లు పెరిగి 23,547 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 43 పాయింట్లు పెరిగ్గా, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 148 పాయింట్లు పెరిగింది. ఈ క్రమంలో ఇంట్రాడేలో ఆటో రంగానికి చెందిన షేర్లు లాభాల్లో కొనసాగడం మార్కెట్లను తిరిగి పుంజుకోవడంలో దోహదపడింది. ఎన్‌ఎస్‌ఇలో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, గ్రాసిమ్ ఇండియా, టాటా కన్స్యూమర్, బజాజ్ ఆటో, అపోలో హాస్పిటల్స్, డాక్టర్ రెడ్డీస్, హీరోమోటోకార్ప్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, ఐషర్ మోటార్స్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో ఇండస్ ఇండ్ బ్యాంకు, సిప్లా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్, బిపిసిఎల్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బ్రిటానియా, ఎస్‌బిఐ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎల్ టిఐఎమ్, టాటా మోటార్స్, దివీస్ ల్యాబ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.48గా ఉంది.



# వాణిజ్యం

## జిపి ఎకో సొల్యూషన్స్ ఐపిఒ భేష్

**ముంబై, జూన్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లో జిపి ఎకో సొల్యూషన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఐపిఒ సోమవారం మార్కెట్లో బంపర్ లిసింగ్ నమోదు చేసింది. కంపెనీ 298శాతం ప్రీమియం ధరకు ఎన్‌ఎస్‌ఇ ఎస్‌ఎంఇలో రూ.375 వద్ద జాబితా చేయబడింది. వాస్తవానికి ఇష్యూ సమయంలో కంపెనీ ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.90 నుంచి రూ.94గా నిర్ణయించిన విషయం విదితమే. దీంతో ఐపిఒ దరఖాస్తు చేసుకున్నప్పుడు షేర్లను పొందిన ఇన్వెస్టర్లు ఊహించని రాబడులను సోమవారం అందుకున్నారు. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత సోలార్ కంపెనీ షేర్లు మార్కెట్లో 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో ఎన్‌ఎస్‌ఇలో కంపెనీ షేర్ల ధర రూ.393.75 స్థాయికి చేరుకుంది. ఐపిఒ లిస్టింగ్ తర్వాత ఐపిఒపై




బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్ల సొమ్ము కేవలం నిమిషాల్లోనే 4 రెట్లు పెరిగింది. వాస్తవానికి ఐపిఒ జూన్ 14న ప్రారంభించబడి జూన్ 19న ముగిసింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనేందుకు లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా నిర్ణయించిన విషయం విదితమే. దీని కింద పెట్టుబడి పెట్టాలంటే ఎవరైనా ఇన్వెస్టర్ కనీసం రూ.1,12,800 పెట్టుబడిగా పెట్టారు. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్లను విజయవంతంగా సమీకరించగా, ఇందుకోసం 32.76 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేసింది. కంపెనీ జూన్ 13న యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.8,30 కోట్లను సమీకరించింది. ఐపిఒ ఇష్యూ ఇన్వెస్టర్ల కోసం తెరిచి ఉన్న మూడు రోజుల్లో 1187.72 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. చివరి రోజున 856.21 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. రిటైల్ విభాగంలోని ఐపిఒ చివరి రోజున 793 సార్లు సభ్యత్వం పొందగా, మొదటి రోజు 61.92 సార్లు, రెండవ రోజు 269.59 సార్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. కంపెనీప్రమోటర్లు దీపక్ పాండే, అంజు పాండే, ఆస్తిక్‌మణి త్రిపాఠిలకు ఐపిఒకిముందర కంపెనీలో 86.40శాతం వాటా ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.